fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 12 Issue 6 జూన్ 2022

**యెహోవా స్తోత్రార్హక్రియలను**
**ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను**
**దాచకుండ వాటిని వారి పిల్లలకు మేము చెప్పెదము.**

( కీర్తన 78:4)



*This picture depicts the Spiritual Summer Camp (10 days) conducted for the children of our believers at FMPB Community College Premises, Jharkhand*

# ప్రథమ పంక్తి...



**దేవునికి మనుమలు, మనుమరాండ్రు ఉండరు**

దేవునికి పిల్లలు మాత్రమే ఉంటారు, గొప్ప దైవజనుడైన ఇ. స్టాన్లీ జోన్స్ ఏమన్నారంటే "దేవునికి మనుమలు, మనుమరాండ్రు ఉండరు". వారి పరిచర్యలో నూతన విశ్వాసులను యేసు, పౌలు, యోహాను ఎంతమాత్రము మనుమలు అని తెలియజేయలేదు. ఆయనను అంగీకరించిన వారికి, ఆయన నామమునందు విశ్వాసముంచిన వారికి, ఆయన తన పిల్లలగు అధికారాన్ని అనుగ్రహించాడు (యోహాను 1:12). నేను మీకు తండ్రినైయుందును, మీరు నాకు కుమాళులు, కుమార్తెలగుదురు అని ప్రభువు సెలవిచ్చాడు (2 కొరింథీ 6:18). మన సొంత తండ్రి లేక తల్లి యొక్క విశ్వాసాన్ని ఎవ్వరూ స్వంతం చేసుకోలేరు. అలాంటి దేవుని యొక్క ఆత్మీయ 'మనుమలు' అనేది లేదు.

మన మిషన్ పొలములో, మన యౌవన విశ్వాసుల పిల్లలు మన భవిష్యత్ పరిచర్యకు వారసులు. మన మొదటి తరం విశ్వాసుల పిల్లలకు క్రైస్తవ విశ్వాసాల్ని అందిపుచుకోవాలని బోధించేవాళ్ళం. వ్యక్తిగతంగా వారిని ప్రోత్సహించేవాళ్ళం. వారికి క్రీస్తునే గురిగా చూపడం – తద్వారా దేవుని తండ్రిగా సంబోధించే గొప్ప ఆశీర్వాదాన్ని వారు తెలుసుకోగలిగారు. మన మిషన్ పొలంలో రెండవ తరం క్రైస్తవులకు సువార్తను ప్రకటించినప్పుడు, అనేక విధాలుగా వారి జీవితాలలో మార్పును చూడగలిగాం.

అంతేకాకుండా బాల్యంలో విద్య నేర్పించడం చాలా ప్రాముఖ్యమైన మిషనరీ పనిగా భావించడం జరిగింది. మనం స్కూల్‌లు, కమ్యూనిటీ కళాశాలలు, హాస్టల్స్, డే కేర్ సెంటర్‌లు సువార్తకు సిద్ధపాటుగా ముందస్తు పనులుగా చేసేవాళ్ళం. మనం ఖచ్చితంగా/ నిర్దిష్టంగా నమ్మేది ఏమంటే విద్యార్థుల 'లోక పరిజ్ఞానం' (వర్ల్డ్ వ్యూ) విద్య నేర్పించుట ద్వారా మార్చగలమని తద్వారా వారి మానసిక, నైతిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులలో అభివృద్ధి సాధించగలం. "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెరిగి పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు" (సామె 22:6) అనే వాక్యము మన మిషన్ పొలంలో చైల్డ్ కేర్ మినిస్ట్రీస్ ద్వారా ఆచరించడం జరుగుతుంది. రాబోవు కాలంలో మన విశ్వాసుల పిల్లల ద్వారా దేవుడు గొప్ప కార్యాలు చేస్తాడని విశ్వసించుదాం. తద్వారా వారి సంఘాల్లో నాయకులుగా, వారి సమాజంలో మూలస్తంభాలుగా మారి, వారి స్వంత తరంలో ప్రజల కలల ప్రపంచాన్ని మార్చగలరు.

మనం చెడు/దుష్ట సమాజమునకు ఎదురుగా పోరాడేవారంగా, దాని నుంచి పారిపోయేవారంగా మనం పిలువబడలేదు. మనం ఉప్పుగా, వెలుగుగా ఉండాలి. ఈ లోకంలో మార్పును తీసుకురావాలి. తిరిగి మార్చలేని విధంగా ఈ ప్రపంచాన్ని క్రీస్తు ప్రభావితం చేయగలడు. అంతేకాదు, వాటికంటే, ఆయనకంటే మరి ఎక్కువ గొప్ప కార్యాలు మనం చేస్తామని ఆయన వాగ్దానం చేశాడు (యోహాను 14:12-14). కనుక మన మిషన్ పొలంలో తర్వాత తరాన్ని/విశ్వాసులను, నిత్యమూ మెరుగుపరిచేవారంగా/అందంగా మలిచేవారంగా దేవుని సహాయముతో ఈ లోకాన్ని ప్రభావితం చేయుదుము గాక!

– **జె.జె. హారిస్** (కమ్యూనికేషన్ విభాగం)

నాకు నా జీవితాన్ని తిరిగి జీవించగలిగే అవకాశం దొరికితే. దేవుని పిల్లలను కలుసుకునేందుకే నా పరిచర్య అంతటినీ కేటాయిస్తాను. – డి.ఎల్. మూడీ

ఒక తరమువారు మరియొక తరమువారియెదుట నీ క్రియలను కొనియాడుదురు నీ పరాక్రమక్రియలను తెలియజేయుదురు. కీర్తన 145:4

మీరు మంచిని చేయండి. ఆ మంచిని చేయగలిగినన్ని ప్రదేశాలలో చేయండి. చేయగలిగినన్ని సార్లు చేయండి. చేయగలిగినంత మందికి చేయండి. మీరు చేయగలిగినంత వరకు చేస్తూనే ఉండండి. – జాన్ వెస్లీ

ఆయన సూచక క్రియలు ఎంతో బ్రహ్మాండమైనవి! ఆయన అద్భుతములు ఎంతో ఘనమైనవి. ఆయన రాజ్యము శాశ్వత రాజ్యము! ఆయన ఆధిపత్యము తరతరములు నిలుచున్నది. దాని 4:3

స్నేహితుల సావార్థిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.
మిత్రుల మిషనరీ సమాచారం ఎఫ్.ఎమ్.పి.బి. అధికారిక మాసపత్రిక.
దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది.
ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది.
ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**


**ప్రచురణ – సంపాదకుడు**
**ఎస్. సుదర్శన్ థామస్ జయరాజ్**

# FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
| --- | --- | --- |
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb



# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

సువార్త అందని ప్రాంతాలను సువార్తతో సంప్రదించు పనిలో పాలిభాగస్తులకు, సర్వోన్నతుడైన, మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో శుభములు. మన జీవితాలలో ఇంతవరకు దేవుడు దయాళుడుగా ఉన్నాడు. మన భవిష్యత్ మనకు తెలియదు గాని మన భవిష్యత ఆయన చేతిలో ఉందని మనకు తెలుసు. అందుచేత ప్రతి దినం మనం నమ్మకం, నిరీక్షణతో ఎదుర్కొనగలం. కీర్తన 23:1-3లో దావీదు "దేవుని యందే తన నమ్మకం ఉంచాడు", అలా నమ్మకం ఉంచడం వలన ఎంతమాత్రం ప్రభువు తనని సిగ్గుపరచలేదు. చివరకు, ఆయనయందు విశ్వాసముంచినవారు ఎంతమాత్రం సిగ్గుపడకుని చెప్పడం గమనార్హం. తన మహిమైశ్వర్యంలో మనందర్ని ప్రభువు ఆశీర్వదించును గాక.

## ఎన్ఐఎంలో గ్రాడ్యుయేషన్

గత 10 నెలలుగా దేవుని చేతిలో మంచి పనిముట్లుగా శిక్షణ పొందిన 19 మంది మిషనరీలు 20.04.2022 నాడు గ్రాడ్యుయేషన్ పట్టాలు పొందడం జరిగింది. ప్రభువును సేవించునట్లు మన దేశం నలుమూలలో సేవా పొలంలోనికి పట్టాలు పొందిన మిషనరీలు పంపబడ్డారు. దయతో నూతన మిషనరీల స్థానిక భాష, సంస్కృతి నేర్చుకొనునట్లు ఎక్కడికైతే/ఏ ప్రాంతానికైతే పంపబడ్డారో అక్కడ ధైర్యంగా సువార్త ప్రకటించునట్లు ప్రార్థించండి.

## ప్రభువు సన్నిధికి చేరిన మిషనరీలు

మన మిషనరీ శ్రీమతి అరుల్ పకియా భాయ్ జాషువా కొన్ని నెలలుగా కాన్సర్‌తో పోరాడి చివరకు 30 ఏప్రిల్ 2022 నాడు ప్రభువు సన్నిధికి చేరినది. బ్రదర్. కె.యస్. జాషువా మరియు వారి కుమారుడు టైటస్‌కు మీ ప్రార్థనలు ఎంతగానో సహాయపడతాయి. శ్రీమతి లైసమ్మ భాయ్, మాల్టో ప్రజల మధ్య మన మిషనరీ 3 మే 2022 నాడు ప్రభువు సన్నిధికి చేరింది (ఎన్నో నెలలుగా హాస్పటల్‌లో వైద్యము తీసుకుంటూ) మన మిషనరీ సహో. బాబు, వారి పిల్లలు జాషువా, జేనీస్, జెస్సీకి ప్రార్థనలు ఎంతో అవసరం.

## మొబలైజేషన్ కార్యదర్శుల సమావేశం

మొబలైజేషన్ కార్యదర్శుల సమావేశం రెండు సంవత్సరాల (తమిళనాడు, పాండి) విరామం తర్వాత 22-24 ఏప్రిల్‌లో కన్యాకుమారిలో జరిగింది. మొబలైజేషన్ కార్యదర్శుల, గౌరవ మొబలైజేషన్ కార్యదర్శుల వారి కుటుంబాలతో ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం జరిగింది. అన్ని కార్యక్రమాల కుటుంబ వాతావరణంలో జరగడం విశేషం.

రీజనల్ జోనల్ కార్యదర్శుల సమావేశం నేత్రంగ్ ఫీల్డ్ జోనల్ కార్యదర్శుల సమావేశం ఫాకిడి, నేత్రంగ్, గుజరాత్‌లో 23-25 ఏప్రిల్ 2022 తేదిలలో జరిగింది. రాబోయే పరిచర్య ప్రణాళికాపరంగా ఈ సమావేశం దేవునిచే ఆశీర్వదించబడినదని చెప్పడంలో సందేహం లేదు. నూతన తీర్మానాలతో, తలుంపులతో కార్యదర్శులంతా వారి వారి ప్రదేశాలకు తిరిగి వెళ్ళడం జరిగింది.

## నాగర్‌కోయిల్‌లో వార్షిక సమావేశం

నాగర్‌కోయిల్‌లో మే 1న జరిగే వార్షిక సమావేశం ఏప్రిల్ 30 న జరిగింది. చాలామంది నాయకులు, సపోర్టర్స్ ఈసారి సమావేశంలో పాల్గొన్నారు.

పూండి సమావేశము

తిరువల్లూర్ ఎఫ్ఎంపిబి నాయకుల కుటుంబ సదస్సు 3 మే 2022 దేవునికి మహిమకరంగా జరిగింది. ఎఫ్ఎంపిబి భవిష్యత్ ప్రణాళికను గూర్చి వారితో పంచుకోనడం జరిగింది.

### హిమాచల్ ముఖ్య కార్యనిర్వాహక సమావేశము

ఎగ్జిక్యూటివ్ (ముఖ్య కార్యనిర్వాహఖ) సమావేశము 7-9 మే, 2022 వరకు జరిగింది. సభ్యులందరూ మరియు కొంతమంది కుటుంబాలు 5,6 మే 2022 లో చండఫీంర్‌లో కలుసుకురావడం జరిగింది. ఆ తర్వాత మేము హిమాచల్‌లోని రాంపూర్‌కు వెళ్ళడం జరిగింది. 7వ తేది, 9వ తేది ఎగ్జిక్యూటివ్ మీటింగ్ తేదిలు. 8వ తేదిన మేము రెండు గ్రూపులుగా ఏర్పడి, ఒక గ్రూప్ రి కోంగ్ పొలమును మరియొక గ్రూప్ థానేదార్ పొలమును దర్శించడం జరిగింది. విశ్వాసులతో కలిసి ప్రభువును ఆరాధించుటకు భయంకరమైన దారిలో ప్రయాణించడం, అలాంటి ప్రాంతాలలో దేశ సరిహద్దులలో మన ఎఫ్ఎంపిబి మిషనరీలు సువార్తను చాటడం చూసి నా హృదయమెంతో పులకరించింది. అతి శీతలమైన ప్రాంతాలలో, పరి స్థితులలో, ప్రతికూల మార్గాలో మన మిషనరీలు జీవనం సాగించడం, మీ ప్రార్థనలు వారికి ఎంతో అవసరం.

### సీడ్ కంపెనీ మరియు ఇంటర్‌సెర్వ్‌తో సమావేశం

విక్లిఫ్‌తో భాగస్వాములైన సీడ్ కంపెనీ, స్థానిక భాషలలో దేవుని వాక్యాన్ని (లేఖనాలను) అందించాలనే ఆశ కలిగి ఉంది. సీడ్ కంపెనీ మన ప్రధాన కార్యాలయాన్ని దర్శించి, తర్జుమా ప్రాజెక్టులను వృద్ధి చేయుట, సత్సంబంధాలను బలపరచుటకు అనేక మార్గాలను గుర్తించుట జరిగింది. మన మాజీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ థామస్ గారు కూడా మాతో ఉండడం సంతోషకరం.

నేను ఇంటర్‌సెర్వ్‌తో మరొక కార్యక్రమమును నడిపించడం జరిగింది. మిషనరీ పిల్లలకు వారి వారి గృహముల యొద్ద యౌవన దశలో 'గృహ శిక్ష' కార్యక్రమములు వీరి ఆధ్వర్యములో అనుకూలతను బట్టి నిర్వహించుటకు వారు అంగీకరించారు.

### కార్యవర్గ సమావేశము

నూతనంగా ఏర్పాటు చేయబడిన నిర్వహణ కార్యవర్గ సభ్యులతో మొదటి సమావేశము 14,15 మే 2022 న జరిగింది.

### డివిజనల్ (హెడ్స్/ప్రాంతీయ శాఖాధికారుల) తో సమావేశం

మూడు రోజుల ప్రాంతీయ శాఖాధికారుల సమావేశము మే 17 నుండి 19 వరకు 2022 జరిపించడం దేవుని కృపమే. మన సంస్థకు సంబంధించిన సర్థల అంశాలను ప్రార్థనా పూర్వకంగా చర్చించండం జరిగింది.

తమిళనాడు వార్షిక సమావేశము

ఈ పత్రిక మీకు అందేటప్పటికి తమిళనాడు వార్షిక సమావేశము జూన్ 2 నుండి 5 వరకు జరుగుతుంది. ముందస్తు పనుల జరుగుతున్నాయి, సంబంధిత నాయకులు, సమావేశాల కోసం ఎంతో సమర్పణతో పని చేస్తున్నారు.

### ఇంటర్వ్యూ

మిషనరీల రిక్రూట్‌మెంట్ కోసం జూన్ 14,15 తేదీలలో ఇంటరూవ్యల నిర్వహించబడును. అనేకమంది యవనస్థులైన సహోదర, సహోదరీల ఈ ఇంటర్వ్యూలకు హాజరగునట్లు, ఆయన చిత్తంలో వారు ఎంపిక చేయబడులాగున దయతో ప్రార్థించండి.

దేవుని పొలంలో మీ తోటి జతపనివాడు



**రెవ. జాన్. బెర్లిన్. ఎస్.**



# మిషను ఫీల్డ్‌లలోని 2వ తరం విశ్వాసులను వృద్ధి చేయుటం యొక్క ప్రాముఖ్యత.

యేసుక్రీస్తు ఇచ్చిన గొప్ప ఆజ్ఞలో "బోధన" కూడా మిళితమై ఉన్నది. "నేను మీకు ఏయే సంగతుల ను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" (మత్తయి 28:20). అయితే, ఈ అంశానికి మన ఫీల్డ్‌లలో అంత ప్రాముఖ్యతను ఇవ్వకపోవడం ఎంతో విచారకరం. ఫలితంగా, మొదటి తరం విశ్వాసులతో పోలిస్తే రెండవ తరం విశ్వాసులలో విశ్వాసం సన్నగిల్లిపోతూ ఉంటున్నది. మొదటి తరం విశ్వాసులు తమ మా పిల్లలకు విశ్వాసాన్ని పార చేయలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అత్యల్ప అక్షరాస్యత శాతం తాము అర్థం చేసుకునే భాషలో బైబిల్ లేకపోవటం, నేర్చుకోవాలనే ఆసక్తి లేకపోవడం, బాల్యవివాహాలు, తల్లిదండ్రులలో ఒకరు విశ్వాసులుగా ఉండడం, జీవనోపాధి నిమిత్తం వలస వెళ్లిన తల్లిదండ్రులైన విశ్వాసులు, సరైన సిద్ధపాటు లేఖన జ్ఞానం లేని పాస్టర్లు/ సువార్తికులు వంటివి ఆ సమస్యలలో కొన్నింటిగా ఉదహరించవచ్చు. ఇటువంటి రెండవ తరం వారికి ఉన్న అడ్డంకులను పరిష్కరించడం కోసం మన మిషన్ అనేక హాస్టళ్లను, కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్‌లను స్థాపించి వారి శారీరక, మానసిక, ఆత్మీయ అవసరాలను తీరుస్తూ ఉన్నది. ఈ రెండవ తరం విశ్వాసులను వృద్ధి చేయవలసిన ప్రాముఖ్యతను లేఖన చారిత్రక, ఆచరణీయ కోణంలో పరిశీలిద్దాం.

## లేఖనపరమైన దృష్టికోణం:

పిల్లలు దేవుని బహుమానమనీ, వారి పట్ల తల్లిదండ్రులంగా మనకు కొన్ని బాధ్యతలు ఉన్నాయనీ క్రైస్తవులమైన మనం విశ్వసిస్తాం. అవి:

ఎ) వారి పట్ల తగిన జాగ్రత్త వహించడం

బి) అధికారాన్ని అంగీకరించి ఎలా జీవించాలో వారికి బోధించడం

సి) దేవుని గురించి బోధించడం

డి) ప్రేమతో నిండి ఉన్న ఇంట్లో వారిని పెంచి పెద్ద చేయడం.

పిల్లల ఆత్మీయ అభివృద్ధి విషయంలో విశ్వాసులైన తల్లిదండ్రులే కీలక బాధ్యత పోషించవలసి ఉంటుంది. క్రైస్తవ దృష్టి కోణంలో ప్రపంచాన్ని వీక్షించే అవకాశాన్ని వారిలో మనం వృద్ధి చేయాలి. దీనిని మనం అనేక విధాలుగా సాధించవచ్చు. అవి: 1) పిల్లలకు ప్రార్థించడాన్ని నేర్పడం 2) పిల్లలను సంఘానికి తీసుకువెళ్లడం 3) పిల్లలను సండే స్కూల్‌కు పంపడం 4) బాప్తిస్మం విషయంలో పిల్లల్ని ప్రోత్సహించడం. ఈ విషయాలలో విఫలమైతే, తమ తల్లిదండ్రుల దేవుని తెలుసుకునే అవకాశాన్ని రెండవ తరం వారికి దూరం చేయడమే అవుతుంది". ఆ తరము వారందరు తమ పితరుల యొద్దకు చేర్చబడిరి. **వారి తరువాత యెహోవానైనను ఆయన ఇశ్రాయేలీయుల కొరకు చేసిన కార్యములనైనను ఎరుగని తరమొకటి పుట్టగా! ఇశ్రాయేలీయులు యెహోవా కన్నులయెదుట కీడు చేసి ఐగుప్తు దేశములో నుండి వారిని రప్పించిన తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి**

***బయలు దేవతలను పూజించిరి"*** (న్యాయా 2:10,11). ఇటువంటి తరం రావడానికి ఒక కారణం ఉన్నది- "వారు యెహోవానైను ఆయన ఇశ్రాయేలీయుల కొరకు చేసిన కార్యములనైను ఎరుగరు". దేవుడు ఆజ్ఞాపించినట్లు, పాత తరం వారు ముందు తరం వారికి ఈ విషయాలను బోధించడంలో విఫలమ-య్యారు (చూడండి- ద్వితీ 6:1-9; యెహోషువ 24: 14-28). తత్ఫలితంగా దేశం ధర్మ (మత) భ్రష్టమ-యిపోయింది (వారు తమ దేవుణ్ణి విడిచిపెట్టారు (న్యాయా 2:11-15). తమ తల్లిదండ్రుల అమూల్యమైన విశ్వాసాన్ని రెండవ తరం వారు విడిచిపెట్టడం ద్వారా కలిగిన సమస్యలు మరియు వాటి ఫలితాల ను ఒకసారి చూద్దాం.

పిల్లలకు దేవుని వాక్యాలు బోధించి, వారు ఆయన మార్గాలలో నడిచేలా చూడవలసిన అత్యేక అవస రత గురించి బైబిల్ మనకు బోధిస్తుంది. పాత నిబంధన, క్రొత్త నిబంధన రెండూ, పిల్లలకు దైవ వాక్యాన్ని బోధించవలసిన ప్రాముఖ్యతను నొక్కి వక్కాణిస్తున్నాయి. దేవుడు, ఆదికాండము 19:18 లలో అబ్రహామును ఎంచుకోవడానికి గల తన ఉద్దేశం గురించి తెలియజేస్తూ-"నేను అతని ఎంచుకున్నాను. తన తరువాత తన పిల్లలను తన ఇంటి వారును నీతి న్యాయములు యెహోవా మార్గమును అతను వారికి ఆజ్ఞాపించినట్లు..." (ఆది 18:19). అదేవిధంగా దేవుడు తన సేవకుడైన మోషే ద్వారా ఇశ్రా-యేలీయులకు ఇలా ఆజ్ఞాపించారు: "నీవు నీ ఇంట కూర్చుండునప్పుడు త్రోవను నడిచినప్పుడు పడుకున్నప్పుడు లేచినప్పుడు వాటిని (నా మాటలను) గూర్చి మాట్లాడుతూ వాటిని మీ పిల్లలకు నేర్పి" (ద్వితీ 11:19). "నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి" (ద్వితీ 6:7). "ఆ దేశము మీద బ్రదుకు దినముల న్నియు నాకు భయపడ నేర్చుకొని, తమ పిల్లలకు నేర్పినట్లు వారికి నా మాటలను వినిపించెదను" (ద్వితీ 4: 10).

మొదటి తరం విశ్వాసులకు పుట్టిన పిల్లలకు ఆ విశ్వాసులు తమ స్వఉద్దేశంతోనో లేక సంపూర్ణ స్పృహ లేకుండానో తమ ఆత్మీయ విశ్వాస్యతను నేరి ్పస్తారు. చాలా మంది పిల్లలకు, ఆమె లేక అతను యేసును ఎందుకు విశ్వసించాలి అనే ప్రశ్నకు సమాధానం తెలియకుండానే ఉంటుంది. రెండవ తరానికి చెందిన పిల్లలకు తమ తల్లిదండ్రుల ఆత్మీయతను అందుకోలేని స్థితిలో ఉంటారు. ఎందుకంటే వారు తమ తల్లిదండ్రుల విశ్వాస్యతను వారసత్వంగా పొంది ఉంటారు కాబట్టి. చాలా సందర్భాలలో ఎప్పుడైతే తల్లిదండ్రులు విశ్వాసం నుండి జారిపోతారో, అప్పుడు వారి పిల్లలు కూడా ఆ విశ్వాసం నుండి దూరమైపోతారు. క్రైస్తవ తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలకు దైవ వాక్యాన్ని సండే స్కూలు, బైబిల్ కథలు ద్వారా పరిచయం చేయడం ఎంతో ఆశీర్వాదకరంగా ఉంటుంది. విశ్వాసం ద్వారా పట్టబడడానికి, విశ్వాసాన్ని నేర్పించడానికి మధ్య చాలా బేధాలు ఉంటాయి. మొదటి వర్గానికి చెందిన వారు దేవుని తమ గొప్ప తండ్రిగా చూస్తారు. రెండో వర్గం వారు దేవునితో వ్యక్తిగత ఎదుర్కోలు నుండి తప్పిపోయి ఉంటారు. దాని వలన వారు సాంప్రదాయిక విశ్వాసం గల వారిగానూ లేక శాశ్వతీ కరించుకున్న విశ్వాసులుగాను మిగిలిపోతారు. అయితే రెండో తరం వర్గం వారిని కూడా చక్కగా బోధించగలిగితే, వారు కూడా దేవుని పరలోక తండ్రిగా వ్యక్తిగతంగా దేవునితో సంబంధం కలిగి ఉండే వారు అవుతారు.

## చారిత్రక దృష్టి కోణం

దక్షిణ దేశ భారతీయులకు సువార్తను అందించడానికి వచ్చిన విదేశీ మిషనరీలందరూ మొదటి తరానికి చెందిన విశ్వాసుల శారీరక, మానసిక ఆత్మీయ అవసరాలను తీర్చాలి అనే స్పృహను పొందారు. ఆ కాలంలో తరచుగా సంభవించే ప్రకృతి విపత్తులైన వరదలు, అనావృష్టి మరియు కలరా వంటి వాటి వలన మరణాల రేటు చాలా అధికంగా ఉండేది. నశించిపోతున్న ఆత్మల పట్ల మనోవేదన కలిగిన మిషనరీలు మొదటి తరానికి చెందిన పిల్లల కొరకు వేర్వేరు పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లను

స్థాపించడానికై, దేవునిచే బలవంతం చేయబడ్డారు. అటువంటి వారిలో- కెనాన్ మార్గాసిస్, రెవ. లీనియ-స్, బిషప్ పోప్, రెవ. కాల్డ్వెల్ వంటివారు కొందరు. ఆ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు లేఖనాలు బోధించడం కూడా తెలిసి ఉండాలి.

మన మిషన్ ఫీల్డ్స్‌లో ఉన్న మొదటి తరం విశ్వాసులలో ఎక్కువ మంది అనారోగ్యాలు నుండి స్వస్థత అద్భుతాలు, దురాత్మల బారి నుండి విడుదల లేక పాపపు అలవాట్లనుండి విడుదల పొంది క్రైస్తవ విశ్వాసంలోకి వచ్చారు. అంతకుముందు వారు చీకటి సంబంధిత శక్తులు, దుష్ట క్రియలైన మద్యపానం, దుర్వ్యసనాలు, క్షుద్ర పూజలు, తగువులు వంటి వాటికి బానిసలై ఉండేవారు. మలేరియా, కాలా అజార్ వంటి వ్యాధుల వలన మరణాల సంఖ్య విపరీతంగా ఉండేది. భవిష్యత్తు గురించి ఏ మాత్రం భద్రత ఉండేది కాదు. పైగా వారిలో ఎక్కువ శాతం మందికి సంతానం ఉండేది. తగినంత ధనం లేకపోవడంతో ఎక్కువ శాతం మంది పిల్లలు పాఠశాలకు వెళ్లేవారు కాదు. ఉదయం నుండి సాయంత్రం వరకూ అడవులలో పశువులను కాసుకుంటూ ఉండేవారు. తమ తల్లిదండ్రుల ద్వారా ఆత్మీయ జ్ఞానం నేర్చుకునే ఆధిక్యత వారికి ఉండేది కాదు. విశ్వాసులు ఇళ్లలోనే ఆరాధనకు కూడుకునేవారు.

1979 లో ధంగ్స్ జిల్లాలోని ప్రజలకై సామూహిక సువార్త ఉద్యమ తలుపులు తెరవబడ్డాయి. ఆనాటి నాయకులైన- డాక్టర్ సామ్ కమలేశన్ గారు, డాక్టర్ చంద్రశేఖర్ గారు, శ్రీ పి శామ్యూల్ గారు, శ్రీ నవనీధర్ గారు, శ్రీ ప్యాట్రిక్ జాషువా గారు, శ్రీ పి.డి. పాండియన్ వంటి వారు దట్టమైన అడవుల గుండా నడిచి వెళ్లి పీపల్‌వాడాలో రాత్రి ప్రార్థనలను నిర్వహించేవారు. ఆయా సమయాల్లో వారు అర్ధనగ్నంగా అడవులలోకి పశువులు కాయడానికి వెళ్లే బాలబాలికలను చూశారు. ఆ సంఘటన వారి మనోనేత్రాలను తెరిచింది. ఆ పిల్లల శారీరక, మానసిక, ఆత్మీయ అభివృద్ధి కొరకు ఏదైనా చేయాలనుకున్నారు. మొట్టమొదటిలో బేతేలు వారు పీపల్‌వాడాలో ఒక హాస్టల్‌ను తెచ్చారు. ఆ తర్వాత వారు వల్సద్, అంకలేశ్వర్, ఉమళ్లలలో హాస్టళ్లు తెరిచారు. 1984లో నవజీవన్ స్థాపన జరిగిన తర్వాత, వరల్డ్ విజన్ వారి సహాయ సహకారాలతో మరికొన్ని హాస్టళ్లు తెరవబడ్డాయి. ఆ తర్వాత ఎఫ్-ఎంపిబి వారు కూడా హాస్టళ్లను నిర్మించి, మొదటి తరం విశ్వాసుల పిల్లల సంపూర్ణ అవసరాలను తీర్చడం మొదలుపెట్టారు. ఈ హాస్టళ్ల ద్వారా విద్యనభ్యసించిన అనేక మంది పిల్లలు- టీచర్లు, లెక్చరర్లు, నర్సులు, పాస్టర్లు, సువార్తికులు, డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు. ఇప్పుడు నిర్వహించబడుతున్న ఈ హాస్టళ్ల ద్వారా, మొదటి తరం విశ్వాసాలకు సంబంధించిన 12,496 మంది పిల్లలు వివిధ తరగతులలో విద్యను పొందుతున్నారు.

## ఆచరణీయ దృష్టికోణం

ఎఫ్ఎంపిబి, బేతేలు లేక ఎన్ఎస్ఎం ద్వారా స్థాపించబడిన ఈ హాస్టళ్లలో ఉంటున్న 12,496 మంది విద్యార్థుల సహాయ సహకారాలు బాధ్యత ఎఫ్ఎంపిబిదే అయినప్పటికీ, తరచుగా ఈ పిల్లలకు మారుమనస్సు లేక వారి విశ్వాసాన్ని నిర్వహించే సమయం మాత్రం వారికి లేదు. హాస్టల్లో పెరగడం, దైవిక కార్యక్రమాల్లో పాల్గొనడం, సంఘ ప్రార్థనకు హాజరవ్వడం, వివిధ క్యాంపుల్లో భాగస్వాములవ్వడం వీరి జీవితంలో భాగమై ఉంటాయి. ఈ పిల్లలు రూపాంతరం చెందడానికి ఈ వివిధ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి. ప్రస్తుతం ఉన్న కాలమాన పరిస్థితుల్లో సంగీతం, ఇతర ప్రసార మాధ్యమాల ప్రభావం వారిపై పడకుండా నిలువరించలేము. కాబట్టి, ఈ మొదటి తరం విశ్వాసాలకు సంబంధించిన పిల్లల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వారి అవసరాలను తీర్చటం మన తప్పనిసరి బాధ్యత. ఎందుకంటే, భవిష్యత్ సంఘ నాయకత్వ అభివృద్ధిలో వారిదే క్రియాశీలక పాత్ర కాబోతున్నది.

**- రెవ. క్రిస్టఫర్ థామస్,**
ఎఫ్ఎంపిబి మాజీ మిషనరీ



# రెండవ తరం క్రైస్తవులకు పరిచర్య చేయడంలో మన పాత్ర

మన విశ్వాసాన్ని ఒక తరం నుండి మరో తరానికి అందజేయాలనే నిబద్ధత ప్రతి క్రైస్తవుడు కలిగి ఉన్నాడు. ఈ విషయమై పౌలు తిమోతికి వ్రాస్తూ- "నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" (2 తిమోతి 2:2). "ఈ తరము వారికి సువార్త గొప్ప నమ్మికగా ఇవ్వబడెను" (1 తిమోతి 1:14).

మన మిషనరీలు గ్రామ గ్రామాన పరిచర్య చేయడాన్ని మొదలుపెట్టినప్పుడు వారు అనేక మంది పిల్లలు వీధుల వెంట తిరగడాన్ని గమనించేవారు. అనేకమంది నూతన విశ్వాసుల పిల్లలకు ఆహారం, విద్య, నిలువ నీడ కూడా ఉండేది కాదు. దానితో మిషనరీలు చిల్డ్రన్ హోంలను నిర్మించి ఆ పిల్లలకు విద్యాబుద్ధులు అందించాలని అనుకున్నారు. కార్యనిర్వాహక కమిటీ నిర్ణయాల ద్వారా- ఆయా విశ్వాసుల పిల్లలకు మంచి విద్యాబుద్ధులు అందించి, భారతదేశ మంచి పౌరులుగా, సంఘాలలో మంచి నాయకులుగా తయారు చేయాలని, ప్రతి పిల్లవాడూ రక్షించబడాలనే ఉద్దేశంతో అనేక హాస్టళ్లను, సిడిసిలను, గ్రామాలలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు.







దైవ కృప చేత ఎఫ్ఎంపిబి వారు గత ఐదు దశాబ్దాలలో విశ్వాసులకు సంబంధించిన రెండవ తరం వారికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా- గుజరాత్‌లోని ఝూవ్డాలో సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్, జార్ఖండ్‌లోని పంథేని నందు సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అనే 2 పాఠశాలలను, 70 హాస్టళ్లను, 34 కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్లను, 16 ప్రాథమిక పాఠశాల ను కలిగి, 12,496 మంది పిల్లలకు పరిచర్య చేస్తున్నారు.

మన పాఠశాలలో చదువుతూ మన హాస్టల్‌లో ఉండే పిల్లలందరి శారీరక, మానసిక, ఆత్మీయ ఎదుగుదలకు, అంటే సంపూర్ణ వికాసానికి ఎంతో ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుంది. తద్వారా వీరందరూ మంచి యవ్వనస్థుల ుగా సంఘ, సమాజ పునాదులు కాగలరు.

మన పాఠశాలలో, హాస్టళ్ల ద్వారా ఆశీర్వాదాలు పొందిన కొంతమంది పిల్లల సాక్ష్యాలను మీ ముందుకు తీసుకు వస్తున్నాం..

## కుమారి. ప్రతీక్ష



నా పేరు ప్రతీక్ష దిలీప్ బాయ్ వసావ. నేను 2002 జూన్ 2న జన్మించాను. నా తల్లిదండ్రులు శ్రీ దిలిప్‌భాయ్, శ్రీమతి లలితాబెన్ ఎఫ్ఎంపిబి వారి మొదటి తరం విశ్వాసులు. నేను జన్మించక ముందే నా తల్లిదండ్రులు ఎఫ్ఎంపిబి ద్వారా యేసుక్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. మన మినిస్ట్రీ ద్వారా మాత్రమే నేను నేను జావ్దాలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదవగలిగాను. ఆ పాఠశాలలో చదువుతున్నప్పుడు నేను క్రీస్తును నా సొంత రక్షకునిగా అంగీకరించాను. మా గ్రామం నుండి సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్లో చదివిన ఏకైక విద్యార్థిని నేను. నేను ఎల్‌కెజి నుండి 12వ తరగతి వరకు అక్కడే చదివి, 10వ తరగతిలో 91.95%, 12వ తరగతిలో 68.22% ఫలితాలను సాధించాను. 2019లో పరీక్ష వ్రాసినప్పుడు నాకు మెడికల్ సీటు లభించలేదు. అప్పుడు సీటు రాకపోవడం దేవుని చిత్తం కాదని ఆ తర్వాత గ్రహించాను. ఎందుకంటే, మరుసటి సంవత్సరమంతా పరీక్షలకు సిద్ధపడేటప్పుడు, నేను నా తల్లిదండ్రుల సహకారంతో దైవ వాక్యాన్ని ఎంతో శ్రద్ధగా నేర్చుకుని, ఆత్మీయ అభివృద్ధి సాధించాను. ఆ తర్వాత 2021లో నీట్ పరీక్ష వ్రాసి మంచి ఫలితాన్ని సాధించి, గుజరాత్ రాష్ట్రంలోనే ఎంతో మంచిదైన, బరోడాలో ఉన్న పారుల్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ సీటును సాధించగలిగాను. ప్రస్తుతం ఎంబిబి ఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. బైబిల్ చదవడం, ప్రార్థించడం ఏమాత్రం మానలేదు. నా విద్యావసరాలకు ఆర్థిక సహాయం చేస్తున్న ఎఫ్ఎంపిబి వారికి ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా నాకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించిన టీచర్లకు, హాస్టల్ వార్డెన్లకు, నా స్నేహితులకు, నా కొరకు ప్రార్థించిన ప్రార్థనావీరులకు ఎంతో ధన్యవాదాలు. నన్ను నిరంతరం మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోండి.

## అంకుష్



మన హాస్టల్‌లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి అంకుష్. ది వర్డ్ పవర్ ఛాంపియన్షిప్ బృందం వారు ప్రభుత్వ పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించారు. మన ఆల్వార్ బాయ్స్ హోంలో చదువుతున్న అంకుష్, ఆల్వార్ జిల్లా అంతటిలో ఎంపిక చేయబడిన 60 మంది విద్యార్థుల్లో ఒకడిగా నిలిచాడు. ఆ కాంపిటీషన్‌లో చిట్టచివరి పోటీని ఆల్వార్‌లోని ప్రతాప్ స్టేడియం నందు నిర్వహించారు. అక్కడ వారు తరగతి స్థాయిలలో హిందీ నుండి ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ నుండి హిందీకి అనువాద పోటీ నిర్వహించగా అంకుష్‌కు ద్వితీయ స్థానం లభించింది. అంకుష్‌కు వారు, వెండి పథకం, ట్రోఫీ, సైకిల్‌ను ఇచ్చి సత్కరించారు. ఈ వార్త, దినపత్రికలు అన్నింటిలో ప్రచురించబడి, దేవుని నామము మహిమ పరచబడింది. మన హోంలో ఉంటున్న పిల్లలందరి ఆత్మీయ, విద్యా బుద్ధుల కోసం ప్రార్థించండి.



నా పేరు మథియాస్ మాల్టో. మాది జార్ఖండ్ లోని పకుర్ జిల్లాలోని ముసాబిల్ గ్రామం. మా తల్లిదండ్రులైన మాన్యూల్ మాల్టో- మరియం మాల్టోలు ఎఫ్ఎంపిబి మిషనరీల ద్వారా, 2010లో క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. ఆ తర్వాత మా తండ్రిగారు స్థానిక సంఘ పెద్దయై ఎంతో మాదిరికర క్రైస్తవ జీవితం జీవించారు. మా కుటుంబం క్రీస్తులో నిజమైన సంతోష సమాధానాలను అనుభవించింది. అంతేకాకుండా, మా వ్యవసాయం, పశువుల సంపద ఎంతో అభివృద్ధి చెందింది, మా జీవన విధానం పురోగతి సాధించింది. మా కుటుంబంలోని పిల్లలు అందరికీ ఎఫ్ఎంపిబి వారిచే నడుపబడే, కేపకుడియా- ఆర్‌సిపియస్ పాఠశాల నందు విద్యాభ్యాసం చేసే అవకాశం లభించింది.

దేవుడు మా కుటుంబంపై చూపిస్తున్న ఆశీర్వాదాలను, మా సాక్ష్య జీవితాల ద్వారా ద్వారా పొందుతున్న విజయాలను ఓర్వలేని మా సమీప బంధువులు, మా తల్లిదండ్రులను 2015 ఏప్రిల్ 15న దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన మా కుటుంబాన్ని కుదిపివేసింది. అయినా దేవుని కాపుదల మమ్మల్ని విడువలేదు. నన్ను, నా తోబుట్టువులను ఎఫ్ఎంపిబి వారు చెపండే హాస్టల్‌కు తీసుకువెళ్లారు. అక్కడ ఉంటూ నేను ప్రభుత్వ పాఠశాలలో నా విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాను. నాకు పదో తరగతిలో 78 శాతం మార్కులు లభించాయి. ఆ తర్వాత ఎఫ్ఎంపిబి మిషనరీల సహాయంతో నేను సెయింట్ జేవియర్ ఇంటర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశాను.

నా జీవితంలో నేను ఎదుర్కొన్న కష్టాలు, శ్రమలలో... యేసుక్రీస్తే నాకు బలాన్ని, నిరీక్షణను అందించారు. ఇప్పుడు నేను నీట్ పరీక్షలకు సిద్ధ పడుతున్నాను. మా గ్రామంలో కనీసం ఒక్క డాక్టరు ఉన్నా చుట్టుపక్కల గ్రామాలలోని వందలాది ప్రాణాలు కాపాడబడేవి అని నేను ఎప్పుడూ భావించేవాడిని. ఎందుకంటే నేను, డాక్టరు సహాయం లేక ప్రాణాలు కోల్పోయిన వందలాది మంది రోగులను మా గ్రామాల చుట్టూ చూశాను కాబట్టి. మిషనరీల ద్వారా పాఠశాలలో చదివే అవకాశం కలిగిన నాటి నుండి, నేను డాక్టర్ని అయ్యి మా సమాజానికి సాధ్యమైనంతవరకు సేవ చేయాలి అన్నదే నాకున్న ఏకైక కల.

ఆదివాసీ నేపథ్యం గల 2వ తర క్రైస్తవులను వృద్ధిలోకి తీసుకురావడంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి.

1. లాక్ డౌన్ తర్వాత, అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లలను కరోనా భయంతో హాస్టల్‌కు పంపడానికి జంకుతున్నారు.
2. లాక్ డౌన్ సమయంలో అనేక మంది పిల్లలకు పెళ్లిళ్లు అయిపోయాయి. చిన్న వయస్సులోనే తల్లిదండ్రులు వారికి వివాహాలు చేసేస్తున్నారు.
3. జీవనోపాధి నిమిత్తం వలస వెళ్తున్న తల్లిదండ్రులు, తమ పిల్లలను సైతం తమతో తీసుకు వెళ్ళిపోతున్నారు.
4. లాక్ డౌన్ కారణంగా తమ తమ గ్రామాలకు వెళ్లిన పిల్లలు, విద్యపై ఆసక్తి కోల్పోయారు.

## ప్రార్థనాంశాలు

1. విశ్వాసుల పిల్లలు తమ చదువును కొనసాగించుటకు.
2. లాక్ డౌన్ కారణంగా అనేక మంది పిల్లలు ఆన్‌లైన్ తరగతులకు హాజరు కాలేకపోయారు. అందువలన వారు పలు సబ్జెక్టులను అర్థం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. తర్వాతి తరగతులలోకి ప్రవేశించిన వారికి చదువు మరింత కష్ట దాయకంగా తోస్తున్నది.
3. మన హాస్టల్ పిల్లలకు తగిన ట్యూషన్ టీచర్లు దొరికినట్లు.
4. ఉత్తరప్రదేశ్‌లోని గోండా, జార్ఖండ్‌లోని చందన హాస్టళ్ల స్థల వివాదాలు తొలగిపోవుటకు.
5. మన విశ్వాసులు, తమ పిల్లల బాల్యవివాహాలను ఆపివేయగలుగుటకు.
6. స్కూళ్లకు వెళుతున్న పిల్లల రాకపోకలలో దైవ కాపుదల కొరకు.
7. 10, 12 వ తరగతి బోర్డు పరీక్షలు వ్రాసిన పిల్లల కొరకు.
8. మన హోంలలో పనిచేస్తున్న ఇన్చార్జిలు, సిబ్బంది కొరకు
9. స్థానిక సిబ్బంది వసతి కొరకు. కొన్ని హాస్టళ్లలో మరిన్ని గదులు, బాత్రూంలు, బోరుబావులు, చేతిపంపులు, స్కూలు బస్సులు, భోజనశాలలు, పలు అవసరాల నిమిత్తమై పెద్ద హాలు కావలసి ఉన్నది.

అంతకుమించి, మన పాఠశాలలు హాస్టళ్లలో నుండి ఉన్నత విద్యకై వెళ్లిన విద్యార్థులందరూ భవిష్యత్తులో తమ బంధుమిత్రులను క్రీస్తు చెంతకు చేర్చే పరిచర్యలో ఎఫ్ఎంపిబి వారికి సహాయ సహకారాలు అందించే పారిచర్యక మనస్సు కలిగి ఉండుటకై ప్రత్యేకంగా ప్రార్థించండి.

## BARCODE
### facilities to send offering

UPI Accepted Here

ICICI Bank iMobile BHIM

Merchant Name: M/S.FRIENDS MISSIONARY PRAYER BAND
Mobile Number: 9444396217

Steps to Pay
Open UPI app > Select 'Tap to Pay' >
Scan QR Code > Enter Amount

**Kindly avail the BARCODE facility also to send your offeratory to the ministries of FMPB.**



# రాలిపోయిన గోధుమ గింజ



## శ్రీమతి అరుళ్ పకియాబాయి జాషువా
(27.07.1967 - 30.04.2022)

మన మిషనరీ శ్రీ .రెవ. జాషువా గారి భార్య గారైన శ్రీమతి అరుళ్ పకియాబాయి గారు 54 సంవత్సరాల వయస్సులో, 2022 ఏప్రిల్ 30 న క్యాన్సర్ వ్యాధితో మరణించారు అని తెలియజేయడానికి తీవ్రంగా విచారిస్తున్నాం.

సహోదరి అరుళ్ పకియాబాయి గారు కన్యాకుమారి జిల్లాలోని జేమ్స్ టౌన్‌లోని భగవతిపురం నందు, శ్రీ యేసుదాసన్ - శ్రీమతి పరంజ్యోతి గార్ల ఆరుగురి సంతానంలో నాలుగవ బిడ్డగా 1927 జూలై 27న జన్మించారు. ఆమె తండ్రి గారు రైతు కాగా తల్లి గృహిణి. ఆత్మీయ పరిపక్వత గల ఆ తల్లిదండ్రులు, తమ పిల్లలను క్రమం తప్పకుండా సండే స్కూల్‌కు, చర్చికి పంపించేవారు.

1985 సంవత్సరంలో 12వ తరగతి చదువుతున్న అరుళ్ పకియాబాయి గారికి తమ చర్చిలో జరుగుతున్న యవ-నస్థుల కూడికకు హాజరయ్యే అవకాశం లభించింది. దేవుడు ఆమెతో 2 కొరింథీ 5:17 ద్వారా మాట్లాడగా, ఆమె తమ పాపాలను ఒప్పుకుని యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించారు. ఆ తర్వాత ఆమె క్రమం తప్పకుండా బైబిల్ పఠనాన్ని, దైవ వాక్యాన్ని ధ్యానాన్ని చేస్తూ ఉండేవారు. ఆమె తమ సంఘ సండేస్కూలు టీచర్ అయ్యి అనేక మంది పిల్లలు నడిపించారు. 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన తర్వాత తమిళ, ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ టైప్ రైటింగ్‌ను నేర్చుకుని, ఆ పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యారు. 1989 తర్వాత ఆమె చెన్నైకి తరలి వెళ్లారు. అక్కడ తమ బంధువుల ఇంట్లో ఉంటూ, "అంతస్తుల అప్పం, (డైలీ బ్రెడ్)" వ్రాయడంలో -ెవ సామ్ జెబదురై గారికి సహకరించేవారు. ఆ సమయంలోనే ఆమె, మనదేశంలో నశించిపోతున్న ఆత్మల కొరకు పరిచర్య చేసే మిషనరీ సంస్థలైన- ఎఫ్ఎంపిబి, ఐఇఎం, ఎన్ఐఎం, ఐఈఎయస్‌ల కొరకు ప్రతి దినం ప్రార్థించడాన్ని అలవాటుగా చేసుకున్నారు.

ఒకరోజు మౌన ధ్యాన సమయంలో, దేవుడు ఆమెతో యిరి ్మయా 1:5-8 వచనాల ద్వారా సంపూర్ణ పరిచర్యకై పిల పునిస్తూ మాట్లాడారు. దానితో ఆమె తన జీవితాన్ని మిషనరీ పరిచర్యకు సమర్పించుకున్నారు. అదే సమయంలో, ప్రతి మంగళవారం ఆమె చెన్నైలోని తిరుమంగళం వద్ద శ్రీ. పి. డేవిడ్ గారు నిర్వహించే ఎఫ్ఎంపిబి ప్రార్థనా కూడికకు క్రమం తప్పకుండా హాజరు అయ్యేవారు. మిషనరీలకు సంబంధించిన సవాళ్ళు, వాళ్ళు పంపించే సందేశాలను విని ఆమె దేశంలో నశించిపోతున్న ఆత్మలను పట్ల ఎంతో ఉద్వేగానికి గుర-య్యేవారు. 1994 లో ఆమె తన తల్లిదండ్రుల అనుమతితో ఎఫ్ఎంపిబి నందు మిషనరీగా చేరారు.

శిక్షణానంతరం పకియాబాయి గారిని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఎఫ్ఎంపిబి బైబిల్ కరెస్పాండెన్స్ పరిచర్య నిమిత్తం గోండకు పంపడం జరిగింది. 1996 ఆగస్టు 17న ఆమె ఎఫ్ఎంపిబి మిషనరీయైన రెవ. జాషువా గారిని వివాహమాడారు. వివాహానంతరం ఆ దంపతులు, సదరన్ జోన్‌లో చర్చిల ను నాటే పరిచర్యకై నియమితులయ్యారు. ఆ దంపతులు, తమిళనాడులోని- దేన్కనికోట్టై, ఇల్లంపిళ్ళై, ఆరణిలలో పరిచర్య చేశారు. దేవుడు ఈ దంపతులను 1997లో టైటస్ అనే బాబుతో ఆశీర్వదించగా, అతడు ఇప్పుడు ఎంపిటి విద్యను అభ్యసిస్తున్నారు.

పకియాబాబాయి గారు గత రెండు సంవత్సరాలుగా ప్రాణాంతక క్యాన్సర్‌తో బాధపడుతూ ఉన్నారు. ఆమె వెల్లూరులోని సీఎంసి నందు చికిత్స తీసుకుంటూ ఉన్నారు, అయినా ఆమె ఆరోగ్య పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తూ ఉంది. చికిత్స అందించిన డాక్టర్ల కృషి ఏమీ ఫలించలేదు. ఆమె 2022 ఏప్రిల్ 30 న తన కుటుంబం వదిలి ప్రభువు సన్నిధికి చేరుకున్నారు. మరణశయ్యపై ఉన్న ఆమె ఏ మాత్రం కదలలేక, మాట్లాడలేకపోయేవారు. అయినప్పటికీ ఆమె మీకా 6:8-"మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది. న్యాయముగా నడుచుకొనుట-యు కనికరమును ప్రేమించుటయు దీన మనస్సు కలిగి నీ దేవుని ఎదుట ప్రవర్తించుటయు ఇంతేగదా యెహోవా నన్నడుగుచున్నాడు" ని సూచించేవారు. తన వద్దకు వచ్చే బంధువులకు దేవుని ఎదుట దీనంగా జీవించాలని బోధించేవారు. ఆమె, తన పరుగు పందాన్ని మంచిగా ముగించారు. ఎఫ్ఎంపిబి కుటుంబంగా, శ్రీమతి అరుళ్ పకియాబాయి గారి మృతిని బట్టి, ఆమె కుమారుడైన టైటస్‌కు, వారి భర్త గారైన జాషువా గారికి మా సంతాపాన్ని తెలియజేస్తున్నాం. ఈ కష్ట సమయంలో దేవుడు వారికి ఆదరణ అనుగ్రహించును గాక!

– సేకరణ: రెవ. డాక్టర్. రాజన్, ఎఫ్ఎంపిబి

# రాలిపోయిన గోధుమ గింజ



## శ్రీమతి లైసమ్మ బాబు
(20.04.1976 - 03.05.2022)

సహోదరి లైసమ్మగారు 1976 ఏప్రిల్ 20న, కేరళలోని వాయనాడ్ జిల్లాలోని పుత్తుమలలో, మంచి ధార్మిక క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. వీరి చిన్నతనంలోనే వీరి తండ్రి గారైన శ్రీ దవాసియ గారు మృతి చెందారు. దానితో ఐదుగురు పిల్లల కుటుంబాన్ని వీరి తల్లి గారైన శ్రీమతి రోసమ్మ గారే తన రెక్కల కష్టంతో పెంచిపెద్ద చేశారు. మేప్పాడిలోని సియస్ఐ, ఇమ్మానియేల్ చర్చి ద్వారా దేవుడు వీరి ఆత్మీయాభివృద్ధికి ఎంతో సహాయం చేశారు. వారందరూ స్కూలు, చర్చికి క్రమంతప్పకుండా వెళుతూ దైవవాక్యంలో ఎంతో వృద్ధి చెందారు.

### రక్షణ అనుభవం

తన పిల్లలు అందరూ పాఠశాలకు వెళ్లి విద్యాభ్యాసం పొందే విషయంలో శ్రీమతి గారు ఎంతో శ్రద్ధ వహించారు. తనకు అతి తక్కువ ఆదాయం ఉన్నప్పటికీ అనేక కష్టాలు వచ్చినప్పటికీ ఆమె ఈ పని చేశారు. అదే సమయంలో ఆమె తమ సహాయార్థం దేవునిపై ఎంతో ఆధారపడేవారు. ఎస్.ఎస్.ఎల్.సి విద్యను పూర్తి చేసుకున్న లైసమ్మగారు దైవ సేవలో తనకున్న ఆసక్తిని బట్టి వేదాంత విద్య అభ్యసించాలి అనుకున్నారు. దైవ నడిపింపు ప్రకారం ఆమె తిరుమలలోని బైబిల్ మిషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో రెండు సంవత్సరాల బైబిల్ కోర్సులో చేరారు. ఆ కోర్సును 1992-94లలో విజయవంతంగా పూర్తిచేశారు. ఆ సమయంలో ఆమె బైబిల్‌ను ఎంతో క్రమపద్ధతిలో అభ్యసించారు. యేసుక్రీస్తును ఎంతో వ్యక్తిగతంగా తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మంచి సహవాసం, ప్రార్థన, బోధనలు ఆమెకు విశ్వాసంలో పరిపక్వత సాధించడానికి సహకరించాయి. క్రీస్తు గురించి ఏమాత్రం తెలియని ప్రదేశాల్లో దేవుని సేవ చేయాలనే దృఢ నిశ్చయాని కలిగి ఉండేవారు.

### మిషనరీ పిలుపు

సహోదరి లక్ష్మమ్మ గారు ఇంటింటికి తిరుగుతూ అనేకమందికి సువార్త అందిస్తూ, ప్రార్థిస్తూ ఉండేవారు. ఎఫ్ఎంపిబి గురించి విన్నప్పుడు ఆమె అందులో మిషనరీగా చేరాలని ఆసక్తి చూపారు. దానితో ఆమె ఎఫ్ఎంపిబి మిషనరీగా అప్లై చేయగా, ఆమె ఇంటర్వ్యూ కొట్టాయంలో జరిగింది. మిషనరీగా ఎంపికైన పిదప ఆమెను ఒక సంవత్సర ఆ మిషనరీ శిక్షణకై బెతేల్ బైబిల్ ఇన్స్టిట్యూట్‌కు పంపడం జరిగింది. ఆ విధంగా ఆమె 1994 మే 24న అధికారికంగా ఎఫ్ఎంపిబిలో చేరారు. ఆ తర్వాత భాషా శిక్షణకై ఆమెను ఉత్తరప్రదేశ్లోని గొండాకు పంపడం జరిగింది. అనంతరం మాల్టో ప్రజల మధ్య పరిచర్యకు జార్ఖండ్‌కు వెళ్లడం జరిగింది. దేవుడు పాటలు పాడే తలంతును ఇవ్వడం వల్ల ఆమె మాల్టో పాటలను పాడుతూ అక్కడి స్త్రీలు, పిల్లలను ఎంతో ప్రోత్సహించేవారు. ఆమె ఎంతో సామ్యంగా ఉంటూ, అతిథి సత్కారాలు చాలా చక్కగా చేసేవారు.

### వివాహ జీవితం

లైసమ్మ గారు 1997 నవంబర్ 3న బర్వ్దాలోని సిఎస్ఐ గుడ్ షెపర్డ్ చర్చ్ నందు, శ్రీ పి.కె. బాబు గారిని వివాహమాడారు. తదుపరి కాలంలో శ్రీ బాబు గారు కూడా ఎఫ్ఎంపిబి నందు చేరి ఇద్దరు మధ్య ప్రభువు పరిచర్య చేశారు. ఆ విధంగా వారు దంపతులుగా 2001 మార్చి నెలలో ఎఫ్ఎంపిబి నందు

చేరారు. దేవుడు ఆ దంపతులను ముగ్గురు పిల్లలతో ఆశీర్వదించారు. మొదటి కుమారుడైన జాషువా 2021 జులై 24 న జన్మించాడు. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్ లోని కచువాలో మిత్రమ సంస్కృతుల మిషనరీ శిక్షణ తీసుకుంటున్న సమయంలో - దేవుడు వారిని జెస్సీ, జానూస్ అనే కవల పిల్లలతో ఆశీర్వదించారు. ప్రస్తుతం ఈ పిల్లలు అందరూ ఉన్నత విద్యలను అభ్యసిస్తున్నారు.

మిశ్రమ సంస్కృతుల పరిచర్యా జీవితం

కచువాలో శిక్షణ అనంతరం వీరు కుటుంబంగా జార్ఖండ్‌లోని మాల్టోల మధ్య తమ పరిచర్యను కొనసాగించారు. ఈ పరిచర్యను వారు మిషన్ ఫీల్డ్‌ను కేంద్రంగా చేసుకుని, అనేక సంఘాలను నాటారు. వారిరువురు వల్టో భాషను నేర్చుకుని గ్రామ గ్రామాన తిరుగుతూ సువార్తను అందించేవారు. దేవుడు వారి పరిచర్యకు వందలాది ఆత్మలను ఇచ్చి ఆశీర్వదించారు. 2007 లో వారు తమ కేంద్రాన్ని బరహైత నుండి బోరి యోకు మార్చుకున్నారు, తర్వాత బదారియకు వెళ్లారు. వారు దేవుని కోసం ఎంతో కష్టపడి పని చేసేవారు. మాల్టో ఆత్మల రక్షణ కొరకు తమ ఆస్తిపాస్తులు సైతం వెచ్చించేవారు. 2014 లో, శ్రీమతి లైసమ్మ - రెవ. బాబు గార్లు తీన్ పహార్ నుండి పలముకు చేరి, అక్కడ తమ పరిచర్యను కొనసాగించారు. 2018 లో బాబు గారికి తూర్పు గంగ తీరప్రాంత పరిచర్య బాధ్యతలు అప్పగించడం జరిగింది. 2021 వరకు ఆయన తూర్పు గంగా ప్రాంత కార్యదర్శిగా పనిచేశారు. మాల్టో తెగ వారి పరిచర్యలో ఆ కుటుంబ సేవ ఎంతో గణనీయమైనది.

## పరలోక పిలుపు

తీవ్ర ప్రార్థనా యోధురాలు, మాల్టో సమాజంలో ఎంతో నిజాయితీగా పరిచర్య చేసిన శ్రీమతి లైసమ్మ గారు తీవ్ర తలనొప్పి ఇతర సమస్యలతో 2011 జనవరి లో సిఎంసి, వెల్లూరుకు వైద్య పరీక్షల నిమిత్తం వచ్చారు. ఆమె మెదడులో ఎక్కువ పెరుగుదలను గమనించిన డాక్టర్లు ఆమెకు ఎంతో మెరుగైన చికిత్సను అందించడంతో ఆమె తన మిషన్ ఫీల్డ్‌కు తన భర్తతో తిరిగి వెళ్లి అక్కడ మరో 10 సంవత్సరాలు పాటు పరిచర్య చేశారు. ఆ తరువాత మరికొన్ని అనారోగ్య సమస్యలతో ఆమె తిరిగి ఆస్పత్రికి రావడం జరిగింది. చికిత్స చేసుకున్నంత కాలంలో శ్రీ బాబు గారు మొగలిలో చేసిన పరిచర్యలో ఎంతో సేవ చేస్తూ వచ్చారు. 2021 సెప్టెంబర్‌లో ఆమెకు పక్షవాతం రావడంతో ఆమె శరీరంలో ఎడమ భాగం దెబ్బతిన్నది. ఆమెను కేరళలోని కొచ్చి దగ్గర్లో ఉన్న, కొలన్చెరీ మెడికల్ హాస్పటల్లో చేర్చడం జరిగింది. ఎంతో చికిత్స అందించినా ఆమె శరీరం స్పందించలేదు, డాక్టర్ల చికిత్స వల్ల మంచి ఫలితాలు రాలేదు. 2022 మే 3 న శ్రీమతి లైసమ్మగారు ప్రభువు పిలుపు అందుకున్నారు. జార్ఖండ్‌లోని మాల్టో ప్రజా సమూహం కొరకు 21 సంవత్సరాలు ఎంతో పరిచర్య చేసిన వారిని బట్టి మేము దేవుని ఎంతో స్తుతిస్తున్నాము. వందలాది ఆత్మలను పరలోక జీవితానికి సిద్ధం చేసి ప్రభు సన్నిధిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విడిచివెళ్లిన ఆమె భర్త బాబు గారు, ముగ్గురు పిల్లలను మీ ప్రార్థనలో ఎత్తి పట్టుకోండి. పునరుత్థానంలో ఆమెను కలవనున్న ఆ కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించండి.

**– సేకరణ: రెవ. డాక్టర్ .ఇ. రాజన్, ఎఫ్ఎంపిబి.**

## పంటను, అడవి జంతువుల నుండి దేవుడు కాపాడారు.

మహారాష్ట్రలోని గడ్ చందూర్‌లోని రాహేపల్లి గ్రామంలో టొంగు కొథకే అనే విశ్వాసి నివసిస్తున్నాడు. పంట కోతకు వచ్చే సమయంలో అడవి పందులు, జింకలు పంటను పాడు చేయకుండా, అతనికి పంట పొలాలకు కాపలా ఉండవలసిన అవసరం ఉంటుంది. అయితే, అతను ఆ రోజు పంటను వదిలిపెట్టి, ఉపవాస ప్రార్థనకు హాజరయ్యాడు. ప్రార్థన తర్వాత వచ్చి చూడగా అతని పంటను ఒక్క జంతువు కూడా తాకలేదు. ఇతర గ్రామస్తులు పంటల పై జంతువులు దాడి చేశాయి. ఈ సంఘటన చూసిన గ్రామస్థులందరూ దేవుని అద్భుత కార్యాన్ని బట్టి ఆశ్చర్యపోయారు.

# పథ నిర్దేశకులు

# వ్యక్తిగత సాక్ష్యం యొక్క శక్తి



ఇ. స్టాన్లీ జోన్స్

విశ్వమంతటిచే శ్లాఘించబడిన 21వ శతాబ్దపు ప్రఖ్యాతిగాంచిన క్రైస్తవ మిషనరీ ఇ. స్టాన్లీ జోన్స్ గారు. డాక్టర్ జోన్స్ గారు భారతీయ మిషనరీగా, సువార్త బోధకునిగా, విశ్వమంతటికీ సోదరభావాన్ని శాంతిని ప్రబోధించే సందేశకునిగా 70 ఏళ్ళ పాటు ప్రపంచమంతా ప్రయాణించారు. ఆయన, తాను చేపట్టిన ప్రతి పాత్రలోనూ యేసుక్రీస్తుకు నిరంతర సాక్షిగా నిలిచారు. అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్ట్, గాంధీ, భీమ్‌రావు అంబేద్కర్‌లకు ఆయన ఆంతరంగికుడు. అదే విధంగా, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ వంటి అనేక మంది ప్రపంచ నాయకులకు ఆయన స్ఫూర్తి ప్రదాత.

1938 నాటి టైం మ్యాగజైన్ ఆయనను, "ప్రపంచపు అతి గొప్ప మిషనరీ సువార్తికుడు" అని పేర్కొంది. అవిశ్రాంతంగా ఆయన పంచిన క్రీస్తు సువార్తకు హద్దులు అనేవే లేవు. ఆయన లక్షలాది ఉపదేశాలను, ఉపన్యాసాలను ఇస్తూ సంవత్సరంలోని 50 వారాల పాటు ప్రపంచమంతా తిరిగేవారు. రోజుకు కనీసం 2 నుండి 6 బోధనలను అందించేవారు. ఆయన బోధనలను విన్న లేక ఆయన పుస్తకాలను చదివిన లక్షలాది మంది జీవితాల్లో ఆయన వ్యక్తిగత సాక్ష్యం ఎంతో ప్రభావం చూపించింది. వయస్సుతో పాటు ఆయన ప్రభావం మరింతగా పెరుగుతూ పోయింది.

డాక్టర్ జోన్స్ గారి ప్రభావం తన జీవితంపై ఎంతో ఉన్నది అనే విషయాన్ని డాక్టర్ బిల్లీ గ్రాహం గారు వ్రాస్తూ–

"రాత్రి కాల సమయంలో పుష్పించి, ఫలాలనిచ్చే అద్భుత విషయం ఏదో డాక్టర్ జోన్స్ గారికి తప్పకుండా తెలుసు. తన జీవిత మార్గంలో ఎంతమందిని ఆయన స్పృశించారో ఒకసారి గమనించండి. తన పరలోక జీవిత ప్రయాణంలో ఆయన ఎంతో అర్థవంతమైన, విలువైన సాక్ష్య జీవితాన్ని జీవించారు. 80 ఏళ్ళ వయస్సులో పక్షవాతం సోకి దౌర్బల్యమైన పరిస్థితుల్లో ఉన్నప్పుడు సైతం, తన చివరి పుస్తకమైన "ద డివైన్ యస్" ను చెప్పి, వ్రాయించారు. తన ప్రియమైన భారతదేశంలో మరణించే కొద్దిరోజుల ముందు, ఇశ్రాయేల్‌లో నిర్వహించబడిన ప్రపంచ కాంగ్రెస్ సదస్సులో సైతం ఆయన ఉపన్యాసించారు." అని అన్నారు.

ఎలీ స్టాన్లీ జోన్స్ గారు, 1884 జనవరి 3న మేరీలాండ్‌లోని బాల్టిమోర్‌లో జన్మించారు. కెంటకీలోని విల్మోర్‌లో ఉన్న ఆస్బరీ కాలేజీలో చేరకముందు సిటీ కాలేజీలో ఆయన కొంతకాలం "లా" విద్యనభ్యసించారు. 1905 ఫిబ్రవరి మాసంలో జోన్స్ తన తోటి ఉన్న మరో ముగ్గురితో కలిసి రాత్రి 10 గంటల సమయంలో వ్యక్తిగత ప్రార్థన కలిగి ఉన్న సమయంలో పరిశుద్ధాత్మ వారి గదిలో ప్రవేశించడం జరిగింది. దానితో ఇతర విద్యార్థులు కూడా వారితో జత కూడారు. ఆ విధంగా, ఆత్మీయ ఉజ్జీవం ఆస్బరీ ప్రాంగణంతో పాటు, విల్మోర్ పట్టణమంతా విస్తరించింది. పాపపు ఒప్పుదలలు, శక్తివంతమైన ప్రార్థనలు, ప్రభువు పట్ల లోతైన అంకిత భావాలు సంభవించాయి. ఈ సంఘటన గురించి జోన్స్ గారు– ఈ ఉజ్జీవం తనను ఆధిక్య భావన నుండి విమోచించి భవిష్యత్ మిషనరీ క్రియల నిమిత్తం సిద్ధం చేసిందని, మిషను ఫీల్డుకై ప్రత్యక్షంగా నడిచే క్రమంలో పరిశుద్ధాత్మ దేవుడు తన చెవులను తెరిచారు అని పేర్కొన్నారు.

1907లో ఆస్బరి నుండి పట్టభద్రులైన జోన్స్ గారు, 'బోర్డ్ ఆఫ్ మిషన్స్ ఆఫ్ ద మెథడిస్ట్ ఎపిస్కోపల్ చర్చి' వారి ఆధ్వర్యంలో భారతదేశ మిషనరీ అయ్యారు. 'మెథడిస్ట్ బోర్డ్ ఆఫ్ మిషన్స్' వారి నిర్నిబంధ -మిషనరీగా జోన్స్, భారతదేశంలోని అనేక పట్టణాలలో భారీ కూడికులను, ఆ తర్వాత పబ్లిక్ హాళ్లలో విస్తృత స్థాయి 'ప్రశ్నా సమయు' సమావేశాలను నిర్వహించేవారు. వాటితోపాటు అన్ని విశ్వాసాలకు చెందిన ప్రజలు పాల్గొని రౌండ్ టేబుల్ సదస్సులకు అధ్యక్షత వహించేవారు. ఈ రౌండ్ టేబుల్ సదస్సుల ద్వారా ఆయన అనేకమంది వ్యక్తులతో నిపుణాత్మక చర్చలను కాక, సాన్నిహిత్య సంభాషణలు

నెరిపేవారు. అటువంటి మొట్టమొదటి ఈ సమావేశాల్లోనే ఆయన తన హైందవ మిత్రులతో తన వ్యక్తిగత మారుమనస్సు, తదుపరి అనుభవాలను పంచుకునేవారు, వారు ఎంతో శ్రద్ధగా ఆ అనుభవాలను వినేవారు.

క్రీస్తుతో ఆయనకున్న వ్యక్తిగత అనుభవమే ఆయన శ్రోతలను కట్టిపడేసేది. ఇటువంటి సదస్సులను 30 ఏళ్ల పాటు నిర్వహించిన జోన్స్ గారు ఒక సందర్భంలో- ఆ సదస్సులలో దేవుని కనుగొనిన వ్యక్తిని ఒకనినైనా తాను చూడలేదు అని వ్యాఖ్యానించారు. ఈవిధంగా ఆయన ఎందుకు చెప్పవలసి వచ్చింది అంటే- భారతీయ మనసు ఎంతో అసాధ్యమైన నా దేవుని సహవాసాన్ని అన్ని కోరుకోదు. కానీ దేవునిలో ఐక్యతను కోరుకుంటుంది. ఎందుకంటే, హిందువులు తమను తాము దేవునిలో భాగంగా చూసుకుంటారు, తామే దేవుని పరమాణు రూపంగా అనుకుంటారు. అయితే, "ఇలా పరమాణు రూపంగా నిలుపుకోవటం వారికి వాస్తవ జ్ఞాన బోధను అందించలేదు. జీవితం ఎన్నటికీ వెనుక తిరుగదు కదా. అదే విధంగా వారు క్రీస్తుకు చెందిన వారిని కనుగొని దేవుని గురించి తెలుసుకోగలరు. దేవుడు వారికి సత్యమై ఉన్నాడు, దేవుడు వారితో సహవాసం చేస్తాడు. ఇదే విలక్షణమైన క్రైస్తవ దృక్పథం" అని ఆయన వ్యాఖ్యానించారు. క్రీస్తు తెచ్చిన పాపక్షమాపణ ప్రపంచమంతటి కొరకు ఉద్దేశించబడినది అనే జోన్స్ పరిచర్య, అతి త్వరలోనే ప్రపంచమంతటా ప్రభావం చూపసాగింది.

భారతీయ స్త్రీ, పురుషులు కలిసి అనేక రోజులపాటు సత్యాన్ని అన్వేషించే భారతీయ "ఆశ్రమ" (ఫారెస్ట్ రిట్రీట్) విధాన పునఃస్థాపనలో ఆయన ఎంతో సహాయం చేశారు. ఆ తర్వాత ఆయన ప్రపంచమంతా తిరుగుతూ, క్రైస్తవ ఆశ్రమాలను స్థాపించారు. ఆ రోజులలోనే ఆయనకు ఆపరేషన్ చేయనలవి కాని 'ఆంత్ర ప్రేగు పగులు (అపెండిక్స్ రప్చర్)' సంభవించింది. అనారోగ్యం భారంతో పాటు, విస్తరిస్తున్న అనేక బాధ్యతల భారం కూడా ఆయనపైన పడింది. 10 లక్షల జనాభా గల ఒక జిల్లా బాధ్యత నుండి, జిల్లా వెంట జిల్లా, అలా నాలుగు జిల్లాల బాధ్యతలు మరియు లక్నోలోని పబ్లిషింగ్ హౌస్ బాధ్యతలు కూడా ఆయనకు అప్పగించడం జరిగింది.

దీని గురించి ఆయన తన ఆత్మకథలో ఇలా వ్రాశారు. "శారీరక, మానసిక ఒత్తిడి బహుగా ఉండేది. ఎనిమిదిన్నర సంవత్సరాల తరువాత, నన్ను సెలవుపై అమెరికా రమ్మని ఆదేశించారు. అప్పుడు నేను చర్చి వెనుక మోకాళ్లపై కూర్చుని ప్రార్థించసాగాను, నా కొరకు కాదు గాని అనేక మంది కొరకు. అప్పుడు దేవుడు- "నేను నిన్ను పిలిచిన పని చేయడానికి సిద్ధంగా ఉన్నావా?" అని ప్రశ్నించారు. అప్పుడు నేను- 'లేదు ప్రభువా! ఇక నేను చేయలేను, నేను నా వనరులన్నింటినీ పూర్తిగా వాడేశాను, ఇక ముందుకు వెళ్ళలేను' అని సమాధానం ఇచ్చాను. అందుకు దేవుడు- నీవు నీ సమస్యను నాకు అప్పగించి దాని గురించి చింతించకపోయినట్లయితే, ఆ విషయాన్ని నేను చూసుకుంటాను" అని అన్నారు. అప్పుడు నేను వెంటనే- "ప్రభువా, ఇక ఇక్కడితో బేరసారాలనూ ఆపేస్తున్నాను" అని, మంచి మనస్సాక్షితో మోకాళ్ల పైనుండి పైకి లేచాను".

1930ల తరువాత, జోన్స్ సువార్తిక పరిచర్య ఆరు ఖండాలకూ విస్తరించింది. యుద్ధానంతరం ఆయన జపాన్ పది సార్లు దర్శించారు. జపానుకు చెందిన డాక్టర్ తాగారాతో కలిసి 'కింగ్ డమ్ ఆఫ్ గాడ్' ను ప్రారంభించి, వేలాది మంది మారుమనస్సుకు కారణమయ్యారు. అమెరికా రాష్ట్రాలలోని వివిధ సంఘాల ఐక్య సదస్సులుపై ఆయనకున్న ఆసక్తి వలన, ఆయా సదస్సులలో 500పైగా ప్రసంగాలు ఇచ్చారు. 28 ఇది పుస్తకాలను రచించిన ఆయన వాటిపై ఉన్న రాయల్టీ హక్కులను సంఘాల స్కాలర్‌షిప్పులకు, సువార్తీకరణకు అప్పగించారు. ఆయన చేసిన నిర్విరామ కృషి ఫలితంగా మిషన్లు, సువార్తీకరణకు అగ్రపీఠం మరలా లభించింది. శాంతి సమాధానాలు, సామాజిక సాక్ష్యాలకు బలం చేకూరింది. 1928లోనే, ఆయన ఎపిస్కోపల్ ఎలక్షన్ (బిషప్‌ల పరిపాలన, ఎన్నికలను) ను నిరాకరించారు. సైరకూస్ యూనివర్సిటీ, డ్యూక్ యూనివర్సిటీలతో పాటు అనేక విద్యాసంస్థలు ఆయనకు గౌరవపట్టాలు ఇచ్చి సత్కరించాయి. 1961లో ఆయనకు గాంధీ శాంతి పురస్కారం లభించింది. రెండుసార్లు నోబుల్ శాంతి పురస్కారానికి ఎంపిక అయ్యారు.

ప్రతితరంలోనూ, అతి కొద్దిమంది క్రైస్తవ నాయకులు క్రీస్తుకు తమ జీవితాలను అర్పించి, తమ ఆత్మీయ వరాల ద్వారా తమ జీవిత కాలానికి మించిన విశ్వాసాన్ని కూడా పాడచూపుతారు. అటువంటి వారిలో డాక్టర్. ఎలీ స్టాన్లీ జోన్స్ (1884-1973) గారు ఒకరు. క్రీస్తు సువార్తను ప్రకటించే విషయంలో అంతరంగిక జీవిత నిబద్ధతను, బాహ్యపు ధీరోదాత్త జీవితం కలిగి ఉండాలి అనే సవాల్‌ను స్టాన్లీ జోన్స్ గారి జీవితం మనకు అందజేస్తుంది. మన తరంలో కూడా క్రీస్తుకై ఇటువంటి యోధులు వచ్చును గాక!

**- సహో. డేవిడ్ బెన్ని**

# పాదల్ ఖాదీ సంఘ చరిత్ర

## ప్రారంభం - 2016

### అహ్వా ఫీల్డు
### సహ్యాద్రి రీజియన్
### గుజరాత్ (పశ్చిమ) జోన్



రచయిత:

**రెవ. యల్. మాసిలామణి**

పాదల్ ఖాదీ అనే చిన్న గ్రామం గుజరాత్‌లోని ధంగ్స్ జిల్లాలో నెలకొని ఉంది. 178 మంది కుటుంబాలు నివసించే ఈ గ్రామ జనాభా 813. పాదల్ ఖాదీ గ్రామ విస్తీర్ణం 8 కిలోమీటర్లు.ఈ గ్రామంలో 386 మంది విద్యావంతులు నివసిస్తూ ఉండగా మిగతా 512 మంది (63%) ప్రజలు వివిధ జీవనోపాధి కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నారు.

**ప్రారంభ పరిచర్య**

పాదల్ ఖాదీ సంఘం ఏర్పడడంలో ఎఫ్ఎంపిబి వారు 1985లో స్థాపించిన ఛిఖ్లి సంఘం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. స్వస్థత నిమిత్తం ఛిఖ్లి చర్చికి వెళ్లిన మొట్టమొదటి వ్యక్తి, శ్రీ ఝుప్రు బెన్ దొంగర్ భాయ్ బర్థియా గారు. స్వస్థత పొందిన ఆమె పాదల్ ఖాదీలో ఉంటూనే తన విశ్వాస జీవితాన్ని జీవిస్తూ, 2004లో మృతిచెందారు. తన కుమారుని స్వస్థత నిమిత్తం చఖ్లి సంఘానికి వెళ్ళిన రెండో వ్యక్తి, శ్రీ జానూభాయ్ సిత్తర్ భాయ్ బర్థియా గారు. తన గ్రామంలోని అనారోగ్యస్థులను ప్రార్థన నిమిత్తం ఛిఖ్లీ సంఘానికి, ఇతర ప్రార్థనా కూడికలకు తీసుకువెళ్ళడంలో జానూభాయ్ గారు కీలక పాత్ర పోషించారు. తరచుగా తన భార్య కడుపు నొప్పితో బాధపడుతూ ఉండటంతో, వారిని ఛిఖ్లీ సంఘానికి జానూభాయ్ గారే తీసుకెళ్లారనే విషయాన్ని శ్రీ సక్కారామ్ భాయ్ పుణ్యాభాయ్ గాల్వీ గారు సాక్ష్యం ఇచ్చారు. తన భార్య స్వస్థత నిమిత్తం మంత్రగాళ్ళ వద్దకు వెళ్లినప్పుడు, వారు అతని నుండి కొబ్బరి కాయలు, బలికై కోళ్లను కోరారు. అందుకు ఆయన అందుకు వ్యతిరేకించి, ఛిఖ్లి సంఘానికి వెళ్లారు. అక్కడి సంఘ పెద్దయైన జయతర్ బాయి గారు, గాల్వి గారి భార్య కొరకు ప్రార్థించగా ఆమె 15 రోజుల లోపలే స్వస్థత పొందింది.

ఆవిధంగా జానూభాయ్ గారి ప్రార్థన ద్వారానో లేక చిక్లి సంఘానికి వెళ్లడం వల్లనో అనేకమందికి స్వస్థతలు కలిగాయి. స్వస్థత నిమిత్తం కొంతమంది లవ్చెలి మరనాత సంఘానికి కూడా వెళ్లేవారు. 15 నుండి 20 మంది పాదల్ ఖాదీ గ్రామస్థులు డోల్యంబర్ గ్రామ ఫీల్డ్‌కు చేరారు.

పాదల్ ఖాదీ గ్రామంలో గృహ దర్శనాలను కాటేజీ ప్రార్థనలను, రాత్రి కూడికలను సువార్తికులైన నానూ భాయ్, జీవల్య భాయ్ గార్లు నిర్వహించేవారు. 1996 తర్వాత రాత్రి కూడికలను క్రమం తప్పకుండా నిర్వహించేవారు ఈ కూడికలను గంగాభాయ్ గారి ఇంటివద్ద నిర్వహించేవారు. అవి 2003లో గంగాభాయ్ గారి స్థలంలో చర్చి నిర్మాణం జరిగే వరకు కొనసాగాయి.

### సంఘ ఎదుగుదల

90 మంది సంఘంలో చేరారు. 1998లో జరిగిన హింసల సమయంలో, మద్యపానం కారణంగా ... కొన్ని కుటుంబాల వారు వెనుదిరిగి పోయాయి.

- 2003లో గంగాభాయ్ గారి స్థలంలో నిర్మించబడిన కచ్చా చర్చిలోనే, ఏడు సంవత్స రాల పాటు ప్రతి వారం ఆరాధన కూడికలు నిర్వహించబడ్డాయి.
- వల్లికి చెందిన రెండు కుటుంబాలు, భిల్ నుండి నాలుగు కుటుంబాలు, కుక్నా ప్రజా సమూహం నుండి 26 కుటుంబాలు, గుబ్డియ గ్రామానికి చెందిన చిఖ్లీ కాటచిస్ట్ కుటుంబం ఈ సంఘ ఆరాధనకు హాజరవుతాయి.
- పూర్వపు కచ్చా చర్చి చాలా చిన్నది. విశ్వాసులు అందరూ రెవ. అబ్రహం గారిని మరింత పెద్దదైన పక్కా చర్చి నిర్మాణం కోసం అభ్యర్థించారు.
- పక్కా చర్చి నిర్మాణం కోసమైన స్థలాన్ని శ్రీ జానూభాయ్ బుట్టే భాయ్ గాడ్వే గారు విరాళంగా సమర్పించారు. ఆ స్థలం 45 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పులో ఉంటుంది.
- ఈ చర్చి నిర్మాణార్థం విశ్వాసులు అందరూ ఉచిత శ్రమ దానం చేశారు. చర్చి నిర్మాణ కలపను కూడా ఉచితంగానే ఇచ్చారు.
- ఈ పక్కా చర్చి నిర్మాణం 2008 మార్చి 15న ప్రారంభమైంది. 2008 ఇది అక్టోబర్ 14న మన మిషనరీలైన డి.అబ్రహాం గారు ,ఎస్ అరుళ్ రాజు గార్లు, నిర్మాణ దాతలు చర్చి ప్రతిష్టాపన లో పాల్గొన్నారు.

స్థల దాత జానూ భాయ్ బుధ్యా భాయ్ గాడ్వే గారి సాక్ష్యం. పక్కా చర్చి నిమిత్తం జానూ బాయ్ బుట్టే భాయ్ గాడ్వే గారు స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. 1991 నాటి నుండి ఆయన క్రీస్తు విశ్వాసంలో నిలిచి ఉన్నారు. ఆయన లవ్చెల్లి చర్చికి హాజరవుతూ



ఉండేవారు. అతని కుమారుడైన శాంతారాం అనారోగ్యం పాలై, నిరంతరం జ్వరంతో బాధ పడుతూ ఉండేవాడు. కాశీరాం భాయ్ పోసల్య భాయ్ అనే క్రైస్తవుడు స్వస్థత కొరకు వారిని ల వ్చెల్లి చర్చిని సూచించారు. అప్పటికే జాను భాయ్ తన కుమారుని స్వస్థత నిమిత్తం షమన్లకు రూ. 50,000 రూపాయలను వెచ్చించారు, పదుల సంఖ్యలో కోళ్లను కూడా ఇచ్చారు. ఎప్పుడైతే వారు లవ్చెలీ చర్చికి వెళ్లారో అప్పుడు వారి కుమారుడు స్వస్థత పొందాడు. తర్వాత ఆయన పకోడియా చర్చికి వెళ్లారు. కచ్చా చర్చి నిర్మాణం జరిగిన తర్వాత ఆయన ఎఫ్ఎంపిబి సంఘానికి రావడం మొదల ుపెట్టారు. జానూభాయ్ చేసే పనులన్నిటినీ దేవుడు ఆశీర్వదించారు.

### అద్భుతాలు

**లఖు భాయ్ మంగల్ భాయ్ బోయే- సునీత బెన్**



చిన్న వయసులోనే వర్ష బెన్ కుమార్తె ఆస్తమాతో బాధపడుతూ ఉండేది .ఆమెను అహ్వా ఆసుపత్రికి తీసుకువెళ్ళిన పూర్తి స్వస్థత కలగలేదు. దానితో వారు తమ సాంప్రదాయక భగత్ పూజలను, మాంత్రికులను ఆశ్రయించి, చాలా డబ్బులు వెచ్చించారు. అయినా వారి కుమార్తె ఆరోగ్యం ఏమాత్రం బాగుపడలేదు. అప్పుడు

గంగాభాయ్ వారిని ప్రార్థన కూడికకు తీసుకువెళ్లారు. అక్కడు వారి కుమార్తె స్వస్థత పొందింది. దానితో వారు ప్రార్థన కూడికకు వెళ్ళడం ప్రారంభించారు. ఆ సమ-యంలో అక్కడ చర్చి లేకపోవడంతో కేవలం శనివారం రాత్రి మాత్రమే ప్రార్థన నిర్వహించబడేది. ప్రార్థనకు వెళ్లిన 5 రోజులకే ఆ బాలిక పూర్తి స్వస్థత పొందింది. ఇప్పుడు ఆ బాలిక నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ ఉన్నది.

**సునీల్ భాయ్ కోప్యా భాయ్ పవార్ -నీతూ బెన్**

2002లో సునీల్ భాయ్ గారి చిన్నారి బాలిక అమీనాకు తీవ్ర విరోచనాలు అయ్యాయి. ఆమెను ఆహ్వాన ఆసుపత్రికి తీసుకువెళ్ళగా అక్కడ వారు ఆమెకు గ్లూకోజు అందించారు. ఆ బాలికకు స్వస్థత కలగలేదు ఆ తర్వాత వారు ముగ్గురమ్మలను ఆశ్రయించారు. వారికి కొబ్బరి కాయలను, కోళ్ళనూ ఇచ్చి పూజలు నిర్వహించారు. నాలుగు రోజులైనా ఆ బాలిక పాలను కూడా తాగ లేక నీరసించిపోయింది. అప్పుడు జానూభాయ్ గారు వారిని ప్రార్థనకై పిలిచి, ఆ పాప కొరకు ప్రార్థించారు. జానూభాయ్ గారు రాత్రి ప్రార్థించగా, తెల్లవారేసరికి 50% ఆరోగ్యం కుదుటపడింది. మరుసటి రోజుకి ఆ పాప పూర్తిగా స్వస్థపడింది. ఇప్పుడు సునీల్ భాయ్ కాటచిస్ట్‌గా సంఘ పరిచర్య చేస్తున్నారు.

**లలిత బెన్ రమన్ భాయ్ గాడ్వి**

లలితా బెన్ భర్త అతి తరచుగా జ్వరం బారిన పడుతూ ఉండేవాడు. జ్వరం వచ్చినప్పుడు, అది రెండు నెలల పాటు ఉండేది. అనేకమైన మందులు వాడినా స్వస్థత కలగలేదు. అతని అమ్మమ్మ గారైన పారూ బెన్ గారు స్వస్థత నిమిత్తం చర్చికి వెళ్ళమని సూచించింది. వారు జాను భాయ్‌ను ఆహ్వానించి, తమకై ప్రార్థించమని కోరారు. ప్రార్థించిన మూడు రోజులకే అతనికి పూర్తి స్వస్థత కలిగింది. దానితో వారు సంఘానికి హాజరవ్వడం ప్రారంభించారు. అప్పుడు అక్కడ కేవలం కచ్చా చర్చి మాత్రమే ఉండేది.

**సోనో బెన్ మనో భాయ్ గాడ్వి**

వివాహమైన ఏడు సంవత్సరాలకు కూడా వారికి పిల్లలు కలగలేదు. పిల్లల నిమిత్తం వారు అనేక ప్రాంతాల ను సందర్శించిన ఉపయోగం లేకపోయింది. వారి బంధువైన సీతారా బాయి అనే సెత్రింబ గ్రామస్థురాలు సంఘానికి వెళ్తే పిల్లలు పుడతారని సూచించింది. ఆ ప్రకారంగా వారు చర్చికి వెళ్లి ప్రార్థించారు. మొదట్లో వారు కొడ్మల్ సంఘానికి వెళ్లేవారు. ఆ తర్వాత తమ అత్త వారు వెళ్లే గుబ్డియ సంఘానికి వెళ్లారు. ఇప్పుడు వారి మొదటి కుమార్తెకు 18 సంవత్సరాలు.

## సంఘ కార్యక్రమాలు

ఇక్కడ పరిచర్య చేసి సంఘాన్ని స్థాపించిన మిషనరీలు-యల్. మాసిలామణి గారి కుటుంబం, బెతూయేలు బర్ధన్ గారి కుటుంబం, డి. అబ్రహాం గారి కుటుంబం, భాస్కర్ భాయ్ గారి కుటుంబం. వడ్పద గ్రామానికి చెందిన రమేష్ గారు కొంతకాలం కాటచిస్ట్‌గా పని చేశారు. సురేష్ గారు ఈ గ్రామ సువార్తికులు.

2013 ఏప్రిల్ నెలలో పాదల్ ఖాదీ చర్చిని, చర్చ్ ఆఫ్ నార్త్ ఇండియా, గుజరాత్ డయోసిస్ వారికి అప్పగించడం జరిగింది. ఈ చర్చి పిప్లైదేవి పాస్టరేట్ పరిధిలోకి వస్తుంది. ఈ సంఘానికి చెందిన ఆరుగురు బాలురు ఎఫ్ఎంపిబి, ఖేర్గావ్ నందు, మరో ఇద్దరు పిల్లలు ఎన్ఎస్ఎం, ఖంబ్లా హాస్టల్ నందు విద్యనభ్యసిస్తున్నారు.

## ప్రార్థన అంశాలు

- ఈ సంఘంలో 735 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో వంద మంది మరనాత సంఘానికి చెందిన వారు. మొత్తం 200 మంది విశ్వాసులు ఉన్నారు. మిగతా వారు క్రీస్తు విశ్వాసంలో నడుస్తూ ఉన్నారు.
- విశ్వాసులు శిష్యత్వంలోనికి తీసుకురావాల్సి ఉన్నది.
- మా స్నేహితులు, బంధుమిత్రులను క్రీస్తు చెంతకు తీసుకురావడానికై, విశ్వాసులు అందరూ ఔట్రీచ్ పరిచర్యలో పాల్గొనుటకు.
- అనేకమంది క్రీస్తు విశ్వాసంలోకి రాకుండా ఉండుటకు మద్యపానం ఒక పెద్ద అడ్డంకిగా ఉన్నది.
- అనారోగ్యస్థులకు మాత్రమే క్రైస్తవ విశ్వాసం అవసరమనే ఆలోచన ప్రజల్లో పాతుకుపోయి ఉంది. ఈ ఆలోచన వారి హృదయాలు నుంచి తొలగిపోయి, ప్రజలు తమ పాపాల నుండి విడుదల పొందాలని ప్రార్థించండి.

జూన్
1
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

## పుట్టిన రోజు

రాంసింగ్‌భాయ్ వసావ, శ్రీమతి సుకాంతి బెతుయేల్ బర్ధన్, శ్రీమతి ఊర్మిళబెన్ రాంసింగ్‌భాయ్, వినయ్‌రాజ్, వసావ పచియ భాయ్ పాప్నాభాయ్, గమిత్ కమలేష్ సింగ్ భాయ్, భోయ దేవ్వూభాయ్ గంగాజు భాయ్, శ్రీమతి రేచల్ జాయ్సి బాబు పుష్పరాజ్, శ్రీమతి గవిత్ జాముబెన్ దేవ్వూభాయ్, శ్రీమతి కృతాంజలి గుణ చంద్ర పైక్, వసావ సునీల్ కుమార్, వసావ రమేష్‌భాయ్ ఉల్సింగ్, భోర్సత్ బాబుభాయ్ చిమన్‌భాయ్, శ్రీమతి సామి అబ్రహాం థామస్, శ్రీమతి ప్రీతిబాల ప్రధాన్ బిదూష్, హోసియాల్ నాయక్, శ్రీమతి కొంకణి భారతిబెన్ దిలిప్‌భాయ్, శ్రీమతి జాదవ్ సరస్వతిబెహన్ భోర్సత్, వసావ ఆజుభాయ్ రాముభాయ్, బోదర్ అమృత్‌భాయ్ బచు భాయ్, సర్కార్ రమేష్‌భాయ్ జొప్రుంభాయ్, శ్రీమతి జయంతి కార్తికేయన్, శ్రీమతి లమణి రత్న మంజ్యా నాయక్, జి. కుమారన్, తిమ్మన్న తిమోతి, శ్రీమతి జెలిన్ జయప్రద కుమారన్, శ్రీమతి సునంద కులకర్ణి రాజా, వి. శ్రీనివాస, శ్రీమతి మీనాక్షి బీరో సునీల్ దాతాకార, వసావె అరవింద్ కౌల్‌సింగ్, శ్రీమతి తాడ్వి మనీష్ ఎల ప్శల్‌వర్, శ్రీమతి జయరాణి సుకిన్‌లాల్, పవార్ డినేష్ ఇందర్‌భాయ్, గోండ్ దేవ్వూ విశ్రాం, శ్రీమతి రంథే లక్ష్మిబెన్ దేశాయ్

# జమ్ము
# సాంబ

## డేవిడ్ అయ్యనార్ & ప్రీత్ కౌర్

ఆగ్రా చాక్ గ్రామంలో సువార్తకు స్పందిస్తున్న రెండు కుటుంబాల వారు. అనేక గ్రామాలకు సువార్తను అందించడంలో విశ్వాసులు, సంఘ పెద్దలు ఎంతో కృషి చేస్తున్నారు. జత్వాల్ గ్రామ షాలూకు దురాత్మ బారి నుండి విడుదల. సుంగ్వాలి గ్రామ తర్శెమ్‌కు లివర్ సమస్య నుండి స్వస్థత.

సాంబ జిల్లాలోని అన్ని గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. మన పరిచర్యకు ఇబ్బందులు కలిగిస్తూ, మన విశ్వాసులను తప్పుదోవ పట్టిస్తున్న రెడియాన్ గ్రామస్థుల రక్షణార్థం. మహష, రాజపుత్ ప్రజా సమూహాల ప్రజలందరి రక్షణార్థం. వెనుతిరిగిన కత్లి గ్రామ విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. కరెంట్ షాక్ వలన కాళ్ళు కాలడం, గాయాలతో బాధపడుతున్న పొంగ్వాల్ నుండి గ్రామ విక్రం స్వస్థత కొరకు. క్రీస్తులోని విశ్వాసం వలన సొంత గ్రామస్థుల నుండి బెదిరింపులను ఎదుర్కొంటున్న విశ్వాసుల కొరకు. సాంబ ప్రాంతంలో, చర్చి నిర్మాణానికి స్థలం అవసరత.

## జూన్ 2 గురువారం

### పుట్టిన రోజు

జి. శామ్యూల్ సుబ్రమణి, సోమాభాయ్ వలు భాయ్, బిభాబాపాణి, సుందర్ దుర్రై, సునీల్ ప్రసాద్ సింగ్, శ్రీమతి విమల పీటర్ ప్రభాకరన్, శ్రీమతి శివగామి స్టీఫెన్, శ్రీమతి జోత్న్న జెరాల్డ్ జేవియర్, శ్రీమతి వసావ సునీతబెన్ ఉల్సింగ్, నిషా అనంతన్

# నరోత్

## జీవర్ జోస్వ & ప్రియా దేవి

11 గ్రామాలకు చెందిన 670 మందికి సువార్త అందించాం. ముగ్గురు క్రీస్తును అంగీకరించారు. అవరోధాల వలన కొంత కాలం క్రితం ఆగిపోయిన నగ్రి,పిలార్ గ్రామాలలో ఆరాధనలు తిరిగి ప్రారంభమయ్యాయి. హృద్రోగం నుండి పిలార్ గ్రామ ముఖేష్ కుమార్‌కు, తీవ్ర జ్వరం నుండి పండరి గ్రామ దాసులకు స్వస్థతలు. 7 నెలలుగా ఫ్యాక్టరీ నుండి జీతాలు రాక బాధపడుతున్న గణేష్ నానన్‌లు ప్రార్థించిన రెండు రోజులకే పూర్తి జీతాలు పొందారు.

ఇంతకుముందటి వ్యతిరేకతల నేపథ్యంలో, బహిరంగ కూడికలు ఏర్పాటు చేయలేక పోతున్నాం, పరిస్థితులు మారుటకు. నరోత్ ప్రాంత మాషా తెగవారి మధ్య పరిచర్యకై ద్వారాలు తెరవబడుటకు. మన పరిచర్యకు అవరోధాలు కలిగించుటకై వ్యక్తులను ఏర్పాటు చేస్తున్న పడానియ గ్రామ గయాన్ సింగ్, తద్వారా అనేక మంది ఆరాధనలకు హాజరవడానికి భయపడుతున్నారు, గయాన్ మారుమనస్సు కొరకు. నగ్రి గ్రామంలో చర్చి నిర్మాణార్థం స్థలం అవసరత. సోల్డి, మింటూ కుటుంబాల ఆత్మీయ ఎదుగుదల కొరకు. పైల్స్ నుండి శశికు, తలలోని ట్యూమర్ నుండి తర్శమ్‌కు, లివర్ సమస్యతో బాధపడుతున్న నగ్రి గ్రామ నీకాల స్వస్థతల కొరకు.

# ఆర్.ఎస్. పుర & అఖ్నూర్

## చుంగ్లెన్ లాల్ సింగ్నిత్ & హోయ్ తిన్ మాతే

క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. రంగ్పూర్‌లో సువార్తకు స్పందిస్తున్న రెండు కుటుంబాలు. తమ తమ చుట్టుపక్కల గ్రామాల ఔట్రీచ్ పరిచర్యలో నిమగ్నం అవుతున్న విశ్వాసులు, సంఘ పెద్దలు.

దురాత్మల బారి నుండి మీనా కుమారి పూర్తిగా విడుదల పొందుటకు. ఆగ్రా చాక్ గ్రామంలో మన పరిచర్యకు విఘాతాలు కలిగిస్తూ మన విశ్వాసులను తప్పుడు పట్టిస్తున్న వారి మారుమనస్సు కొరకు. మన సంఘాలలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న వారు, దైవ మహిమార్థమైన పరిచర్యను చురుకుగా చేయుటకు. అఖ్నూర్ ప్రాంతంలోని వాల్మీకి తెగ వారి మధ్య పరిచర్యకై ద్వారాలు తెరవబడుటకు. భగత్, బత్వాల్ తెగలలోని వారందరినీ క్రీస్తుకై గెలుచుటకు. పుట్టుకతోనే కంటి సమస్యతో బాధ పడుతున్న ఆగ్రా చాక్ గ్రామ అశ్విని అద్భుత స్వస్థత కొరకు. మనం సువార్త ప్రకటించిన గ్రామాలలోని ఔత్సాహిక విశ్వాసుల రక్షణార్థం. మన విశ్వాసులను బెదిరిస్తున్న గ్రామ పెద్దల మారుమనస్సు కొరకు. విశ్వాసంలో వెనుతిరిగిన వారి పునరుజ్జీవం కొరకు. ఆర్ఎస్ పురలో ఆరాధనకై తగిన స్థలం లభించుటకు.

జూన్
3
శుక్రవారం

## పుట్టిన రోజు

శ్రీమతి గ్లోరి రాబర్ట్ రాజాలింగం, ఎడ్వర్డ్ శ్యాం, వేదియప్పన్, పాల్ డానియల్, విజయకుమార్, శ్రీమతి రష్మిత పరిదా విల్సన్, శ్రీమతి యేసుమణి మైల్‌సామి, శ్రీమతి రూపా కుమ్మరి ప్రశాంత్, బాల మురుగన్, ఆషాప్రాప్త, శ్రీమతి అంథోని రాజాం జెరోం, శ్రీమతి వల్వి ఎజు కాలూసింగ్

# హిమాచల్ ప్రదేశ్

## జియోరి

### జమ్లోంగమ్ హావోకిప్ & ఇరీన్

క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరచిన నలుగురు. తప్పుడు రోగనిర్ధారణలు, తప్పుడు ఔషధాల వలనైన అనారోగ్యం నుండి ప్రార్ధన ద్వారా బయుటపడిన బబ్లీ. మద్యపాన బానిసత్వం నుండి పుతీదేవి కుమారునికి విడుదల. భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవాలనే దురాత్మ ప్రేరణ నుండి పరిశుద్ధాత్మ దేవుడు మనీషాను కాపాడారు.

మన పరిచితులు అందరూ క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఉంచుటకు. క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరచబోతున్న- గులాబ్ దాసి, రీనా, సంజ్న, మంగీదేవి, జతిన్, తిలరాం, దూలమ్మతి, ముస్కాన్,ద్రమ్ దాసి, భదురాంల ఆత్మీయ ఎదుగుదల కొరకు. దేవుడు, మినీషా, లక్ష్మీలను బిడ్డలతో ఆశీర్వదించారు. మానసికరుగ్మతల నుండి అజయ్‌బోర్, షీతాదేవి, ఆమె కుమారుడు మూర్ఛవ్యాధి నుండి అంజన, కిడ్నీలో రాళ్ల నుండి రీనా, నడవలేకపోతున్న చంద్రకళల స్వస్థత కొరకు.

## థానేదార్

### ఉంబియాక్ & నియాంగ్ ఖాన్మన్

క్రీస్తును అంగీకరించిన 8 మంది. నాలుగు గ్రామాలకు క్రొత్తగా సువార్త. మహేందర్ కుటుంబం పునరుజ్జీవం చెందింది. తల క్రిందులుగా పడిన వాహన యాక్సిడెంట్ నుండి లుకేష్‌కు దైవ కాపుదల.

కచిన్ ఘాటీ, నార్కండ గ్రామాలలో పరిచ-యమైన రెండు కుటుంబాల ద్వారా సువార్తకై ద్వారాలు తెరవబడుటకు. నూతన విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. సురేష్, రమేష్, సునీత, పింకీ, ప్రభ, ఆషిల్, రితిక్, పార్వతి కంబు కుటుంబాల రక్షణార్థం.

## ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు మాయమయ్యాయి

మధ్యప్రదేశ్ రాష్ట్ర ధూల్ కోట్ మిషను ఫీల్డకు చెందిన తాతర్ గ్రామస్థురాలైన రోమాకు, నిరంతరం ఒళ్లంతా షాక్ తగ్గుతున్నట్లుగా ఉండేది. ఉపశమనం నిమిత్తమైన చికిత్స కొరకు ఆమె ఎంతో ధనాన్ని వెచ్చించినా ఉపయోగం లేకపోయింది. దానితో ఆమె విషం తీసుకుని తన జీవితాన్ని ముగించుకోవాలి అని అనుకుంటూ ఉండేది. ఆ సమయంలో ఆమె సువార్త వినడం జరిగింది, తద్వారా క్రీస్తునందు విశ్వాసముంచడంతో అద్భుత స్వస్థత పొందింది. ఇక ఆమె ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన, అవసరం లేకుండా పోయాయి. ఇప్పుడు ఆ కుటుంబం అంతా ప్రభువులో విశ్వాసం నిలిపి జీవిస్తున్నారు.

## జూన్ 4 శనివారం

### పుట్టిన రోజు

కరాడో బిస్వో రంజన్, శ్రీమతి జెమిమా జె బరాణి డానియేల్ డేవిడ్, ఎబి జ్ఞాన సెలిన్, శ్రీమతి వసావ నీత కుమారి అజుభాయ్, జీవర్ జోయస్వా

# రెకోంగ్ పియో

## పప్పు పరాసేత్ & కల్పనా మల్లిక్

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. 5 గ్రామాలకు చెందిన 235 మందికి మొట్టమొదటిసారిగా సువార్త అందించాం. ఒక విశ్వాసుల కూడికను నిర్వహించాము. సమర్‌జీత్ కుటుంబంలో శాంతి నెలకొన్నది. దురాత్మలబారి నుండి నైనా సింగ్ కుటుంబానికి విడుదల.

కిల్బా, థోంగి, చాసులలో ఆరాధనా బృందాలను ప్రారంభించగలగుటకు. సువార్తీకరణ పరిచర్యలో- సువార్తికులు, విశ్వాసులు చురుకుగా పాల్గొనుటకు. మన పరిచర్యకు వ్యతిరేకంగా రూపించబడుతున్న ప్రణాళికలు నిర్వీర్యం అవుటకు. నూతన విశ్వాసులకు, సంఘ పెద్దలకు, ఇతర నాయకులకు ఉద్దేశించబడిన శిక్షణా కార్యక్రమాలు ఆశీర్వాదకరం అవుటకు.

# కర్సోగ్

## పవన్ కుమార్ & ప్రభాషినీ దేవి.

గత కొంతకాలంగా ఆరాధనలకు గైర్హాజరవుతున్న దేవేంద్ర కుమార్, ఇప్పుడు తన స్నేహితులతో కలిసి తిరిగి ఆరాధనకు హాజరవుతున్నాడు. యాక్సిడెంట్ నుండి హితేంద్ర కుమార్‌కు దైవ కాపుదల. రాంపూర్ బస్సు ప్రయాణంలో తన బ్యాగ్‌ను పోగొట్టుకున్న సందీప్ కుమార్, దైవకృపతో తన సామాగ్రి అంతటినీ ఏ లోటు లేకుండా తిరిగి పొందాడు.

క్రమక్రమంగా క్రీస్తు విశ్వాసం నుండి జారి పోతున్న పంకజ్, అతని భార్య. మన మిషనరీ, స్థానిక వాలంటీర్‌కు తగిన అద్దె ఇల్లు లభించుటకు. మన బోర్డింగ్ స్కూలైన సంతోష విద్యాలయకు వెళుతున్న మన మిస్త్రీ కుమార్తె ఏంజెల్ గ్లోరీ, ఆమె తల్లిదండ్రుల మానసిక దృఢత్వం కొరకు.

# అన్ని

## గిన్సావ్మ్ చోంగ్ & హోయ్ కిమ్, ఎ. శంకర్ & రూత్ మేరీ

2 గ్రామాలకు కొత్తగా సువార్త, 350 మంది దైవ వాక్యాన్ని విన్నారు. వెనుతిరిగిన 2 విశ్వాసుల కుటుంబాల వారు తిరిగి ఆరాధనకు హాజరవుతున్నారు. తన ఇంటి పైకప్పు నుండి జారిపడి కేవలం ధరందాస్, దైవ కృపతో-ప్రాణాపాయం పాలవ్వక కేవలం ఫ్రాక్చర్‌తో బయటపడ్డాడు.

మన పరిచర్య- చవాయి, దళష్, బసంత్ పూర్, సునీ ప్రాంతాలకు విస్తరించుటకు. తన పైఅధికారి అపార్థం కారణం చేత ఉద్యోగాన్ని కోల్పోయిన విశ్వాసి సంతోష్, ఆ ఉద్యోగాన్ని తిరిగి పొందుటకు. డాక్టర్ల చేత ఎముక క్యాన్సర్‌గా భావింపబడుతున్న సుశీల తుంటి ఎముక సమస్య స్వస్థత కొరకు.

## జూన్ 5 ఆదివారం

### పుట్టిన రోజు

శాంతకుమార్ సుదహరన్, ఎఫ్రాయిం మల్లి, మైల్‌సామి జోసఫ్, శ్రీమతి బ్యూలా సులోచన జాషువా, శివశంకరన్ జెబశీలన్, ఎల్‌ముల ర్ స్వప్నిల్ రాములు, శ్రీమతి రాంపురం పెద్దక్క మాథ్యూ, నరేంద్ర కుమార్, శంకర్.

## పంజాబ్

### బుధలాడ

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత ఆనంద్

32 మంది క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. 20 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. విశ్వాసంలో వెనుతిరిగిన తలవాడి గ్రామ నిక్కికౌర్ కుటుంబం పునరు-జ్జీవం చెందింది. దురాత్మల బారి నుండి -కిర్నా కౌర్, లచ్చు కౌర్, చరణ్ జీత్ కౌర్, మీరా కౌర్‌కు దైవిక విడుదల.

సంపూర్ణ కాల మిషనరీలుగా అనేకమంది యవ్వనస్థులు సమర్పించుకొనుటకు. లివర్ క్యాన్సర్ నుండి మూనక్ గ్రామ షంషేర్ సింగ్‌కు, కామెర్లు, టైఫాయిడ్ నుండి అతని భార్య పల్ కౌర్ ల స్వస్థత కొరకు. హర్భంశ్, అమన్ దీప్, ముస్కాన్, సరబ్జీత్ కోమల్‌లను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు.

### ఫజిల్కా

### జెరూయేల్ పాణి & జోత్స్నా రాణి

క్రీస్తును అంగీకరించిన 4 గురు. 10 మంది క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగ పరిచారు. ఔట్రీచ్, సత్సంగ్ కార్యక్రమాలను 3 గ్రామాలలో నిర్వహించాము. మొట్టమొదటిసారిగా 2 సామూహిక ఔట్రీచ్ కార్యక్రమాలను నిర్వహించగా, 480 మంది సువార్తను విన్నారు. వెనుతిరిగిన రెండు కుటుంబాల వారు పునరుజ్జీవం చెంది, ఆరాధనకు తిరిగి వస్తున్నారు.

నిర్వహించబోతున్న విబిఎస్ కార్యక్రమాలు ఆశీర్వాదకరం అవుటకు. నూతన విశ్వాసులైన వీణరాణి, జస్విందర్ కౌర్‌లను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. విపరీతమైన షుగర్ వ్యాధి కారణం చేత కాలివేళ్ళను కోల్పోయి నడవలేకపోతున్న వీణా రాణి స్వస్థత కొరకు. దురాత్మ బారి నుండి కిర్నారాణి స్వస్థత కొరకు, తద్వారా ఆమె కుటుంబం అంతా క్రీస్తులో బలపడుటకు. దేశ్ రాజ్ కుటుంబంలో శాంతి నెలకొనుటకు.

## క్యాన్సర్ కణితి మాయమైంది

రాజస్థాన్‌లోని కేరళ మిషన్ ఫీల్డ్‌కు చెందిన కాంతి బాయ్ భగోర అనే సంచియా గ్రామస్థుడు 2016 నుండి మెడలో క్యాన్సర్ కణితితో బాధపడుతూ ఉండేవాడు. ఆ వ్యాధి నుండి స్వస్థత నిమిత్తం అతను తీసుకున్న అనేక చికిత్సలు ఫలించలేదు. అతడు తన సహోదరునితో అడపాదడపా సంఘ ఆరాధనకు వచ్చేవాడు. ఒకరోజు ఆరాధన అనంతరం విశ్వాసులు అందరూ అతని కణితిపై నూనెను పూసి , అతని గురించి తీవ్రంగా ప్రార్థించారు. దేవుడు వారి ప్రార్థనను అంగీకరించి అతడిని పూర్తిగా స్వస్థపరిచారు. ఇప్పుడు అతని కుటుంబం అంతా క్రీస్తు విశ్వాసులు అయ్యారు. హల్లెలూయ.

జూన్
6
సోమవారం

## పుట్టిన రోజు

ఉదీప్త కుమార్ బేగ్, శ్రీమతి శ్యామల షామిని మాథ్యూ, శ్రీమతి పుష్పం మహేంద్రన్, శ్రీమతి

# భటిండ

## ప్రతాప్ రహంగ్ & రష్మి బీదిలీప్ గింబల్

క్రీస్తును అంగీకరించిన 6 గురు. 880 మందికి కొత్తగా సువార్త. మల్కిత్ మద్యపాన బానిసత్వం నుండి విడుదల పొంది ఆరాధనకు క్రమంగా హాజరవుతున్నాడు. దురాత్మ బారి నుండి బగ్గా సింగ్‌కు విడుదల.

ఇటీవలే భర్తను కోల్పోయిన మన విశ్వాసి ల వ్‌ప్రీత్, తన విశ్వాసం కారణంగా శారీరక, మానసిక హింసను ఎదుర్కొంటున్న ఆమె ఆరాధనకు హాజరు కాలేక పోతున్నది, ఆమె ఆదరణ కొరకు. ఘర్షణల కారణంగా విడివిడిగా జీవిస్తున్న బల్జిత్ సింగ్, అతని భార్య ఐక్య పరచబడుటకు. దేవుడు, మాల్తి కౌర్‌ను బిడ్డలతో ఆశీర్వదించుటకు. మన నూతన విశ్వాసి మున్నా కుమార్ భార్యకు హెచ్ఐవి నుండి స్వస్థత కలుగుటకు.

# హర్యానా
# తోషం

## జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్

రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త, 200 మందికి క్రీస్తుని పరిచయం చేశాం. తోషంలో 5గురు, జింద్‌లో ఒక్కరు క్రీస్తును అంగీకరించారు. బల్యాస్‌లో నిర్వహించిన బహిరంగ అవుట్‌రీచ్ ద్వారా పరిచర్యకై నూతన పరిచయాలు ఏర్పడ్డాయి, అలాగే అక్కడి ప్రతికూల వాతావరణంలో నిర్వహించిన రాత్రి కూడికలలో 150 మంది హాజరయ్యి దైవ ఆశీర్వాదాలు పొందారు. నిర్వహించిన సండే స్కూల్ తరగతులలో - భోజ్ రాజ్, బర్సి, ధని మహూ గ్రామాల విశ్వాసుల పిల్లలు సువార్త, దైవ వాక్య జ్ఞానాన్ని పెంపొందించుకోగలిగారు.

దురాత్మశక్తుల హస్తాల నుండి కిరవార్ గ్రామస్థుల విడుదల కొరకు. ఓడ్ రాజపుత్, వాల్మీకి తెగల మధ్య పరిచర్యకై ద్వారాలు తెరవబడుటకు. మద్యపాన బానిసత్వం నుండి ధని మహు గ్రామ సీతారాం, భోజ్ రాజ్ గ్రామ కాలా, ఖనక్ గ్రామ సన్నీ తండ్రి గారు,బర్ధ గ్రామ ధూప్ సింగ్, ధంగ్ గ్రామ నసిబ్, ప్రేమ్ నగర్ గ్రామ బన్సిల విడుదల కొరకు. మూర్ఛ, బలహీన స్వరం, చెవిటితనం నుండి బల్యాస్ గ్రామ విజయ్ స్వస్థత కొరకు. ధూమపానం బానిసత్వం నుండి కవిత విడుదల పొందుటకు, మెరుగైన కంటి చూపు పొందుటకు. దురాత్మ బారి నుండి భోజరాజు గ్రామ రోహిత్, అంజలి విడుదల కొరకు- మూగతనం నుండి స్వస్థత చెందుటకు.

## జూన్ 7 మంగళవారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఎలిజబెత్ కరుణాకరన్, శ్రీమతి డైసీ ఇశ్రాయేల్ డానియేల్, మాణిక్యం, శ్రీమతి గమిత్ సారుబెన్ కమలేష్, ఆలిస్ షీబా

## రతియ

### కార్తికేయన్ & జయంతి

మూడు గ్రామాలకు కొత్తగా సువార్త. దాదాపుగా 100 మంది మొట్టమొదటిసారిగా సువార్త విన్నారు. మూడు కుటుంబాలకు చెందిన వారు క్రీస్తును అంగీకరించారు. దురాత్మ బారి నుండి సరోజ, ఆమె కుమార్తెకు విడుదల. వివాహమైన మూడు సంవత్సరాల తర్వాత జాహ్నీ, ఆర్తిలను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించారు.

జఖల్‌లో పరిచర్య వృద్ధి చెందుటకు. థైరాయిడ్ సమస్య నుండి సునీతా రాణి, నాన్సీలకు మూత్ర సంబంధిత వ్యాధి నుండి జగదీష్‌ల స్వస్థత కొరకు. ప్లేట్లెట్స్ తక్కువగా ఉన్న గర్భిణి ప్రియా గురుప్రీత్ కొరకు. యాక్సిడెంట్ కారణంగా కోమాలో ఉన్న ఇందిర్ కొరకు. దేవుడు మంజు రాణి, సోయజ్ రాణి, సుఖ్వీందర్, వీర్ పాల్ కౌర్‌లను బిడ్డలతో ఆశీర్వదించుటకు.

## పెహోవ

### భోర్సత్ బాబు భాయ్ & సరస్వతి బెన్

క్రీస్తును అంగీకరించిన 13 మంది. దేవుడు, వివాహమైన ఆరు సంవత్సరాల తర్వాత మనీషాను బిడ్డతో ఆశీర్వదించారు. సంవత్సరాలుగా థైరాయిడ్ సమస్య, ఒంటి వాపు, నొప్పులతో బాధపడుతున్న రజినీకి దైవ స్వస్థత. ఫిట్స్ నుండి సమీర్‌కు స్వస్థత. దురాత్మల బారి నుండి బతేరీ, కుషాల్‌లకు దైవిక విడుదల.

మన్స్, శివన్, ధరంపుర, పుద్రి గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. వెన్ను సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఖైతాల్ గ్రామ అన్‌మోల్‌కు, కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న ధరంపుర గ్రామ నీతూల స్వస్థత కొరకు.

## బర్వాల

### మింటూ కుంటుం & సుబ్ర భాగ్

రెండు గ్రామాలకు సువార్త, మొట్టమొదటి సారిగా 60 మంది సువార్త విన్నారు. 22 మంది విశ్వాసులు క్రీస్తు మందలో చేరారు. 4 కుటుంబాల వారు క్రమంగా ఆరాధనకు హాజరవుతున్నారు. మద్యపాన బానిసత్వం నుండి బర్వాల గ్రామ మహేంద్రకు దైవిక విడుదల.

సువార్తకు బహుగా స్పందిస్తున్న గైబీపూర్ గ్రామ చమర్‌లు. మన చర్చిల పెద్దలందరూ మద్యపానం- హుక్కా బానిసత్వాల నుండి విడుదల పొందుటకు. పక్షవాతం కారణంగా కాళ్లుచేతులు కదల్చలేకపోతున్న 9 నెలల లావొయ్ను, యాక్సిడెంట్ కారణంగా వెన్నెముక దెబ్బతిని మంచాన పడిన మన్ప్రీత్, శరీరమంతా స్పర్శ కోల్పోయిన రాజు, పక్షవాతానికి గురైన మన మాజీ సంఘ పెద్ద ఒమిరాన్ ల స్వస్థత కొరకు.

జూన్
8
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

జాన్ సుందర్ సింగ్, దీప్తిలాల్ మల్లి, శ్రీమతి తిలగవతి నాగరాజన్, శ్రీమతి సౌందర్య రేఖా వ్యాసు బాబు

# ఉత్తరాఖండ్

## మల్దన్ చౌర్

### శిశుపాల్ & అనిత

క్రీస్తు అంగీకరించిన ఇద్దరు. మజీబీ సిక్కుల మధ్య పరిచర్యకై, దేవుడు నూతన పరిచయాలను కలిగించారు. దేవుడు మన విశ్వాసులకు మంచి ఫలసాయాన్ని ఇచ్చారు. బైక్ యాక్సిడెంట్ నుండి మన మిషనరీ కుటుంబానికి దైవ కాపుదల.

విరుమదరాలో ఆరాధనను క్రమంగా నిర్వహించుటకు. భోగ్‌పూర్, తరి గ్రామాలలో ప్రార్థనా బృందాలను ప్రారంభించగలగుటకు. మన విశ్వాసులు అందరూ తమ తమ గ్రామాలలో నిర్వహించు ఆత్మల రక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనుటకు. మానసికరుగ్మతల నుండి సచిన్, షింకు, బంతిల స్వస్థతల కొరకు.

## బజ్‌పూర్

### క్రిష్టియన్ ప్రకాష్ & సుమిత్ర బెన్

5 గ్రామాలకు కొత్తగా సువార్త, దాదాపు 350 మంది మొట్టమొదటిసారిగా సువార్త విన్నారు. వివిధ ప్రజా సమూహాలకు చెందిన 28 మంది క్రీస్తును అంగీకరించారు. యాక్సిడెంట్ నుండి రాకేష్‌కు దైవ కాపుదల. పక్షవాతం నుండి ఆదిత్యకు క్షయ నుండి అమన్‌లకు దైవ స్వస్థత.

జీసస్ ఫిల్మ్ చూసినవారందరూ దైవ ప్రేమతో స్పృశించబడుటకు. తలవాపుతో బాధపడుతున్న షిండోకౌర్, ఒళ్ళంత దురదతో బాధపడుతున్న తారాబాయి, హృద్రోగంతో బాధపడుతున్న సావిత్రి బెన్ స్వస్థత కొరకు.

# ఢిల్లీ

## పత్పార్ గంజ్

### పి జి క్రిస్టోఫర్ & మాబెల్

ఈస్టర్ దినాన క్రీస్తును అంగీకరించిన 9 మంది. రాత్రి కూడిక ద్వారా బల్వంత్ నగర్‌కు సువార్త. క్యాన్సర్ వ్యాధి సోకినా, దైవకృపతో జీవిస్తున్న గురుదీన్. మన చర్చి సమీపంలో ఘర్షణలు సంభవించినా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆరాధనలను నిర్వహించగలుగుతున్నాం.

క్రీస్తు విశ్వాసంలో ఎదుగుతున్న 45 మంది, వారు తమ విశ్వాసాన్ని త్వరలోనే బహిరంగపరచుటకు. దేవుడు- గౌరీ, లత, సుశీల, మంజు, ఆషా, సర్వేష్, జయులక్ష్మి, రుక్మిణిలను బిడ్డలతో ఆశీర్వదించుటకు. పక్షవాతం నుండి రాంకిషోర్, మహేంద్ర, దేవేందర్, దేవమణిలకు లివర్ సమస్య- కంటి సమస్య నుండి మన సువార్తికుడు ప్రేమ్ చంద్‌లు స్వస్థతలు పొందుటకు.

జూన్
9
గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి కోయిల్‌పుష్పం పాల్‌రాజ్, శ్రీమతి జోసిలా సుందరిబాయి బెన్హర్, శ్రీమతి సెల్వమ్మాళ్ సెల్వరాజ్, శ్రీమతి సాగరిక ప్రధాన్ పరిచ్ఛా

# రాజస్థాన్

## రాజస్థాన్ రీజియన్

### అమిర్ కాంత్ దిగల్ & నిరోల

క్రీస్తును అంగీకరించిన 22మంది. 8 గ్రామాలకు కొత్తగా సువార్త. మొట్టమొదటిసారిగా సువార్త విన్న 1,231 మంది. వివాహమైన 12 సంవత్సరాల తర్వాత దేవుడు, పవోట ఫీల్డ్‌కు చెందిన సుమిత్రను బిడ్డతో ఆశీర్వదించారు. వివాహమైన 10 సంవత్సరాల తర్వాత తపుకారా ఫీల్డ్‌కు చెందిన సప్న గర్భం దాల్చింది. గంగానగర్ జిల్లా పొలిమేర ప్రాంతాలలో పరిచర్య చేయుటకు, సైన్యం వారు అనుమతి ఇచ్చారు.

రాజస్థాన్‌లోని అనేక నూతన తెగల మధ్య జరుగుతున్న పరిచర్యలో పురోగతి కలుగుటకు. ఆల్వార్ జిల్లాలోని కైతాల్ ఫీల్డ్‌లోని నత్ తెగ వారు ఉజ్జీవం చెందుటకు. అనూప్‌ఘు-ర్, సంగారియ, శ్రీ గంగానగర్, తపుకార గ్రామాలలో చర్చిలను నిర్మించుటకు స్థలాల అవసరత.

## శ్రీ గంగానగర్

### బోదర్ అమృత్ భాయ్ & సువేరా మార్త

13 నూతన గ్రామాలకు క్రీస్తును కొత్తగా పరిచయం చేశాము. 4 గురు క్రీస్తు మందలో చేరారు. బైబిల్‌లోని ఫిలిప్ వలె రేణుక గ్రామ రాజ్‌కుమార్, పోర్కా రామ్‌ను క్రీస్తు చెంతకు నడిపించారు, దగ్గరలో ఎటువంటి పాస్టర్లు లేకపోయినా పోర్కారామ్ తనకు తానుగా విశ్వాసంలో ఎదుగుతున్నాడు.

హనుమాన్, జగదీష్ కుటుంబాల వారు తమ విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగపరచుటకు. మన పరిచర్యకు అనేక ఆటంకాలు కలిగిస్తున్న మద్యపానియైన మన్జీత్ రక్షణ కొరకు.

## ఖాజూవాలా

### వి. కుమార్ & పాట్రీషియ, తమిళ సెల్వి

5 గ్రామాలకు సువార్త, 60 మంది సువార్త విన్నారు. మన మిషనరీ ఇంటివద్ద ఆరాధన ప్రారంభించాము. మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన రోషన్ సింగ్, బోలాసింగ్‌లు అత్యాసక్తితో మన మిషనరీల పరిచర్యలో భాగస్వామ్యం అవుతూ, చుట్టుపక్కల ఉన్న తమ స్నేహితులు, బంధువుల వద్దకు సువార్తికులను తీసుకు వెళుతున్నారు.

దేవుడు ఖాజువాలా ఫీల్డును సువార్తకై తెరచుటకు. జోగిందర్ సింగ్, అతని కుటుంబ రక్షణార్థం. ఫిట్స్, దురాత్మ బారి నుండి రీనా విడుదల కొరకు. టీవిఎస్ కంపెనీలో పని చేసే జీతు, బల్జీందర్, ఖాన్, సందీప్‌లు మన మిషనరీలు కొత్త ప్రదేశంలో స్థిరపడుటలో ఎంతో సహాయం చేశారు, వారందరి రక్షణార్థం.

జూన్ 10 శుక్రవారం

**పుట్టిన రోజు**

ఐ.ఎన్. పాల్ రవిరాజ్, థామస్, నాగరాజన్, శ్రీమతి రాజేశ్వరి ప్రధాన్ శంభునాథ్, శ్రీమతి నేత్రావతి ముత్తుకుమార్, శ్రీమతి పాలిన్ మేరి భూపతి

# అజిత్‌ఫుర్

## జయ్‌వీర్ సింగ్ & దేవి రాణి

రెండు గ్రామాలకు కొత్తగా సువార్త, మొట్ట మొదటసారిగా 200 మంది సువార్త విన్నారు. 4 గురు విశ్వాసులు 40 రోజుల ఉపవాస ప్రార్థనను చేయగలిగారు. దురాత్మ బారి నుండి, దాని తాలూకా భయం నుండి సంజ-య్‌కు దైవిక విడుదల.

ఆస్తమా నుండి అనితకు, పైనుండి పడిపోయి నడవలేకపోతున్న దేవికి, తీవ్ర దగ్గు జల ుబుతో 9 సంవత్సరాలుగా బాధపడుతున్న లోకేష్‌కు దైవిక స్వస్థతలు. ప్రియాంక- నానక్ కుటుంబంలో శాంతి సమాధానాలు నెల కొనుటకు.

# ఉత్తర ప్రదేశ్

# హసేరన్

## రాజన్ & జెబమలర్

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. భత్‌పుర గ్రామంలో నిర్వహించిన రాత్రి కూడికకు మన విశ్వాసుల బంధువులు హాజరయ్యారు, క్రీస్తును అంగీకరించడం మొదలుపెట్టారు. బెహ్లాల్‌పూర్ గ్రామ దేవేంద్ జీవనోపాధి నిమిత్తం ఢిల్లీకి వెళ్లి కనపడకుండా పోయాడు, ప్రార్థనలు, దైవ కృప చేత క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చాడు.

మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన లజౌరి గ్రామ రాణి, అలీగంజ్‌కి చెందిన రమాలకు తరచుగా గర్భస్రావాలు అవుతున్నాయి, దేవుడు వీరికి బిడ్డలను అనుగ్రహించుటకు, వారి రక్షణార్థం ప్రార్థించండి. విధవరాలైన తల్లితో పేదరికంలో జీవిస్తున్న పృథ్వి దర్వాజా గ్రామ రింకీ అనే యవ్వన విశ్వాసి వివాహార్థం. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు సిద్ధపడుతున్న అలీగంజ్ గ్రామ శోభిత్- విశ్వాసంలో స్థిరంగా నిలబడి, దేవునియందు మాత్రమే తన విశ్వాసాన్ని ఉంచుటకు. దురాత్మల బారి నుండి- అలీగంజ్ గ్రామ నీలమ్, ఆమె కుటుంబం, బత్‌పుర గ్రామ మాణిక్‌చంద్ కుటుంబం, కంపెలీ గ్రామ ఊర్మిళ కుటుంబం, ఫతేపూర్ గ్రామ ప్రతాప్ కుటుంబం విడుదల పొందుటకు. యవ్వనస్తులైన- సప్న, సుఖ్‌దేవి, రాజ్‌వీర్, బబులీ, నీతేష్,రాణిలు విబిఎస్ శిక్షణ తీసుకుని, చక్కగా పరిచర్య చేయుటకు. మన విశ్వాసమైన సునీతను 1.5 సంవత్సరాల బిడ్డను విడిచి వెళ్ళిన ఆమె భర్త కుల్దీప్, వారిరువురూ ఐక్య పరచబడి, కుటుంబంగా మన ఆరాధనకు హాజరు అవుటకు.

**జూన్ 11 శనివారం**

# భర్తాన

## సురేష్ మాల్టో ప్రేమలత

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. మేహన సంఘ చర్చి నిర్మాణం పూర్తి, దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. మెడలో ఉన్న కణితి నుండి ముర్చ గ్రామ నజరీన్‌కు, గర్భాశయ వాపు నుండి కక్లాపూర్ గ్రామ లక్ష్మిలకు దైవ స్వస్థత. చనిపోయిన సంజు యొక్క మేక, ప్రార్థన ద్వారా తిరిగి బ్రతికింది.

నూతన విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. ఎటువంటి అవరోధాలు ఎదురుకాకుండా మతి రాంపూర్ చర్చి నిర్మాణం తిరిగి ప్రారంభం అవుటకు. మన సువార్తికులు– విజయ్ కుమార్, రాకేష్, మన విశ్వాసి విజయ్ సింగ్‌లపై మోపబడిన అబద్ధ కేసు కొట్టి వేయబడుటకు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న మోర్చా చర్చి పైకప్పు, ఎదుగుతున్న సంఘానికి తగ్గట్లుగా పెద్ద చర్చిని నిర్మించగల గుటకు. వెనుతిరుగుతున్న సరయ్యు గ్రామ అభిషేక్ పునరుజ్జీవం కొరకు. వైశాలి గ్రామ ఐదు సంవత్సరాల రిషవ్‌కు మాటలు వచ్చుటకు. కమల్ కిషోర్, సునీత కుటుంబాలలో శాంతి నెలకొనేందుకు. నంగ్ల, సుందర్, హాలుక్‌పుర, అసత్‌పుర, తీర్‌కి మద–య్యాలో ఉన్న సువార్త వ్యతిరేకుల భయాన్ని వీడి, మెలెక్ సంఘస్థులు ఆరాధనకు క్రమంగా వచ్చుటకు.

# సికంద్రా

## పొన్ను స్వామి చిత్ర

కచ్చి మహాతోలిలో క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. 4 గ్రామాలకు సువార్త. గుర్దహి-మ-హా సత్సంగ్ కార్యక్రమంలో 150 మంది పాల్గొన్నారు. పుఖ్రాయన్, రణియ, సికంద్రా గ్రామ యవ్వనస్థులకై రణియాలో నిర్వహించిన క్షేత్ర స్థాయి శిక్షణా కార్యక్రమంలో 65 మంది పాల్గొన్నారు. సికింద్రాలోని నత్ తెగ వారి కొరకు, వారం రోజుల పాటు 'టెంటు పరిచర్య' ను నిరంతరం కొనసాగించాం.

నిట్టరాలో చర్చి నిర్మాణార్థం స్థలం అవసరత. కిడ్నీ క్యాన్సర్‌తో బాధపడుతున్న ప్రమోద్, నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న ఉమాశంకర్‌ల స్వస్థతల కొరకు. వర్గ విభేదాల కారణంగా ఇబ్బందులకు గురిఅవుతున్న కంకరియా సంఘం, విశ్వాసులు అందరినీ ఒక చోటకు చేర్చుటం జటిలం అవుతూ ఉన్నది.

**జూన్ 12 ఆదివారం**

### పుట్టిన రోజు

బి. మోంగ్వాయ్ ఫోం, శ్రీమతి ప్రిన్సీ శ్యాంపాల్,
వసావ థామస్‌భాయ్ గులబ్బాయ్,
శ్రీమతి మధుస్మిత పాణి, అజిత్ పాండ్యన్

# కాన్పూర్ రీజియన్

## శ్రీనివాసన్ & షీబ

క్రీస్తు చెంతకు చేరిన 72 మంది. 53 గ్రామాలకు క్రొత్తగా సువార్త. 5 ప్రదేశాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించాము. ఝునిఝక్ ప్రాంతంలో నిర్వహించిన క్షేత్రస్థాయి యవ్వనస్థుల శిక్షణా కార్యక్రమానికి 45 మంది యవ్వనస్థులు పాల్గొన్నారు. 'బస్తీ'లో క్షేత్రస్థాయి సాధారణ నాయకులకు- ఆత్మల రక్షణ మరియు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాం.

మాత్రంపూర్ గ్రామంలో చర్చి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. మన స్థానిక సువార్తికులను బెదిరిస్తున్న- జస్వంత్, దేవానంద్, గోరేలాల్, నరేందర్, ఫఫుండ్ అనే కతియార్ గ్రామస్థుల మారుమనస్సు కొరకు. ప్రసవం అనంతరం ఇన్ఫెక్షన్ రావడంతో రెండవసారి ఆపరేషన్ చేయించుకున్న మన బస్తీ మిషనరీ లంచింగ్ భార్య పుంసోన్చిన్, దానితో మొదటిసారి ఆపరేషన్ చేయించుకున్న ప్రాంతంలో విపరీతమైన మంట కలుగుతూ ఉన్నది.

# మధ్యప్రదేశ్

# పల్

## మహేంద్రన్ & పుష్పం

ప్రత్యేక కుటుంబ కూడికలో పాల్గొన్న 35 కుటుంబాలు. అనేక అవాంతరాలు అనంతరం బలోన, నంగరధన్ గ్రామాలలో తిరిగి ప్రారంభమైన ఆదివారపు ఆరాధనలు. నిరక్షరాస్యురాలు, మధ్య వయస్కురాలు అయిన మీరా ఒక సంవత్సర బాలుడిపై తన చేతిని ఉంచి ప్రార్థించగా, దేవుడు ఆ బాలుని జ్వరం నుండి స్వస్థపరిచారు. 3 సంవత్సరాల సామ్‌కు నడక రావడంలో దైవ కృప. మద్యపాన బానిసత్వం నుండి రేష్మాకు విడుదల.

కాలాటెక్ గ్రామ విశ్వాసులు ఆసక్తితో ఆరాధనకు వచ్చుటకు. గోవింద్, రేష్మల రక్షణార్థం. దేవుడు, పింటూ- సునీతలకు బిడ్డలను అనుగ్రహించుటకు. శరీరమంతా సెగ గడ్డలతో బాధపడుతున్న రితీష్. గతంలో మూడుసార్లు మృత శిశువులను కన్న రాధకు ఈసారి క్షేమకర ప్రసవం జరుగుటకు.

## అద్భుత స్వస్థత ఇచ్చిన క్రీస్తు హస్తం

పంజాబ్‌లోని బటాల మిషన్ ఫీల్డ్‌లోని దివానీవాలా సంఘానికి చెందిన మన విశ్వాసి విక్కీకి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. కొంతకాలం తర్వాత అతనికి క్యాన్సర్ సోకిందని తెలియవచ్చింది. దానితో కలత చెందిన అతని కుటుంబమంతా మన ప్రార్థనా సహకారాన్ని కోరింది. సంఘమంతా ఎంతో భారంగా ప్రార్థించింది. వారితోపాటు విక్కీ కూడా దైవిక స్పర్శ కొరకు దీనంగా ప్రార్థించాడు. ఒక వారం అనంతరం చికిత్స నిమిత్తం హాస్పిటల్ వెళ్లిన వారికి, విక్కీ శరీరంలో క్యాన్సర్ ఛాయలు మాయమయ్యాయని డాక్టర్లు తెలియజేశారు. దేవునికి మహిమ కలుగును గాక!

జూన్
13
సోమవారం

**పుట్టిన రోజు**

గడ్డం శ్రీనివాసరావు, శ్రీమతి సాగరిక మోహినిమల

బీరో, శ్రీమతి బెజరాణి జాన్సన్ శంకర్

# ధర్

## కరుణాకర్ గర్గా & గీతాంజలి

మలీపూర్ గ్రామంలో నిర్వహించిన భజన కార్యక్రమానికి అనేకమంది కొత్త వారు హాజరయ్యారు. సీతాపథ్ గ్రామానికి సువార్త అందించాం. కల్పద, పతదే గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్యను నిర్వహించగా, అనేకమంది సువార్తకు స్పందించారు.

సువార్త ప్రచురణకు కఠిన ప్రాంతమైన మనవరనేర్, ఈ ప్రాంతం సువార్తకై తెరవ బడుటకు. గుట్కా ప్రాంతంలో మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన వారి రక్షణార్థం. ఆత్మల రక్షణా కార్యక్రమంలో సంఘ నాయకులు అందరూ పాల్గొనుటకు. మన ఫీల్డులలో ఉన్న యవ్వనస్థుల అందరి స్థిర విశ్వాసం కొరకు. దురాత్మ బారి నుండి దుర్గాభాయ్ విడుదల కొరకు.

# నేపానగర్

## జుబరాజు బర్దన్ & షీబ జాస్మిన్

11 గ్రామాలకు క్రొత్తగా సువార్త. ప్రత్యేక కూడికలకు హాజరైన 80 మంది విశ్వాసులు దైవ ఆశీర్వాదాలు పొందారు. దేవుడు మన విశ్వాసులకు మంచి శీతాకాల ఫలసాయాన్ని ఇచ్చారు. రెండు సంవత్సరాలుగా తప్పుడు అభియోగాలతో కేసులను ఎదుర్కొంటున్న బమ్లాఫట్ గ్రామ దినేష్, జహాగీలు ప్రార్థన ద్వారా విముక్తులు అయ్యారు.

సువార్త విన్న వారందరూ క్రీస్తే నిజమైన దేవుడు, తమ ప్రభువు అని అంగీకరించుటకు. ఛాతీ నొప్పి, మానసిక ఒత్తిడితో బాధపడుతున్న 65 సంవత్సరాల నూతన విశ్వాసి ధులీమాయి కొరకు. తన భార్యను శారీరకంగా మానసికంగా హింసిస్తున్న జై రామ్ మారుమనస్సు కొరకు. 9 నెలల వయసున్న మనవడిని కోల్పోయిన రాంలాల్ ఆదరణ కొరకు.

# నివాలి

## చెన్న మల్లప్ప & రూప

క్రీస్తును అంగీకరించిన 7 గురు. 7 గ్రామాలకు కొత్తగా సువార్త. 257 మందికి క్రీస్తుని పరిచయం చేయగలిగాం. 2 ప్రాంతాలలో సామూహిక ఔట్రీచ్ కార్యక్రమాలను నిర్వహించాం. 'బాలాసముద్' లో 67 మంది నూతన విశ్వాసులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాం.

చతాలి గ్రామంలో చర్చిని నిర్మించుటకు స్థలం అవసరత. గొలియాపానీ చర్చి నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు. టిబి నుండి శోభిభా-య్ స్వస్థత కొరకు. దురాత్మల బారి నుండి కవితా భాయ్ విడుదల కొరకు. మన విశ్వాసుల బంధుమిత్రులకు వరకూ సామూహిక అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించగలగుటకు.

జూన్
14
మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి జోత్స్నరాణి జెరుల్ పాణి,
శ్రీమతి లాల్‌మణి దిగల్

## బీహార్
## అరారియ

### యం. ఆనందన్ & నిషా

ఫిల్మ్ కార్యక్రమాల ద్వారా రెండు గ్రామాలకు సువార్త. మన విశ్వాసులు ప్రార్థించగా బైజ్నాథ్ పూర్ గ్రామ రాజన్ దేవికి రక్త వాంతుల నుండి దైవిక స్వస్థత. తీవ్ర వర్షాల వలన ఇల్ల కుప్పకూలి పోయిన ప్రమాదం నుండి మన విశ్వాసులు రమేష్ రిషి దేవ్, సల్దేవ్ రిషిదేవ్ లకు దైవ కాపుదల.

ముసహర్ మండల్‌లోని విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. దొంగిలించబడిన పాశ్వాన్ బైకు తిరిగి దొరుకుటకు. క్రీస్తులోని విశ్వాసం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రవీందర్ మండల్, అతని భార్య కుటుంబ మారుమనస్సు కొరకు.

## జార్ఖండ్
## తెలో

### పాల్ రాజ్ పి & జెబ జ్యోతి

క్రీస్తును అంగీకరించిన 44 మంది. కర్గావ, కిందువా చర్చిలను దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది. విషసర్పం కాటు నుండి బాఘ్‌మండి గ్రామ రెజీనా హన్సడక్ కు తోటి విశ్వాసుల ప్రార్థన ద్వారా దైవ స్వస్థత. గత మూడు నెలలుగా నడవలేకపోతున్న 6ఏళ్ళ సోనాముని మరాండీకి దైవ స్వస్థత.

తాలిహరి, బస్కో, కిందువా, బస్నియా, తారాపూర్‌లలోని నూతన విశ్వాసులు అనుదినం దేవునిలో ఎదుగుటకు. బిషన్ పూర్ చర్చి ప్లాస్టరింగ్ పని త్వరగా పూర్తి అవుటకు. మన చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లోని పిల్లల శారీరక, ఆత్మీయ ఎదుగుదల కొరకు. పక్షవాతంతో మంచాన పడి ఉన్న 6 ఏళ్ళ రోజ్ మీలా ముర్ము ,7 ఏళ్ళ హాబెల్ ముర్ముల స్వస్థతల కొరకు. పైలేరియాతో బాధపడుతున్న రూబన్ మారండి, టిబితో బాధపడుతున్న లూకాస్ బస్కేల స్వస్థతల కొరకు.

## ప్రార్థన వినపడింది, చెవిలోని వింత ధ్వనులు ఆగిపోయాయి.

మహారాష్ట్రలోని మందన ఫీల్డ్‌కు చెందిన మన విశ్వాసి బంధువైన కాళీబాయికి చెవి పోటు రావడంతో, ఆమె స్థానిక మంత్రగాడిని సంప్రదించింది. అతడు ఏవో మంత్రాలు చదివి ఆమె చెవిలో ఊదాడు. ఆ తరువాత నుండి ఆమెకు తన చెవిలో నిరంతరం వింత శబ్దాలు వినబడుతూ ఉంటాయి. దానితో ఆమె ఎంతో చిరాకు చెందుతూ ఏ పని చేయలేకపోయేది నిద్ర పోలేకపోయేది. కనీసం తిండి తినడంపై కూడా శ్రద్ధ చూపలేకపోయేది. దానితో కాళీబాయిని ప్రార్థన నిమిత్తం మన ఆరాధన తీసుకువచ్చారు. ఎప్పుడైతే ప్రార్థన మొదలై, ఆమెకు విని పడిందో అప్పుడు ఆమె చెవిలో ఆ వింత సంగీతం ఆగిపోయింది. ఇప్పుడు ఆమె ఎంతో ప్రశాంతంగా తన పనులు తాను చేసుకుంటూ, ఆహారం తింటూ, తన పని తాను చేసుకోగలుగుతుంది. దేవునికి స్తోత్రం.

## జూన్ 15 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

శ్రీమతి ఇనాస్ లైన్ చంద్రన్, శ్రీమతి బేబి సెలీనా అరుల్‌రాజ్, శ్రీమతి పునీత మణిరాజ్, అరులానందం వెంకటేశన్, శ్రీమతి లతా ఐజక్ ధనసింగ్, శ్రీమతి మరియల్ కుమార్‌వెల్, శ్రీమతి అల్బి ఇవాంజలిన్ హారిస్, పొన్నుసామి, డేవిడ్, దేబదత్త లిమ్మ, హోసెన్ జెరాయ్, క్షిరోద్ ప్రతాప్ డోంగ్రి

## బర్‌హర్వ

### క్రిషన్ కుమార్ & శాంతి లాల్

ఆరాధనకు క్రమంగా హాజరవుతున్న ఏడుగురు. ఘర్షణలు ఏర్పడి -మన విశ్వాసులు, మిషనరీలు, సువార్తికులు 32 రోజులపాటు జైలులో ఉండటానికి కారణమైన సోనాజోడి గ్రామం, మూడు సంవత్సరాల తర్వాత మరొకసారి పరిచర్యకై తెరుచుకున్నది. మొలల వ్యాధి నుండి పార్వతి దేవికి స్వస్థత. జీవనోపాధికై వలస వెళ్లి, క్రీస్తు గురించి సాక్ష్యమిస్తూ క్షేమంగా ఇంటికి చేరిన బచ్చన్ దేవి, ఆమె కుమార్తె.

ఆరాధనకు క్రమంగా హాజరవుతూ, క్రీస్తులోని విశ్వాసాన్ని ఇంకా బహిరంగపరచని 10 మంది ఔత్సాహిక విశ్వాసుల కొరకు. 11 మంది నూతన విశ్వాసులు విశ్వాసం స్థిరంగా ఉండుటకు. మన విశ్వాసులు అందరూ అనేకమైన హింసలు ప్రతికూలతలలో సైతం క్రీస్తులో స్థిరంగా నిలబడే విశ్వాసాన్ని కలిగి ఉండుటకు. వెన్నెముక సమస్యతో బాధపడుతున్న ముకుల్ సాహా, మానసికరుగ్మతలతో బాధపడుతున్న సుధీర్ రవిదాస్, అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యాధర్ చాందల స్వస్థతల కొరకు.

## మండ్రో

### మిర్జియో & సెలీనా హన్సడ

ఫిట్స్ నుండి మారంగ్‌కు, టిబి నుండి గంగ్రీ గ్రామ థామస్ తుడుకు, పక్షవాతం నుండి బరేది గ్రామ ప్రియా హేమ్‌బ్రోమ్‌కు, అంధత్వం నుండి జోబో గ్రామ మారంగ్ మాయికి, మానసిక రుగ్మత నుండి మిర్రా గ్రామ బసంతి ముర్ముకు దైవిక స్వస్థతలు. వెనుతిరిగిన విశ్వాసుల కుటుంబాల పునరుజ్జీవం కొరకు.

విశ్వాసుల అందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు. శరీర వాపు, నొప్పులతో బాధపడుతున్న మన సంఘ పెద్ద దుమారియాకు, మానసిక ఒత్తిడిలో ఉన్న దుంగ్రి తోల గ్రామ తిమోతి కిస్కుల స్వస్థతల కొరకు. బసహ, హరి యాల గ్రామాలలో చర్చిల నిర్మాణార్థం స్థలాల అవసరత. యవ్వన విశ్వాసులు మంచి సాక్ష్య జీవితం కలిగి జీవించుటకు.

### బలమైన విశ్వాసం

జార్ఖండ్‌లోని మండ్రో మిషన్ ఫీల్డ్‌లోని మేఫీు గ్రామంలో ఎస్తేరు ముర్ము అనే విశ్వాసి నివసిస్తూ ఉంది. ఒక రోజు ఆమె తన అవును పాకలోకి తీసుకు వెళ్తూ ఉండగా, పొరపాటున పాక బొంగు ఒకటి ఆమె కుడికి గట్టిగా తగిలింది. కంటి నుండి రక్తం కారుతున్న ఆమెను చికిత్స నిమిత్తం భగల్పూర్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. అంతకు ఒక వారం ముందు, ఆమె కుమార్తె సైకిల్‌పై స్కూల్‌కి వెళ్తూ ఉండగా బ్రిడ్జిపై నుండి జారి కింద పడిపోయింది. యేసుక్రీస్తు నందలి విశ్వాసం వల్లనే ఇవన్నీ జరుగుతున్నాయని అనేక మంది అవిశ్వాసులు ఆమెను తూలనాడారు. అయినా ఆమె అవిశ్వాసానికి, నిరాశకు తావీయక క్రీస్తు విశ్వాసంలో స్థిరంగా నిలబడింది. దేవుని కృపను బట్టి ప్రస్తుతం అంతా సజావుగానే ఉన్నది. దేవునికి స్తోత్రం.

జూన్
16
గురువారం

**పుట్టిన రోజు**

జాన్సన్ శంకర్, శ్రీమతి సుశీల విజయ్‌కుమార్, బినిత్ ప్రసాద్ బర్ధన్, ఏలియా చంద్రన్

# సంతాల్ శిష్యత్వ పరిచర్య

## సుధాహరన్ & ఫ్లోరెన్స్

బెల్దిహ ఫీల్డ్‌లోని 3 ప్రాంతాలకు సువార్త అందించాం. ధందామియు ఫీల్డులోని మూడు ప్రాంతాలలో, బైబిల్ పఠన బృంద నాయకుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాం. సంతాలీ భాషలో, సంతాల్ వయోజనుల విద్యా కార్యక్రమాన్ని మొదలు పెట్టాం. చోటాఘఘరి ఎల్‌టిఐలో 55 మంది సంతాలీలు వయోజన విద్యా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారు.

ఛోటా గర్హి ఎల్‌టిఐలో వయోజన విద్యా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నవారు, సంతాలీ బైబిల్‌ను ప్రతి దినం స్వయంగా చదువుకుని, ఆత్మీయ అభివృద్ధి చెందుటకు. బైబిల్ పఠన నాయకుల శిక్షణ తీసుకున్న రెండు రోజులకే ఒక బైబిల్ పఠన బృందాన్ని ప్రారంభించిన మేరి, దేవుడు ఆమె ప్రయాసను ఆశీర్వదించుటకు. సావిత్రి ముర్ము,రెజీనా మరాండీ అనే ఇద్దరు బాలికల రక్షణార్థం.

# రాంఘర్

## తిమోతి సెంథిల్ & ముత్తు సెల్వి

క్రీస్తును అంగీకరించిన 22 మంది. 16 గ్రామాలకు కొత్తగా సువార్త. 'బొక్క పాస్టరేట్' లో వెనుతిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం. ఆదివారపు ఆరాధనలకు హాజరైన తర్వాత అనేక మందిలో దూరమైన దురాత్మల భయం.

క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరచడానికి సిద్ధపడుతున్న- డోల, బల్వ విశ్వాసుల కొరకు. గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసిస్తున్న విశ్వాసుల పిల్లలు పరిశుద్ధ జీవితాలు జీవించగలగుటకు. అవిశ్వాసులతో వివాహమైన తర్వాత, విశ్వాసంలో వెనుతిరుగుతున్న విశ్వాసుల కొరకు.

# జైపూర్

## అశోక్ నాయక్ & సురభి

మొట్టమొదటిసారిగా సువార్తను విన్న 100 మంది. క్రీస్తును అంగీకరించిన 12 మంది. తీవ్ర ఎండల నుండి మన మిషనరీలు, సువార్తికులు, విశ్వాసుల కాపుదల కొరకు.

నూతన విశ్వాసులు క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు. రాజన్ బారా కుటుంబ రక్షణార్థం. బడామౌది గ్రామంలో ఆరాధనకు తగిన స్థలం అవసరత. నందిజమ్మ కుటుంబ ఆత్మీయ ఎదుగుదల కొరకు.

**జూన్ 17 శుక్రవారం**

## పుట్టిన రోజు

ఎడ్విన్ సెల్వరాజ్, రాజదురై, కవిత

## రాణేశ్వర్

### తంగ్ జౌ, ఉపదేష్ కుమార్

23 గ్రామాలకు క్రొత్తగా సువార్త. 3 గ్రామాలలో ఫిల్మ్ కార్యక్రమాలు నిర్వహించగా, 45 మంది వీక్షించారు. క్రీస్తును అంగీకరిస్తున్నామని మూడు కుటుంబాల వారు బహిరంగపరిచారు. మరొక రెండు కుటుంబాల వారు తమ విశ్వాసాన్ని బహిరంగ పరచడానికి సిద్ధపడుతున్నారు.

మానసికరుగ్మత నుండి లుఖీ మరాండీకి, ఫిట్స్ నుండి -సంజెత్ తుడు, జియోముని ముర్మూ, బాబు సోల్ మరాండీలకు; టీబీ నుండి పులీస్ మరాండీకు, కిడ్నీ సమస్య నుండి చుంకీ బస్కీల స్వస్థతల కొరకు. దేవుడు- బసంతి సోరెన్, సంగీత హన్సడక్, జోసఫ్ హన్సడక్, దేవదాస్ తుడు, శాంతి మరాండి, మంత్రి మరాండీలను బిడ్డలతో ఆశీర్వదించుటకు.

## పశ్చిమ బెంగాల్

## ఇతహార్

### అస్తబన్ ఆదిత్య కుమార్ & లిమ్మా మానినీ బేబర్త

క్రీస్తును అంగీకరించిన 36 మంది. 150 మందికి సువార్త. ఎన్ఐఎమ్‌లో శిక్షణానంతరం, ఒక మిషనరీ కుటుంబం ఈ ఫీల్డ్ పరిచర్యకై నియమించబడ్డారు.

ప్రార్థనా బృందాలన్నీ క్రమంగా కూడుకొనుటకు.

విశ్వాసులు అందరూ క్రీస్తులో స్థిరంగా నిలబడి, ఆత్మల రక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనటకు. కదంబాడి గ్రామ- శైలజా ముర్మ్, తలముర్మ్, మిరి బస్కిసునీల్ బెస్రా, గుబిన్ కిస్కు, మారన్ హన్సడ, ముని సోరెన్, అల్తాపూర్ గ్రామ- సునీల్ ముర్మ్, సుశ్మాంతో ముర్మ్, సోనాతి ముర్మ్ కుటుంబాల రక్షణార్థం.

## దైవ రాజ్యాన్ని వెతకడం చేత వచ్చే ఆశీర్వాదం

మధ్యప్రదేశ్‌లోని దబ్రా మిషను ఫీల్డ్‌కు చెందిన మన మిషనరీ సతి కాంత్ పరిచ్ఛ కుమార్తె సోఫియా గ్రేస్ తీవ్రమైన ఎండలు, అనారోగ్యంతో ఎంతో రక్తాన్ని కోల్పోయింది. స్థానిక డాక్టర్లు ఆమెకు రక్తాన్ని ఎక్కించాలని తెలియజేశారు. దానితో వారు చికిత్స నిమిత్తం ఝాన్సీ వెళ్లాలి అనుకున్నారు. అయితే, ఆ మరుసటి రోజు 2 గ్రామాలలో గుడ్ ఫ్రైడే ఆరాధన ప్రణాళిక చేయబడింది. ఆ కుటుంబం వారు చికిత్సకు ఆలస్యం అవుతుందనీ, తద్వారా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి అని తెలిసినా, బలవంతంగా ఆసుపత్రి పనిని వాయిదా వేసుకున్నారు. వారు తమ కుమార్తె నిమిత్తం కన్నీటితో ప్రార్థన చేసి, ఆ పాపను దేవుని సన్నిధిలో కూర్చుండబెట్టి, కొంత ఆహారం, పండ్లు ఆమెకు ఇచ్చి ఆ పాపను ఇంట్లోనే వదలి తాళాలు వేసి గుడ్ ఫ్రైడే ఆరాధన నిర్వహించడానికి వెళ్ళిపోయారు. వారు ఆ పాపను వదిలి వెళ్లేటప్పుడు ఆమె శరీరం కామెర్లు వచ్చిన వారి శరీరపు రంగులా తోచింది. తిరిగి వచ్చినప్పుడు ఆమె శరీరపు రంగు మామూలు స్థితికి చేరింది, ఆ పాప ఎంతో ఆరోగ్యంగా కనపడింది. దేవుడు, దైవ రాజ్య విస్తరణ పట్ల మన మిషనరీలు చూపిన ప్రాధాన్యతను బట్టి, వారి విశ్వాసాన్ని బట్టి ఆ పాపకు స్వస్థత అనుగ్రహించారు.

**జూన్ 18 శనివారం**

# పకువాహత్

## రామకృష్ణ ఏలియా & అంజలి

పది గ్రామాలకు మొట్టమొదటిసారిగా సువార్త. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. రవి కుటుంబం పునరుజ్జీవం, ఆరాధనకు క్రమంగా వస్తున్నారు. కచ్చా చర్చి నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన హెమ్రోమ్ కుటుంబం. కిడ్నాపర్ల బారి నుండి సొలోమోను తుడు అనే బాలునికి దైవ కాపుదల.

మాణిక్ పూర్ గ్రామ అవినాష్ మర్డి, సాల్బొని గ్రామ పాండు హస్డక్, రంగ్‌మతియ గ్రామ సిరన్ జిత్, పిఛరా గ్రామ నిమాయి కిస్కు, హూతత్వార గ్రామ కుండ మర్డి, కుచకందూర్ గ్రామ సొర్కార్ మరాండీ, హెలెన్ దంగా గ్రామ బుబ్రు హేమ్ బ్రోమ్, మత్తోల గ్రామ సకల్ తుడుల రక్షణార్థం. విశ్వాసంలో జారిపోతున్న చుక్రీ తుడు, గణేష్ ముర్ము, సిరంజీత్ సోరెన్, సునీల్ హస్డక్‌ల కొరకు. మద్యపాన బానిసత్వం నుండి సోనేష్ ముర్ము, బాబూలాల్ ముర్ము సంజ్లాయ్ కిస్కు, సోనా ముని బస్కివకీల్ హేమ్ బ్రోమ్, సుజాన్ హేమ్ బ్రోమ్, హూప్న సోరెన్, రబి తుడుల విడుదల కొరకు.

# తపన్

## ఆర్ కింగ్స్లి లివింగ్‌స్టన్ & డెల్ఫిన్

క్రీస్తును అంగీకరించిన 5 గురు. 5 గ్రామాలలో ఇంటింటా సువార్త అందించాం. 200 మందికి దైవ వాక్యాన్ని పంచాం. మూర్ఛ కారణంగా మూడు వారాల పాటు మంచాన పడి ఉన్న దెబో సోరెన్‌కు స్వస్థత.

నేహెంబ, నురుల్, బస్ పాద, నకదహర్, తౌశి, బోనహర్ మురారిపూర్ గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. సువార్తకు స్పందిస్తూ, క్రీస్తును అంగీకరించడానికి వెనకడుగు వేస్తున్నారు బోనహర్, తౌశి, నేహెంబ, తపన్ గ్రామాలకు చెందిన సునీల్ ముర్ము, జెత సోరెన్, పరిమళ్ సోరెన్, బబ్లూ సోరెన్, గుడ్నా సోరెన్, సుధీర్ సోరెన్ కుటుంబాల కొరకు. మన పరిచర్యను, విశ్వాసులను ఆటంక పరుస్తున్న నేహెంబ గ్రామ సరోదాని హస్డక్ రక్షణార్థం.

# జంబోని

## ఎఫ్రాయిం మల్లి & ప్రసంశిత

క్రీస్తును అంగీకరించిన 4 గురు. రెండు గ్రామాలకు కొత్తగా సువార్త. శబర్ తెగ వారు సువార్తకు స్పందిస్తున్నారు. రెండు ఆరాధనా బృందాల ప్రారంభం.

సబర్‌లెబ క్రీస్తుని బహిరంగంగా అంగీకరించుటకు. జంబోనీ ఫీల్డులో స్థానిక సువార్తికులు, వాలంటీర్ల అత్యవసర అవసరత. జీపు పరిచర్య ద్వారా అనేక తెగల వారికి సువార్త అందించగలగుటకు. పక్షవాతం నుండి జోనాసాలె గ్రామ ఖుదీరామ్ సేన్ స్వస్థత కొరకు.

జూన్
19
ఆదివారం

**పుట్టిన రోజు**

సెల్విన్ జేసుదాస్, శ్రీమతి జోతిలక్ష్మి ఇమ్మానుయేల్

## అసోం

### ఈశాన్య ప్రాంతం

**సిహెచ్ జాన్ & వేణి**

క్రీస్తును అంగీకరించిన 11 మంది. జినా మమోర, సోనాలిటకో గ్రామాల సువార్తకై ద్వారాలు తెరవబడ్డాయి. పోలీసుల విచారణను ధైర్యంగా ఎదుర్కొన్న మజూలి ఫీల్డ్ విశ్వాసులు. నూతన విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. జీవనోపాధి లేమి, మాదక ద్రవ్యాలు, మద్యపానం వంటి సమస్యలు ఈ ఫీల్డ్ నుండి తొలగిపోవుటకు. జినా మమోర, రిగ్బె, సోనాలిటాకో గ్రామస్థుల సామూహిక రక్షణార్థం. విశ్వాసంలో జారిపోతున్న విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. దేన్ సింగ్ కుమార్తె అద్భుత స్వస్థత కొరకు. అసోంలోని ప్రతి విశ్వాసి ప్రతి నెలా ఐదుగురి కొరకు ప్రార్థించి, వారిని క్రీస్తు చెంతకు చేర్చుటకు.

## ఛత్తీస్‌ఘడ్

### చెంప

**వినోద్ కుమార్ సింగ్ & ప్రవతి మణి**

అకుల -ప్రిస్కిల్లా దంపతుల కూడికకు హాజరైన 10 కుటుంబాలు. పొండి గ్రామంలో ఆదివారపు ఆరాధనకు తమ గృహాన్ని తెరిచిన గాయత్రి సాహూ కుటుంబం. చెవిటితనం నుండి కుసుమకు స్వస్థత. దురాత్మ బారి నుండి రాధిక, తోయాలకు దైవిక విడుదల. మూర్ఛవ్యాధి నుండి అయాన్ బంజారేకు, నోటి క్యాన్సర్ నుండి గంగాధర్‌కు స్వస్థతలు కలుగుటకు. ఎండ తీవ్రత నుండి మన మిషనరీ కుటుంబాల కాపుదల కొరకు.

## నీకు వ్యతిరేకంగా రూపింపబడిన ఏ ఆయుధమూ వర్ధిల్లదు!

రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీ గంగానగర్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన మన విశ్వాసి మక్కన్ సింగ్ సోదరుడైన మన్జీత్ సింగ్‌కు తమ గ్రామంలో జరుగుతున్న మన పరిచర్య పట్ల సుహృద్భావం లేదు. శ్రీ గంగానగర్ మిషన్ ఫీల్డ్ పాకిస్థాన్ - భారత దేశ సరిహద్దుల్లో ఉండటం వలన, అతను దురుద్దేశంతో మన పరిచర్యకి సంబంధించిన కొన్ని ఫోటోలను, వీడియోలను తీసి మిలటరీ అధికారులకు అందించాడు. ఆ తర్వాతి రోజు మన మిషనరీ ప్రార్థనా కార్యక్రమాలకై అక్కడి గ్రామానికి వెళ్లగా, మన్జీత్ మిలటరీ ఆఫీసర్లను అప్రమత్తం చేశాడు. వారు వచ్చి మన మిషనరీ ధృవ పత్రాలను, బైబిల్‌ను, ఆర్‌సిలను తనిఖీ చేసి, కాలి నడకన గ్రామ సర్పంచ్ వద్దకు తీసుకువెళ్లారు. మన మిషనరీ ఆ సమయాన్ని చక్కగా వినియోగించుకుని, మజీవాలాలో దేవుడు చేసిన అద్భుత కార్యాలు గురించి ఆ ఆఫీసర్లకు తెలియజేశాడు. ఆ తర్వాత ఆ అధికారులు తమ పై అధికారులకు ఫోన్ చేసి మన మిషనరీ గురించి అనుకూలంగా సమాచారం ఇచ్చారు. అంతే కాదు, వారు "మీరు ఇక్కడ చాలా మంచి పని చేస్తున్నారు, దీన్ని కొనసాగించండి" అని చెప్పి, ఇక్కడ ఎవరైనా మిమ్మల్ని ఇబ్బందిపెడితే మాకు తెలియజేయండి అని తమ ఫోన్ నెంబర్లను సైతం ఇచ్చారు. దేవునికి స్తోత్రం.

**జూన్ 20 సోమవారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి సెలీనా జాయ్సి జాన్, కార్తికేయన్, విజయకుమాని, బసవరాజ, భూపతి, కృష్ణకుమార్, లుంజలాల్ సోంగ్తట్

## లఖన్ పూర్

### అరుణ్ కుమార్ & సారధి

6 గ్రామాలకు చెందిన 250 మందికి సువార్త. 3 రోజుల పాటు నిర్వహించిన ప్రార్థనా కూడికలకు 400 మంది విశ్వాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమ ఖర్చులన్నీ స్థానిక విశ్వాసులే భరించారు. మూత్ర సంబంధిత వ్యాధి వలన ఏడేళ్ల ఆదర్శ్ అరపన్ శరీరమంతా ఉబ్బిపోతూ ఉండగా, చికిత్స ఖర్చులను అతని కుటుంబం భరించలేని పరిస్థితుల్లో విశ్వాసులు అందరు ప్రార్థించగా దైవకృపతో అతనికి ప్రభుత్వ పథకం పరిధిలో చికిత్స అందింది, ఆ బాలుడు స్వస్థత పొందాడు.

అన్ని గ్రామాలలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా సినిమా ప్రదర్శనలు ప్రణాళికబద్ధంగా జరుగుటకు. బాయిక్ జామ్ గ్రామంలో చర్చి నిర్మాణం త్వరగా ప్రారంభించుటకు, నిర్మాణ అవసరాల కొరకు. మన ఆరాధనకు హాజరవుతున్న మతిస్థిమితం లేని ఫన్వారి, పూల్మతిల స్వస్థత కొరకు. దొడ కేసర సంఘంలో జారిపోతున్న విశ్వాసుల పునరుజ్జీవం కొరకు.

# ఒడిస్సా

## రాయ్‌రంగ్ పూర్

### శామ్యూల్ & హవీల

క్రీస్తును అంగీకరించిన 6 గురు. దేవుడు, డోంగపానీ ప్రాంతాన్ని సువార్తకై తెరవగా, మంకల్ సమద్, సునీల్ కుండాకిల్, సంజయ్ పుర్తీలు సువార్తకు స్పందించారు. జారిపోయిన దోడ సహి విశ్వాసుల పునరుజ్జీవం. 3 సంవత్సరాలుగా ఊబకాయంతో బాధపడుతున్న రానో హేమ్‌బ్రోమ్‌కు, ఊబ కాళ్లతో బాధపడుతున్న రాజు బోద్రాలకు దైవ స్వస్థత.

త్రోటి గ్రామస్థుల ద్వారా మంచినీటి బావి వద్దకు సైతం రాకుండా నిషేధింపబడిన జోత్స్నా కాపుదల కొరకు. మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన సుదర్శన్, చందు మారండి కుటుంబాల రక్షణార్థం. మన పరిచర్యకు కొత్తగా పరిచయమై స్వస్థతను ఆశిస్తున్న వారు - ఛాతీ నొప్పితో బాధపడుతున్న జెమా పుర్తి, టిబితో బాధపడుతున్న బీర్‌సింగ్ బరి, క్యాన్సర్‌తో - కిడ్నీ సమస్యతో బాధపడుతున్న దునా నాయక్, మానసిక రుగ్మతతో బాధపడుతున్న గురుబా ముండాలు.

**జూన్**
**21**
**మంగళవారం**

## పుట్టిన రోజు

శ్రీమతి గెట్సియా పాల్‌రాజ్, జాన్ కుమార్,
శ్రీమతి సువేరా మార్తబహెన్ బోదర్

# దేన్కనాల్

## సంతు &మరాండి, సురేష్ &మాల్టో

క్రీస్తును అంగీకరించిన చులియ గ్రామానికి చెందిన 15 మంది. మన ఆరాధనకు కొత్తగా హాజరవుతున్న 2 కుటుంబాల వారు. మరణ శయ్యపై నుండి  కోటా సహి గ్రామ నూతన విశ్వాసి గోపాలి హెూన్ హగాకు, కామెర్ల నుండి ఝుంకి ముండాలకు దైవ స్వస్థత.

పలు వ్యతిరేకతల కారణంగా ఆగిపోయిన కోరాగడియ గ్రామ చర్చి నిర్మాణం పున ప్రారంభం అవుటకు. తోటి గ్రామస్థుల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటున్న బుడగడియ గ్రామ అమన్ సాన్య అనే నూతన విశ్వాసుల కుటుంబం కొరకు. టిబి నుండి బిజయ్ చత్తర్‌కు, పక్షవాతం నుండి గంగ హేమ్ బ్రోమ్‌కు, మానసిక రుగ్మత నుండి బొలొంద గ్రామ సూర్ షింగ్ సోయీకి, కిడ్నీ సమస్య నుండి బొలొంద గ్రామ కరణ్ తమూలియాల స్వస్థత కొరకు. కోరగైయ చర్చి స్థల వివాదం సమసిపోయి, చర్చి నిర్మాణం పునప్రారంభం అవుటకు.

# పల్లహర

## బసుడియో మాల్టో &బసంతి

2 గ్రామాలకు చెందిన 19 మందికి సువార్త . తీవ్ర శ్రమల మధ్య సైతం క్రీస్తులో స్థిరంగా నిలబడుతున్న మమలాపోషి గ్రామ విశ్వాసులు. అనేకమందికి ఆశీర్వాదకరమైన ఫీల్డు స్థాయి యవ్వనస్థుల కూడిక.

అంకహద్, హరిచంద్ పూర్, తేల్కోయి తాలూకాలలో మన పరిచర్య విస్తరించబడుటకైన ప్రణాళిక ఆశీర్వాదకరం అవుటకు. ఈ ప్రణాళిక నిమిత్తం మన సువార్తికులకు అక్కడ తగిన అద్దె ఇల్లు దొరుకుటకు. అనేక శ్రమల మధ్య జీవిస్తున్న మామలాపోషి విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. యూత్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న యవనస్థులు సాక్ష్య జీవితం కలిగి జీవించుటకు. మానసిక రుగ్మతల నుండి ఫూల్‌బరి గ్రామ దమరుకు, బయ కుమ్తియా గ్రామ రాజు జువాంగ్, యశోదలకు స్వస్థతలు కలుగుటకు.

## చిరుత నోటి నుండి కాపుదల

గుజరాత్‌లోని అహ్వా ఫీల్డ్‌కు చెందిన భవారియ గ్రామస్థుడైన కైలాష్ భాయ్ వంట చెరకు తీసుకురావడం కోసం అడవికి వెళ్ళాడు. అకస్మాత్తుగా ఒక చిరుతపులి అతనిపై దూకింది. అతను తన వద్ద ఉన్న గొడ్డలితో దానిని ఎదుర్కొని, దానిపై దాడి చేయగా అది అడవిలోకి పారిపోయింది. అతని ఒంటి పై అనేక చిరుత గోటి గాయాలైనప్పటికీ, అతను ప్రాణాపాయం నుంచి రక్షించబడ్డాడు. దేవునికి స్తోత్రం.

జూన్ 22 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

షణ్ముగం, మహేంద్రన్, ఎవెలిన్ పకియా

# గుజరాత్

## మోట పొండ

### సామ్యూల్ సుబ్రమణి & సుశీల

ఉక్కల గ్రామానికి సువార్త. దోదద్ కువ గ్రామంలో రాత్రి కూడికలు ప్రారంభించాం. బైక్ యాక్సిడెంట్ నుండి కాకడ్ భాయ్, సంతోష్ భాయ్‌లకు దైవ కాపుదల. తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్ కింద పడిన ప్రమాదం నుండి శైలేష్ భాయ్ కుటుంబానికి దైవ కాపుదల.

తులసి బెన్ క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు. అనేక గ్రామాల్లో విబిఎస్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగలుగుటకు. సికిల్ సెల్ రక్తహీనత నుండి రేఖాబెన్ సంపూర్ణ స్వస్థత కొరకు.

## అహ్వా & దంగ్స్ ఔట్రీచ్

### బిదుష్ & ప్రీతిబాల

దేవుడు - మోగ్రా తక్లీపద, ఖంబ్ల గ్రామాలలో నూతన విశ్వాసులనిచ్చారు. బహు ప్రార్థనల అనంతరం దేవుడు సులే గ్రామ ఊర్మిళ బెన్‌కు తగిన జీవిత భాగస్వామిని అనుగ్రహించారు.

సునర్ధ, మహూపద, రఖక్న గ్రామస్థుల రక్షణార్థం. కడుపులో కణితి నుండి బమ్నామల్ గ్రామ విశ్వాస్ హాయ్‌కి, టిబి నుండి కలంబ గ్రామ అర్జున్ భాయ్‌కి స్వస్థతలు కలుగుటకు. గగద్ గ్రామ దినేష్ భాయ్ స్థల వివాదం సమసిపోవుటకు.

## చనిపోయాడు అని ధృవీకరించబడినా, బ్రతికాడు

ఆంధ్రప్రదేశ్‌లోని దామలచెరువు మిషను ఫీల్డ్ చెందిన ఆర్ఎంపి డాక్టర్ గారైనముని రత్నం గారికి కొవిడ్-19 సోకింది. అతని భార్య మన విశ్వాసురాలు. చికిత్స నిమిత్తం అతడిని తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మన విశ్వాసులు అతని భార్య కొరకు తీవ్రంగా ప్రార్థిస్తూ ఉండగా, డాక్టర్లు అతడు మృతి చెందాడని నిర్ధారించారు. అక్కడి నర్స్ ఒక ఆమె అతని కాలు కదులుతూ ఉండడాన్ని గమనించి, వారికి తెలియజేయడంతో , వెనువెంటనే వారు అతడిని దగ్గర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొంది తిరిగి బ్రతికిన అతను, క్రీస్తు విశ్వాసి అయ్యాడు. ఇప్పుడు అతను పుత్తూరు ప్రాంత ముఖ్య పరిచర్య నాయకుడు. దేవునికి స్తోత్రం.

## జూన్ 23 గురువారం

### పుట్టిన రోజు

అజయ్‌కుమార్ లిమ, శ్రీమతి కింగ్‌స్లే ఐజక్ జాన్సన్, శ్రీమతి ప్రబీన రాణి బిస్వో రంజన్, రామ-& జాయ్సా శోభన, వెంకట ప్రవీణ్ & బ్యూల, అల్ఫోన్స్ & షైనీ స్నేహ వర్గీస్, సతీష్ & జయంతి క్రిస్టి, బిజులాల్ & స్టెఫి, డానియేల్ & రాజమణి సోఫియ, రూత్, మైన, గాయత్రి, ఏంజెల్ రాజ్.

# ధరంపూర్ ఖేర్గావ్

## విఘ్నేశ్వరన్ & ఏంజలీన

9 గ్రామాలకు సువార్త. కొండ ప్రాంతంలో ఉండడం వలన కోబ గ్రామ చర్చి నిర్మాణానికి రవాణా సమస్యలు తలెత్తుతున్నాయి. సోమీ బెన్ క్రైస్తవ విశ్వాసాన్ని బట్టి ఆమె నుంచి విడాకులు కోరుకున్న ఆమె భర్త, దైవకృపతో ఆమెను తిరిగి స్వీకరించాడు. క్లిష్ట గర్భ సమయం కలిగిన తంహిణీ గ్రామ సోండు బెన్‌కు తేలికైన ప్రసవం అయ్యింది.

సతావేరావెన్ గ్రామ సోమి బెన్ భర్త రక్షణార్థం. తమ ముందు ఉన్న అనేక అవాంతరాలలో ధైర్యంగా నిలబడి, 30 మంది విశ్వాసులు తమ విశ్వాసాన్ని బహిరంగపరచగలుగుటకు. నాలుక క్యాన్సర్ నుండి సర్కార్ భాయ్‌కి, ఛాతీలో నొప్పి నుండి కోబ గ్రామ లచ్చుభాయ్‌లకు స్వస్థతలు కలుగుటకు.

# సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్, ఝూడ్డ

## పుష్పరాజ్ & జ్యోతి నిర్మల, హరి బాబు & పంకజం, పాన్ అగస్టీన్

దేవుడు మన స్కూలు పిల్లలందరూ బోర్డు పరీక్షలు చక్కగా వ్రాయుటకు, ఆయా సమయాలలో క్షేమ ప్రయాణంలోనూ ఎంతో కృప చూపారు. మిషనరీ కుటుంబమైన డానియేల్ రాజమణి - సోఫియా గార్లు ఎన్.ఐ.ఎం నందు శిక్షణ తీసుకుని, మన పాఠశాలలో పని చేయుటకు వచ్చారు. చెన్నై యూత్ వింగ్ వారు మన స్కూలు మరియు హాస్టల్‌ను సందర్శించి, మిషనరీలు విద్యార్థులకు చిరుకూడికను నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం అంతటిలో దైవ సహాయాన్ని బట్టి దేవునికి స్తోత్రములు.

10, 12 తరగతుల విద్యార్థులు పరీక్షలు చక్కగా ముగించుకున్నారు- దైవచిత్తా సారంగా భవిష్యత్ ఉన్నత విద్యా కోర్సులను తీసుకొనుటకు. వేసవి సెలవుల నిమిత్తం హాస్టల్‌ను వదిలి వెళ్తున్న విద్యార్థులు మొబైల్, సోషల్ మీడియా వంటి దుర్వ్యసనాలకు గురి కాకుండా ఉండుటకు. తమ తమ ఇళ్లకు వెళ్తున్న పిల్లలందరి క్షేమ ప్రయాణం కోసం, భవిష్యత్ విద్యా అవకాశాల కోసం. వర్షాభావం చేత స్కూలు ప్రాంగణంలోని బావిలో నీటి స్థాయి అతి తక్కువగా ఉన్నందున ప్రార్థించండి.

## జూన్ 24 శుక్రవారం

### పుట్టిన రోజు

పాల్‌రాజ్ అబ్రహాం, శ్రీమతి ప్రత్యాసిని లిమ అజ-యకుమార్, శ్రీమతి రష్మిత రాణి రౌత్ హేమంత

## కదోడ్

### రాంసింగ్ భాయ్ & వసావ ఊర్మిళ బెన్

సేవాని, శ్యాంపురంలలో ఔట్రీచ్ పరిచర్య నిర్వహించాము. బర్డోలి గ్రామానికి చెందిన ముగ్గురు, వరేలి గ్రామానికి చెందిన ముగ్గురు క్రీస్తులో విశ్వాసముంచారు. దేవుడు, క్లోతన్ గ్రామానికి చెందిన సేజల్‌కు మంచి ఉద్యోగమిచ్చారు.

నూతన విశ్వాసులు ప్రభువు నందు స్థిరంగా నిలబడుటకు. దుర్వ్యసనాలు నుండి ఛానా భాయ్, రాహుల్ భాయ్ విడుదల కొరకు. ఎటువంటి వ్యతిరేకతలు, సమస్యలు లేకుండా అన్ని గ్రామాలలో విబిఎస్‌లను నిర్వహించ గలుగుటకు.

## విజయనగర్

### విజయ కుమార్ & సుశీల

ఖఖోరియు, భగొర ప్రజా సమూహాలకు చెందిన 73 మంది క్రీస్తును అంగీకరించారు. ఖర్వాస్, సమ్పులైపణ్య గ్రామస్థులు సువార్తకు స్పందిస్తున్నారు. 4 సంవత్సరాలుగా దురాత్మ పీడనలో ఉన్న అమాదియా గ్రామ కపుజెన్‌కు దైవిక విడుదల. 10 రోజుల ఉపవాస ప్రార్థనలో పాల్గొన్న సమ్పులైపణ్య గ్రామ ఉర్జు భయ్యాకు హై బిపి, లివర్ సమస్యల నుండి స్వస్థత.

సమ్పులైపణ్య, సిగరి గ్రామస్థుల ద్వారా విరాళంగా ఇవ్వబడిన స్థలాలలో చర్చిలను త్వరలో నిర్మించగలుగుటకు. దబైచ గ్రామంలో చర్చి నిర్మించటానికి గ్రామస్థులు స్థలాన్ని ఉచితంగా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న గ్రామ సర్పంచి, అతను ఒక సంవత్సరంన్నర పాటు అదే హోదాలో కొనసాగుతాడు. గతంలో వ్రతం బారి నుండి విడుదల పొందిన మంజుల అనే బాలిక కుటుంబ సభ్యుల దృష్ట పూజల వలన మరలా దురాత్మ ప్రభావానికి లోనైంది.

## మన్నా

### చల్లదురై & కనగనేశం

రోవోల్, సెన్మా, పర్మార్, ఠాకోర్, వఘ్రి తెగల వారు సువార్తకు స్పందిస్తున్నారు. మెడికల్ క్యాంపు నిర్వహణకు సహకరించుటకు ఒప్పుకున్న ఉన్నవ గ్రామ సర్పంచ్. యాక్సిడెంట్ బారి నుండి మహేందర్ భాయ్, సురేష్ భా-యిలకు దైవ కాపుదల. వఘ్రి పిల్లలకు శిక్షణా తరగతులు ప్రారంభం.

ఈ ఫీల్డ్‌లో ఉన్నా 5 ప్రజా సమూహాలు వారు రక్షణానుభవంలోనికి వచ్చుటకు. ఆమ్రపూర్ గ్రామ ప్రేహ్లాత్ భాయ్ రక్షణార్థం. వఘ్రీ పిల్లలు సమాజానికి దగ్గరగా వచ్చుటకు.

**జూన్ 25 శనివారం**

## పుట్టిన రోజు

శ్రీమతి జెనిల పాన్ మలర్ సెలిన్, శ్రీమతి ప్రియా

# మహారాష్ట్ర

## ధర్ని

### డానియేల్ మార్వెల్‌రాజ్ & జెబశీలి డానియేల్

3 గ్రామాలకు మొట్టమొదటిసారిగా సువార్త. ఒక్క పలుకులు తినే అలవాటు నుండి మురేనా భాయ్‌కు విడుదల. తరచుగా అనారోగ్యం బారినపడే ఇబ్రహీం అనే బాలుడు, అతని తల్లిదండ్రులు ప్రతి దినం బైబిల్ వచనాలను కంఠస్తం చేయడం ప్రారంభించిన తర్వాత ఏమాత్రం అనారోగ్యం పాలవ్వలేదు.

చంపలోని క్యాన్సర్, ముక్కులో నుండి నీరు కారుట వ్యాధుల నుండి హీరాలాల్ తండ్రి స్వస్థత కొరకు. ఇంటిలోని సామానులను పడవేస్తూ, ఎన్నడూ నిద్రపోకుండా ఉంటూ, చనిపోవాలని అనిపిస్తుందంటూ తిరిగే 23 ఏళ్ళ రాజేష్ స్వస్థత కొరకు.

## అక్కల్‌కువ

### జగ్మోహన్ సింగ్ & స్వాతి

29 గ్రామాలలో ఫాలో అప్ పరిచర్య. 36 మందికి సువార్త కక్కర్ పాద గ్రామంలో కొత్తగా ఒక ఆరాధనా బృందం ప్రారంభించాము. షేర్ సింగ్ దాదా అనే పునర్వసన్ గ్రామస్థునికి ఛాతీ నొప్పి, పైల్స్ నుండి స్వస్థత.

8 గ్రామాలలో నిర్వహించబోతున్న ఫిల్మ్ పరిచర్యకు ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండుటకు, ఆ కార్యక్రమం ఆశీర్వాదకరం అవుటకు. ప్రతి ఆరాధనా బృందం వృద్ధిచెంది, సంఘంగా అభివృద్ధి చెందుటకు.

## సవ్డ

### వెంకటేష్ & షీబా

6 గ్రామాలకు సువార్త. మూడు గ్రామాలలో నిర్వహించిన రాత్రి కూడికలకు, ఔట్రీచ్ పరిచర్యకు దైవాశీస్సులు. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. 244 మంది మొట్ట మొదటిసారి సువార్త విన్నారు.

విరామ సమయాలలో దేవుని ఆరాధించడాన్ని అడ్డుకుంటున్న కొందరి గ్రామ భూస్వాముల రక్షణార్థం. దురాత్మ ప్రభావం వలన కాళ్లు చేతులు కదల్చలేక మంచానపడి ఉన్న ఉన్నామ్ దేవి గ్రామ రామాభాయ్ విడుదల కొరకు. సరిగ్గా నడవలేకపోతున్న కిర్ధి గ్రామ పన్నెండేళ్ల రామ-సామికి, మెడలో ట్యూమర్‌తో బాధపడుతున్న దముర్నీ గ్రామ సోనీ భాయ్‌కు, చాలా కాలంగా తీవ్రమైన ఛాతీ నొప్పితో బాధపడుతున్న అంబాని గ్రామ జబరీ భాయ్‌కు,పక్షవాతంతో బాధపడుతున్న పల్వాడి గ్రామ పర్లాధ్ స్వస్థతల కొరకు.

జూన్ 26 ఆదివారం

**పుట్టిన రోజు**
ఇమ్మానుయేల్ కార్తి.

## చాలిస్ గావ్

### తిమోతి & మమత

మాలేగావ్, వడజై గ్రామాలలో నిర్వహించిన సామూహిక పరిచర్య ద్వారా, దేవుడు మన పరిచర్యకు 7 కొత్త కుటుంబాలను అనుగ్రహించారు. రక్తంలో ఇన్ఫెక్షన్ వలన గత ఆరు నెలలుగా బాధపెడుతున్న పుళ్ళ నుండి కల్వాది గ్రామ జ్యోతి బాయికి స్వస్థత కలిగింది.

క్రీస్తును రహస్యంగా అంగీకరించి, బహిరంగపరచడానికి భయపడుతున్న వారందరి కొరకు. దేవుడు -పూజ, పూనం, పూజా కర్ర్, శుభమ్, నేహ, మాయ జ్యోతి నికిత, చేతన్‌లకు తగిన జీవిత భాగస్వాములను ఇచ్చుటకు. కామెర్లు మరియు టిబి నుండి శీతల్ బాయికి, రుక్మా, అజ్జీలకు ట్యూమర్ నుండి, ఆశా వినికి కడుపులో వాపు, లివర్ ఇన్ఫెక్షన్ నుండి రూత్ బాయిల స్వస్థతల కొరకు.

## చోప్డసంఘ్వి హాస్టల్

### గోపి కృష్ణన్ & మేనగ

క్రీస్తును అంగీకరించిన 7 గురు. గంద్ర గ్రామంలో కొత్తగా ఒక ఆరాధన బృందాన్ని ప్రారంభించాము. ఆత్మలను గెలిచే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న 15 మంది, వారందరూ ఆత్మలను గెలవటంలో విధిగా పాల్గొంటున్నారు.

వేసవి సెలవులకు వెళ్తున్న మన హాస్టల్ పిల్లలందరి శారీరక, ఆత్మీయ స్థిరత్వం కొరకు. పక్షవాతం నుండి అమల్గావ్ గ్రామ కవిత స్వస్థత కొరకు. దేవుడు, పూనమ్‌ను బిడ్డలతో ఆశీర్వదించుటకు. మన పరిచర్యకు సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలు అన్ని ఆశీర్వాదకరం అవుటకు.

## మందన

### ప్రవీణ్ & మౌనిక

దూద్‌కేడాలో నిర్వహించిన భజన కార్యక్రమం ద్వారా 78 మంది ఆశీర్వదించ బడ్డారు. గౌరంబ, పింపర్ల గ్రామాల్లో నిర్వహించిన ఔట్రీచ్ కార్యక్రమం ద్వారా 40 మంది ఆశీర్వదించబడ్డారు. కేర్ల పాని గ్రామంలో నిర్వహించిన ఫిల్మ్ కార్యక్రమం ద్వారా మొట్టమొదటిసారిగా 40 మంది సువార్త విన్నారు. వంట సమయంలో కరెంట్ షాక్ నుండి గీతాబాయికి దైవ కాపుదల.

స్థల వివాద సమయంలో బంధువుల ద్వారా శారీరక దాడికి గురైన గనూర్ గ్రామ విషాల్, స్థల వివాదం నుండి విముక్తి కొరకు. మద్యపాన బానిసత్వం నుండి రవీంద్ర విడుదల కొరకు. లివర్ వాపు, బ్రెయిన్ ట్యూమర్ నుండి యోగేష్

**జూన్**

**27**

**సోమవారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి చార్లెట్ జెసింత సెల్విన్, శ్రీమతి లిల్లీ రాణి

## మోల్గి

### భరణీధరణ్ & సెల్వరాణి

క్రీస్తును అంగీకరించిన 11 మంది. నిర్వహించిన మేళాలో 300 మంది పాల్గొన్నారు. రెండు గ్రామాలలో సామూహిక ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించాం. రెండు గ్రామాలలో నిర్వహించిన సువార్త నాటక కార్యక్రమాలను 110 మంది చూశారు. మన విశ్వాసుల ప్రార్థన ద్వారా రోమీలా భాయ్‌కు ఫిట్స్ నుండి స్వస్థత.

బక్ధారి గ్రామ పడ్వి, పర్మాన్ ప్రజా సమూహాలలో సామూహిక ఉజ్జీవం వచ్చుటకు. దురాత్మల పూజ చేస్తూ, దేవ్ మోగ్రాను ఆరాధించే తోర్ కేపద గ్రామ డాక్టర్ భరత్, జస్మా బాయిల రక్షణార్థం. ప్రసవానంతరం మానసిక రుగ్మత బారినపడిన సిప్లా భాయికి, చర్మ వ్యాధితో బాధపడుతున్న ఈసాకు స్వస్థత కలుగుటకు.

## కుంటమోది

### మూర్తి & భారతి

4 గ్రామాలలో 300 మందికి సువార్త ప్రకటించాము. .క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. ప్రాణ భయం వలన ఎవరూ గ్రామంలోకి అడుగుపెట్టని చంచేలి గ్రామంలో కొత్తగా ఆరాధన బృందాన్ని ప్రారంభించుటకు దైవ కృప.

మన పరిచర్య వృద్ధిని అనేక విధాలుగా అడ్డుకుంటున్న మన మాజీ సువార్తికుని మారుమనస్సు కొరకు. మన పరిచర్యను అడ్డుకుంటున్న వారందరూ క్రీస్తు శక్తిని ఎదుర్కొనుటకు. దేవగన్ అస్తంభ కొండ ప్రాంతాలలో ఆరాధనకై కూడుకుంటున్న వారందరి రక్షణార్థం.

## వడ్ఫల్లీ

### బిద్యుత్ కుమార్ సింగ్ & హేబెల్ హెమ్రోన్

మూడు గ్రామాలకు కొత్తగా సువార్త. క్రీస్తు చెంతకు చేరిన 5 కుటుంబాల వారు, ఇప్పుడు క్రమంగా ఆరాధనకు హాజరవుతున్నారు. మెడలోని కణితి నుండి మండు భాయ్, సీతాబాయిలకు స్వస్థత.

మన ఆరాధనకు క్రమంగా వస్తూ, క్రీస్తును బహిరంగంగా అంగీకరించని బిజా దాదా, జెతూబాయిల కొరకు. ఆరాధనకు, ఇతర సంఘ కార్యక్రమాలకు హాజరు కాని విశ్వాసియైన విజయ్ దాదా. తరచుగా అనారోగ్యం పాలవుతున్న మన స్థానిక సువార్తికుని భార్య శాంతి బాయి, ఇప్పుడు ఎద్దు కుమ్మడంతో నడవలేక పోతున్నది. మన సంఘ పెద్దల కుమారులు, అవిశ్వాసులుయైన కమలేశ్ అశ్విన్ ఆర్యుల రక్షణార్థం. వివాహమైన 8 సంవత్సరాలంగా బిడ్డల కోసం ఎదురు చూస్తున్న కుణ్య-నందాలు. 14 సంవత్సరాలుగా మెదడులో కణితి వలన తలనొప్పితో బాధపడుతున్న లలితా బాయి స్వస్థత కొరకు.

జూన్ 28 మంగళవారం

**పుట్టిన రోజు**

టి. డేవిడ్ రాజాసింగ్, శ్రీమతి సెల్వి దేవనాయగం

# కర్ణాటక

## గౌరిబిదనూరు మధుగిరి

### ఫ్రాన్సిస్ దురైసామి & జయంతి

మొట్టమొదటిసారిగా వందమంది సువార్త విన్నారు. శ్వాస సంబంధిత వ్యాధి కారణంగా కోమాలో ఉన్న ఇస్సాక్ నంజుండా. దైవకృపతో ఇరుగూరు చర్చికి ఎదురవుతున్న వ్యతిరేకత క్రమంగా తొలగిపోతున్నది. గత కొంత కాలంగా పలు సమస్యల వలన ఆరాధనకు హాజరు కాలేకపోతున్న ఇద్దరు సంఘ పెద్దలు, ఇప్పుడు ఆరాధనకు క్రమంగా హాజరవుతున్నారు.

మన ఆరాధనలకు హాజరవుతున్న వారందరూ ధైర్యంగా క్రీస్తును బహిరంగంగా ఒప్పుకొనుటకు. పక్షవాతం నుండి రాజప్ప, రమేష్‌ల స్వస్థత కొరకు.

## వేమగల్

### పాల్ సంపత్ & రాజం

దురాత్మ బారి నుండి నాగరత్నమ్మకు విడుదల. ఆత్మలను రక్షించే శిక్షణలో పాల్గొన్న 15 మంది స్త్రీలు. క్రీస్తులోని విశ్వాసము వలన భర్త, అత్తింటివారుచే విడబడిన రాధ, దైవ కృప చేత ప్రసవ సమయంలో వారిచే స్వీకరించబడింది.

తరచుగా భార్యని విడిచి వెళ్తున్న నూతన విశ్వాసి శశికళ భర్త మారుమనస్సు కొరకు. మద్యపాన బానిసత్వం నుండి ఔత్సాహిక విశ్వాసి రమేష్ విడుదల కొరకు. మన ఆరాధనకు కొత్తగా హాజరవుతున్న వారి కొరకు. మన సంఘ పరిచర్యలో పాల్గొంటున్న విశ్వాసులు అందరి కొరకు.

## ఆరాధన, ఒక శక్తివంతమైన ఆయుధం

మహారాష్ట్రలోని సుర్గణ మిషన్ ఫీల్డ్‌కి చెందిన మంజుల, సురేష్‌లను దురాత్మల వేధిస్తూ ఉండేవి. స్వస్థత కొరకు వారు అనేక విధాలుగా ప్ర-యత్నించారు, కానీ ఫలితమేమి దక్కలేదు. ఒక రోజు మన సువార్తికుడు మంజుల ఇంటి దగ్గరలో రాత్రి కూడిక నిర్వహిస్తూ, పాటలు పాడుతూ ఉన్నాడు. మంజుల ఒక గంట పాటు అక్కడే ఉండి పాటలు వింటూ ఉన్నది. ఆ తర్వాత రాత్రి ప్రార్థనలో పాల్గొన్నది. ఆమె దేవుని వాక్యాన్ని వింటూ ఉండగా ఆమె హృదయంలోనికి శాంతి సమాధానాలు ప్రవహించాయి. ఆమె అక్కడే కూర్చుని మూడు గంటల పాటు దైవ వాక్యం, పాటలు వింటూ గడిపింది. ఆ సమయంలో ఆమె విడుదలను అనుభవించింది. అనేక రోజుల తర్వాత ఆమె ప్రశాంతంగా నిద్రించగలిగింది. ఆమె, యేసును తన సొంత రక్షకునిగా అంగీకరించింది. ఇప్పుడు ఆమె కుటుంబం అంతా క్రీస్తును అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నారు. హల్లెలూయ.

## జూన్ 29 బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి జెబతంగం మాధవరాయ్, పాల్‌రాజ్, మింటూ కుటుం, వేదకర్ దిలీప్‌భాయ్ రంగుభా-

## శ్రీనివాసపుర

### హన్నా సింగ్

3 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. మన మిషనరీ ప్రార్థన వలన నూతన విశ్వాసియైన అక్షత ఆత్మహత్య చేసుకోవాలనే శోధన నుండి విడుదల పొందింది. మన సంఘానికి వస్తున్న యువ్వన కుటుంబాలను బట్టి, పరిచర్యలో పాల్గొంటున్న విశ్వాసులను బట్టి, సంఘానికి ఇతరులను నడిపిస్తున్న వారిని బట్టి, ఆరాధనా సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన సీతమ్మ, విశ్వాసుల ప్రార్థన చేత స్పృహ పొంది, స్వస్థత పొందింది.

శ్రీనివాసపుర చర్చి నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు. కరెంటు, పెయింట్ మొదలైన చర్చి సంబంధిత అవసరాలు అత్యవసరంగా తీరుటకు. గత 10 సంవత్సరాలుగా ఫిట్స్‌తో బాధపడుతున్న ఔత్సాహిక విశ్వాసి వర్ష. అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న లక్ష్మీదేవికి పైఅధికారుల వేధింపులు. ఔట్రీచ్ పరిచర్య సమయంలో అనేక గ్రామాల్లో ఎదురవుతున్న వ్యతిరేకతలు, తద్వారా కొత్తగా విశ్వసించడానికి భయపడుతున్న అనేకులు.

# ఆంధ్రప్రదేశ్

## కలకాడ

### వేదియప్పన్ & లక్ష్మి

2 గ్రామాలకు చెందిన 150 మందికి కొత్తగా సువార్త. మన ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరవుతున్న లక్ష్మీపురం గ్రామ ఈశ్వరమ్మ. పక్షవాతం బారిన పడిన కొత్తపల్లి గ్రామ లచ్చమ్మ అనే వృద్ధురాలు, దైవ కృపతో స్వస్థత.

దేవలపల్లి చర్చి కాంపౌండ్ గోడ నిర్మాణం కొరకు. సువార్త వ్యతిరేకుల మారుమనస్సు కొరకు. దీపిక, షబానా, సోనీ గురునాథ్, ఆంజనేయులు, కరుణలకు తగిన జీవిత భాగస్వాములు దొరుకుట. దీప్తి, స్వర్ణలత, వర లక్ష్మి, హీన, కత్తిరున్నీసలకు పిల్లలు కలుగుటకు. పక్షవాతం నుండి ప్రభాకర్‌కు, మూర్ఛవ్యాధి నుండి- సువేత, హరితలకు, క్యాన్సర్ వ్యాధి నుండి రమాదేవి, రెడ్డమ్మలకు స్వస్థతలు కలుగుటకు.

## జూన్ 30 గురువారం

### పుట్టిన రోజు

అజర్యా రాజకుమార్, సి. వెంకటేశన్, విఘ్నేశ్వరన్, శిశుపాల్

# తమిళనాడు

## అన్నెట్టి

### డేవిడ్ నికోల్సన్ & ఇవి

3 గ్రామాలకు సువార్త. 3 కుటుంబాల వారు క్రమం తప్పకుండా ఆరాధనకు హాజరవుతున్నారు.

కొట్టాయూర్‌లో చర్చి నిర్మించుటకు. మురుగన్, అనహే, పరంధామం, శాంత కుమార్, మహాలింగం, కుమార్, వనిత, అరుళ్ జ్యోతి, రవి శంకర్, హేరం కుమార్‌ల రక్షణార్థం. ఏంజెలీన్ మదన, సమీల, అనితలకు బిడ్డలు కలుగుటకు. శారీరక దౌర్బల్యంతో బాధపడుతున్న పన్నెండేళ్ల రసిత, ఏడేళ్ళ మానస స్వస్థత కొరకు. జీవనోపాధి నిమిత్తం వలస వెళ్లిన మన విశ్వాసులు ఆయా ప్రాంతాలలో ఆత్మల రక్షణార్థం కృషి చేయుటకు. మద్యపాన బానిసత్వం నుండి రవి, అశోకన్, రాజ్ విడుదల కొరకు.

## తిరువళ్లూర్

### పాల్ ఆనందన్ & శారా జ్యోతి

కాకకందిగాయ్‌కి చెందిన యువత, యవ్వనస్థుల ప్రార్థనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ఇంటిలోని బాలుడు చనిపోయినప్పటికీ కాంచన, రాజ కాంత్‌లు విశ్వాసంలో స్థిరంగా నిలబడ్డారు. తరచుగా అడవి పందులు, జింకలు దక్షిణామూర్తి పంటను పాడు చేసినా, దేవుడు అతనికి మంచి ఫలసాయాన్ని ఇచ్చారు.

కాకకందిగాయి గ్రామ చంద్రమ్మకు ఆస్తమా నుండి స్వస్థత. ఆమె కుటుంబం, పిల్లలకు అవసరమైన ప్రాథమిక అవసరాలను దేవుడు తీర్చుటకు. విధవరాళ్లైన మునియమ్మ, ఎస్తేర్ జీవల ప్రాథమిక అవసరాలను దేవుడు తీర్చుటకు. సెల్వి పట్ల శారీరక దౌర్బల్యానికి పాల్పడుతున్న ఆమె భర్త, అతను దేవుని ప్రేమను రుచి చూడుటకు.

## 376 మిషనరీ ఆల్బం

కె.కె. జిల్లాలో దేవదానపురం గ్రామంలో క్రైస్తవ తల్లిదండ్రులైన శ్రీ జాన్సన్ (టీచర్) మరియు శ్రీమతి బెల్లాలకు 01.05.1981న చివరి సంతానంగా 'జాన్ పెనిన్' జన్మించాడు. దేవుని సేవించుటకు ముగ్గురు పిల్లలను వారి తల్లిదండ్రులు సమర్పించుకున్నారు. ఇద్దరు అన్నలు కె.కె. జిల్లాలో పరిచర్య చేస్తున్నారు.

కాలేజి చదువుతున్న రోజులలో చెడు స్నేహాలను బట్టి, చదువులో 'జాన్' వెనుకబడ్డాడు. తన జీవితాన్ని ముగించుకోవాలని (ఆత్మహత్య) నిర్ణయించుకున్నాడు. ఆ సమయంలో మత్తయి 16:26 ద్వారా దేవుడు తనతో మాట్లాడాడు. లోకమంతా సంపాదించుకొని తమ ప్రాణమును పోగొట్టుకొంటే ఏమి ప్రయోజనం? తన ఆత్మకు బదులుగా దేనిని యివ్వగలరు?

ఎఫ్ఎంపిబిలో ఒక మిషనరీ, తన సంఘములో వాక్యమును బోధించేవాడు, ఆ సంఘంలో స్కాన్ హుండీలకు ఇంఛార్జిగా ఉండే వ్యక్తి మరణించగా, ఆ బాధ్యత 'జాన్'కు ఆ బాధ్యత అప్పగించడం జరిగింది. దాదాపు 3 సం॥లు ఆ బాధ్యతను నిర్వర్తించాడు. ఆ పరిచర్య ద్వారా దేవుని ఎక్కువగా తెలుసుకోవడం, తన ప్రార్థనా జీవితం మెరుగుపడడం, దేవునికి దగ్గరగా నడవడం జరిగింది. జమ్ము కాశీర్మర్ ప్రాంతంలో అక్నూర్ ఫీల్డ్‌లో 40 రోజులు రెవ. జాన్‌కుమార్‌తో పనిచేసే అవకాశం దక్కింది, అక్కడ విబియస్ కూడా నిర్వహించారు. వియనూర్ ప్రార్థనా గుంపు వారు మంచి సమాచారముతో తను ఎంతో ప్రోత్సహించేవారు. తద్వారా ప్రార్థనా గుంపులను నిర్వహించడం, కారల్ రౌండ్స్‌లో పాల్గొనడం జరిగింది. దైవచిత్తానుసారంగా 29 మే 2006లో లాబ్ టెక్నిషియన్‌గా పనిచేయుచున్న షీబా పుష్పరాణిని వివాహం చేసుకోవడం జరిగింది. కె.కె. జిల్లాలో శంతన్ విల్లాయ్ గ్రామంలో క్రైస్తవ తల్లిదండ్రులైన శ్రీ గోపాల , శ్రీమతి కనకబాయిలకు 10.05.1986 నాడు షీబా జన్మించింది. చిన్ననాటి నుండి క్రైస్తవ విశ్వాసంలో పెంచబడింది. వివాహానంతరం వారు ఎఫ్ఎంపిబిలో కుటుంబంగా ప్రవేశించి, 'బసోహ్లి' మరియు చంపా ఫీల్డ్‌లో పని చేయుటకు పంపబడ్డారు. అక్కడ 2008-2016 వరకు సంఘాలను నిర్మించుటలో, అనేకులను క్రీస్తుయేసు సన్నిధికి తెచ్చుటలో ప్రయాసపడ్డారు. వారి రెండవ కుమార్తె అనారోగ్యం కారణాన వారు దక్షిణాదికి పంపబడ్డారు. హోసూర్ కేంద్రంగా చేసుకుని, క్రిష్ణగిరి, ధర్మపురి జిల్లాలో ప్రమోషన్ పనిలో నిమగ్నమయ్యారు. అంతేకాదు, హిందీ మాట్లాడే వారి మధ్య కూడా పని చేశారు.



**Rev. John Penin & Mrs. Sheeba Pushparani Family**

ఇద్దరు పిల్లలతో దేవుడు వీరిని ఆశీర్వదించాడు. పెద్ద కుమార్తె 'స్వీట్‌లిన్ రాహేల్' 29 డిసెంబర్ 2007 లో పుట్టింది. సిఎస్ఐ మెట్రిక్ స్కూల్‌లో ప్రస్తుతం 9వ తరగతి చదువుతుంది. వీరి రెండవ కుమార్తె 'హెరోలిన్' 17 ఫిబ్రవరి 2011లో జన్మించింది. ప్రత్యేకమైన పాఠశా-లలో చదువుతుంది. దయచేసి ఈ కుటుంబమును మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోండి.

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Venkatapuram

**Kindly contact us at: finance@fmpb.org, WhatsApp: 7904648270**

## FOR THE KIND ATTENTION OF SUBSCRIBERS AND SUPPORTERS

The Payment Gateway of State Bank of India through internet is enabled for the contributors of FMPB. You are requested to avail the facility to remit the money.

You are requested to inform the purpose for which the money you deposit through **FMPB SB COLLECT** website.

To enter the gateway, please type **'FMPB SB COLLECT Online subscription'** and provide other details to make your transaction complete. This will help us to know your identity immediately and respond quickly to send receipts and acknowledgements.




In google search type: **FMPB SB Collect**

it will show **State Bank Collect - Online SBI**

**Tick the box**

☑ (Click check box to proceed for payment)

**Proceed**

State of Corporate / Institution: Select **All India**

Type of Corporate / Institution:
Select **Religious Institutions**

**Go**

Religious Institutions Name: **Friends Missionary Prayer Band**

**Submit**

Select Payment Category: **Donations and subscriptions**

***Published by:*** S. Sutharsan Thomas Jeyaraj on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. Sutharsan Thomas Jeyaraj***